Issued on 23—7—1963.

8 SEP 1963

Volume I
No. 5

28th February, 1963
(Thursday)
9th Phalgun, 1884 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

Oral Answers to Questions ... 473—527

Papers laid on the Table:

Amendment to Form 'B' issued under the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Rules, 1962 ... 527

Amendments to the Madras Motor Vehicles Rules, 1940, and Hyderabad Motor Vehicles Rules, 1956 ... 527

Constitution of the Committee on Public Accounts ... 527

Constitution of the Committee on Estimates ... 528

Constitution of the Committee of Privileges ... 529

General Discussion on the Annual Financial Statement (Budget) for the year 1963-64 (Not concluded) ... 530—591

Answers to Unstarred Questions ... 592—764

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Eighteenth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 28th February, 1963.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Heavy Rainsin Krishna District.

8113—

*2206 *Q.*—*Sri V. Visveswara Rao (Mylavaram)*:—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that there were heavy rains between 1st September and 14th September 1962 in Krishna District; and

(b) what is the estimated loss due to rains and floods?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy):—

(a) Yes. Sir.

(b) In all, crops in an extent of Ac. 98,500 was damaged. Besides, 270 houses were damaged. The actual extent of the damage can only be ascertained after intensive azmoish by the local revenue officers.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు:—నష్టపడిన ఇండ్లకు బదులు ఏమయినా నష్ట పరిహారం యిచ్చారా? భూములపైన అజమాయిషీ చేయబడినదా ?

Sri N. Ramachandra Reddy:—The latest report is not available. But the Collector has taken immediate action in the matter and immediate relief is given.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు:—ఇండ్లు ఏమయినా యిచ్చారా?

Sri N Ramachandra Reddy :—According to the report, the damage is there, but complete destruction was not there; damage to dwelling houses is not considerable. Anyway, taking all the factors of the situation into consideration the Collector might have given the necessary relief.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—శిస్తు రెమిషను ఎంత యిచ్చారు?

Sri N. Ramachandra Reddy :—The latest report after azmaish is not available. I will place it before the House as soon as I receive it.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి:—సెప్టెంబరు 62 లో జరిగిన దానికి ఇంత వరకు రిపోర్టు రాలేదు. ఎందుచేతనో శలవిస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— అజమాయిషీ చేసిన తరువాత రిపోర్టు పంపుతారు.

శ్రీ యం. పిచ్చయ్య:—అధ్యక్షా, ఈ లోపుగా additional assessment గా వేసిన tane ను ఆపడానికి ప్రయత్నం చేస్తారా?

Sri N. Ramachandra Reddy :— Asper the rules, it will be taken into consideration. After the destruction or damage, whether it comes under the purview of the rules or not, has to be examined.

శ్రీ కె. యల్. నరసింహారావు:— అధ్యక్షా, రూల్సు ననుసరించి యివ్వగలిగింది యిస్తాం అన్నారు. సాధారణ పరిస్థితిలో పంటలు పోతే రెమిషన్ యివ్వడంలేదు. ప్రత్యేకంగా వరదలు వచ్చినప్పుడు సహాయం యివ్వకపోవడం, పైగా ఫైనల్ రిపోర్టు రాలేదంటున్నారు. ఫైనల్ రిపోర్టు ఎప్పటి అంత పెరకు శిస్తు వసూళ్ళను అపుచేయించడం న్యాయం, ఆ విధముగా చేస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— డామేజికి డిస్ట్రక్షన్‌కి భేదం చాలా ఉంది. డామేజి కొద్దిగా జరిగితే రిలీఫు అవసరం ఉండదు. హెచ్చుగా జరిగితే రూల్సు ప్రకారం కలెక్టరు రిలీఫు యిస్తారు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి:—ప్రత్యేక పరిస్థితులలో కూడా రూల్సు ప్రొసీజరు అని డిలేచేస్తే ఏమిలాభం? రూల్సును ప్రొసీజరును చేంజి చేయడానికి వీలులేదా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— రూల్సు ఉన్నాయి. ఇంత పంట పండితే దానికి రిలీఫు అక్కరలేదు. దానికంటె చచ్చు పంట అయితే రిలీఫు యివ్వాలని రూల్సు ఉన్నాయి. డామేజి జరగనీయండి, డిస్టర్బిక్షన్ జరగనీయండి ఆ లెవెల్ కంటె క్రిందికి పోతే కదా రిలీఫు వచ్చేది.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):— కృష్ణా జిల్లా ప్రక్కనే ఉన్న గుంటూరు జిల్లాలో జరిగిన నష్టం గురించి కలెక్టరు దగ్గర నుంచి రిపోర్టు వచ్చిందా?

Sri N. Ramachandra Reddy :—There are damages. To what extent damage has occurred, is a different question. But general instructions have been given to the Collectors to take immediate action and proceed to the spot wherever there were drought conditions or floods, and they have taken immediate action.

శ్రీ జి. రామారావు (గుడివాడ):—జరిగిన డేమేజీ అంతా అక్టోబరు నవంబరు నెలలో జరిగింది. వారు జరగలేదంటున్నారు. నాలుగు నెలలయినా అజమాయిషీ జరగలేదు. పంటలు పోయిన తరువాత నేల మీద ఏమిశెలుస్తుంది? వెంటనే అజమాయిషీ చేయించి రిపోర్టు తెప్పించుతారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—అజమాయిషీ జరగలేదని చెప్పలేదు. అజమాయిషీ జరిగింది కాని latest report రాలేదని మనవి చేశాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):—అధ్యక్షా, సెప్టెంబరులో జరిగిపోయింది. ఇప్పటివరకు కిస్తు రెమిషన్ యిచ్చి announce చేసే ఉంటారు. రిపోర్టు లేగంటే ప్రశ్నకు అన్ని వివరాలతో కూడిన ఆన్సరే ఆన్సరవుతుంది గాని యిటువంటివి గావు. అయిదారు నెలలయినా latest report రాలేదనడం సరియైన సమాధానం కాదని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—రెమిషన్ గాని రిలీఫు గాని యిచ్చేది కలెక్టరు. పైకిరావలసిన అవసరంలేదు. ఎక్కడయితే కష్టం వుంటుందో అక్కడ తప్పకుండా రిలీఫు యిస్తారని భావిస్తున్నాను. Harvest కంటె కొంచెముందు అజమాయిషీ జరుగుతోంది. వాస్తవంగా రిలీఫు యివ్వడానికి అర్హత వున్నదో లేదో ఆలోచనచేసి అ మాయిషీ ఆఫీసర్సు రిలీఫు యిస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):—వరదలు వచ్చి అన్ని జిల్లాలకు యి బంది వచ్చిన ప్పుడు సూపూలుకంటె తొందరగా పనిచేయడానికి staff సరిపోదా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—కావలసినంత staff వుంది. చాలా చక్కగా పనిచేస్తున్నారని రిపోర్టులు కూడా వున్నాయి. వివరాలు లేవని మనవి చేశారు. కాని రిలీఫు యివ్వడంలో జాప్యం ఏమీ జరగలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—May I clarify the postion Sir, ఎక్కడయినా పంట అంతాపోతే immediate గా రిలీఫు యిస్తారు. వర్షాలవల్ల పంట పోయినప్పుడు, 75% వండింది. 50%వండింది అన్నప్పుడు అఫిడవిట్ అయినతరువాత రిలీఫుయివ్వటానికివీలవుతుంది. Wholesale గాపోతే immediate relief యివ్వటానికి మంత్రి గారు పోయినారు. వుదాహరణకు విశాఖపట్నం జిల్లాలో వరదవచ్చి పంటపోయిందనే immediateగా పోవడం on the spot decisions తీసుకోవడం జరిగింది. వర్షంవచ్చి పంట తగ్గింది అన్నప్పుడు 75% పంటనదో normal course లో examine చేసి ఎంత రిలీఫు యివ్వాలో ఆర్డర్సు యివ్వడం జరుగుతుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు విశాఖపట్నంలో చాలా వరదలు వచ్చాయి. వివరమైన నివేదికను కలెక్టరు గారు గవర్నమెంటుకి అందజేసినట్లు తెలిసినది. స్పెషలు రెమిషను గ్రాంటుచేసే వారు కలెక్టరుకాను కాబట్టి ప్రభుత్వం వారు ఆర్డర్సు జారీచేశారా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— మంత్రి గారు అప్పుడు వెళ్ళారు, మేము కృతజ్ఞులము. ప్రశ్నలో అడిగిన పాయింటు ఏమంటే దాదాపు నాలుగు నెలలైనది. రిపోర్టు రాలేదు. వెంటనే రిలీఫు యిచ్చారా ? -ని. రిలీఫు యిచ్చేవారు కలెక్టరనే సంగతి తెలుసును. రిపోర్టు రాలేదంటున్నారు. ఇలాంటి extraordinary events లో weekly report అయినా వస్తుందికదా. ఎందుకు ప్రభుత్వానికీ రాలేదు?

Sri N Ramachandra Reddy:—A separate question may be put. Now the Collector has sent a report and action is being taken. Immediate relief was given by the Collector soon after the floods ;

I also went there and immediate relief was given in the shape of loans; phi anthropic organisations also have collected some amount and they have also taken some action.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—మంత్రిగారు అప్పుడు వెళ్లారు, మేము కృతజ్ఞులము, ప్రశ్నలో అడిగిన పాయింటు ఏమంటే చాదావు నాలుగునెలలైనది. రిపోర్టురాలేదు వెంటనే రిలీఫు యిచ్చారా ? రిలీఫు యిచ్చేవారు కలెక్టరనే సంగతితెలుసును రిపోర్టు రాలేదంటున్నారు. ఇలాంటి extra-ordinary events లో weekly report అయినా వస్తుంది కదా ఎందకు ప్రభుత్వానికి రాలేదు?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— డామేజి జరిగిన తరువాత వెంటనే అజమాయిషి జరగదు I have already explained that azmoyish will be taken in the normal course just before the harvest. హార్వెస్టు అయిన తరువాత వారు అన్నట్లు అజమాయిషీ జరిగిన తరువాత రిలీఫు యిస్తారు. సమాచారం తరువాత వస్తుంది. But probably there may be some delay. It will be looked into and seen what action can be taken.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :— అధ్యక్షా, మంపువల్ల పంట దెబ్బతిని ఆణాపంట మాత్రమే పండడం జరిగింది. అటువంటి భూమి పశ్చిమ గోదావరి జిల్లాలో 25 వేల ఎకరాలున్నవి. ఇప్పుడు రెమిషన్ యివ్వడం అట్లా ఉంచి ప్రభుత్వం సహాయం చేసే అవకాశం వుంది. అది second crop కి extra చాళవా యివ్వడం ఆ విధముగా సహాయం చేస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—ఆ విషయం పశ్చిమ గోదావరి జిల్లాలో చెప్పారు ఇరిగేషను మంత్రిగారు చూస్తాం అన్నారు. అది నాకు సంబంధించినది కాదు. వారు బహుశా అక్కడికి వెళ్లే ఉంటారు.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అధ్యక్షా ! మంత్రిగారు రిలీఫ్ యివ్వడంగాని రెమిషను యివ్వడంగాని కలెక్టరుగారేనని చెబుతున్నారు. కలెక్టరుని అడిగితే ప్రభుత్వం నుంచి వుత్తరువులు రావాలని చెబుతారు. ఏది నిజమో తెలుపాలని కోరుతున్నాను. వరదలు వచ్చిన ప్రత్యేక పరిస్థితులలో వెంటనే అజమాయిషి చేయడానికి వుత్తరువులు యిచ్చి రిపోర్టు వెంటనే తెప్పించుకుని పరిష్కారమైన సదుపాయాలు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

Sri N. Ramachandra Reddy:—The Collector is a responsible officer and he will take immediate action. He need not come for everything to the Government. Wherever any clarification is necessary or instructions are required, then only he will come to the Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కలెక్టర్లకు అధికారం యిచ్చామన్నారు. కలెక్టరు మొత్తం పంటగురించి తేలాలని రెండవపంట నష్టం అయితే గాని తేలదన్నారు. అంతవరకు ఆగకుండా వెంటనే చర్య తీసుకొంటారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— ఇదివరకే జవాబు చెప్పాను. రెండవ పంటకు నీరు యిచ్చే విషయం ఇరిగేషను మంత్రిగారితో చెబితే వారు ఆలోచన చేస్తారు. లోకలైజేషన్ ఎట్లా చేయాలనేది ఇరిగేషన్ వారు చేస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— Localisation విషయము చెప్పలేదు. మాకు వున్నదంతా మెట్టపంట. వర్షాధారములేక నవంబరు ప్రాంతములో పునాస కాపు దెబ్బతిన్నది. కలెక్టరు వచ్చి చూసి, నష్టము జరిగినదని ఒప్పుకొన్నారు. second crop fail అయినట్లుగా వుంటే అప్పుడు ఆలోచిస్తాము. ఇప్పుడు ఆలోచించడానికి వీలులేదు అని అన్నారు. కాని actual గా అప్పుడు జరిగిన నష్టానికి remission ఇస్తారా ? లేక మొత్తము వచ్చిన నష్టమును చూడమని instructions ఇచ్చారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— Remission rules ఇప్పుడు ప్రభుత్వము consideration లో ఉన్నవి, తెలంగాణా రూల్సు వేరు ఆంధ్ర రూల్సు వేరు. ఆ రెండింటిని integrate చేయాలని ఆలోచన చేస్తున్నది.

శ్రీ వి. సన్యాసినాయుడు (యలమంచిలి):—విశాఖపట్నము జిల్లాలో పల్లపు పైరులవలె మెట్ట పైరులు కూడ అధిక వర్షాలవల్ల దెబ్బతిన్నవి. దానికి కూడ special remission ఇవ్వడానికి ఉత్తర్వులు జారీచేశారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—large scale లో జరిగితే ప్రభుత్వము ఆలోచిస్తుంది. Individual cases వున్నట్లయితే dry lands కి remisston ఏమీ ఉండదు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు):— అధ్యక్షా, 4 అణాలకు తక్కువగా పంటపండితే relief ఇస్తున్నాము. ఇట్లు కూడ పూర్తిగా పడిపోతేనే

గాని relief ఇవ్వడములేదు. ఈ రెండింటికి మధ్య remission level కు కొద్దిగా హెచ్చు పడటవుంటే; అలాగే ఇళ్లు పూర్తిగా పడిపోని పరిస్థితులలో కూడ ఏమైన relief ఇవ్వడానికి రూల్సులో అవకాశము వుందా ? ఆ విధముగా చేయడానికి పూనుకుంటారా ?

Sri N. Ramachandra Reddy :—I have already said that all the rules are under examination and they will be looked into.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Remission ఇచ్చే విషయము ఇందాక అడిగాను, బేడపంటపోయినదా పావలా పంట పోయినదా, Remission ఇవ్వడానికి వీలుందా లేదా అనేది on the spot అప్పటి కప్పుడు తేల్చవలసి ఉంటుంది. Remission ఇచ్చారాలేదా అంటే latest reports లేవు అని సమాధాన మిచ్చారు. ముఖ్యమంత్రి గారు దానిని explain చేస్తూ వారంతా అక్కడ చేస్తారు. ఎప్పుడో జరుగుతుంది అజమాయిషీ అయిన తరువాత అని చెప్పారు. అసలు remission ఇచ్చారా లేదా అనే report ప్రభుత్వము దగ్గర వుండాలి. లేకపోతే అడిగిఅయినా ఈ ప్రశ్నకు సమాధానము చెప్పించవలసిన దని కోరుతున్నాను.

Sri N. Ramachandra Reddy :—It is not a new question. The same question is being repeated.

Sri Pillalamarri Venkateswarlu :—The hon. Minister has not answered it.

Sri N. Ramachandra Reddy :— I have already answered.

బహుశా వారికి వ్యవసాయముతో నేరుగా సంబంధము వున్నదో లేదో కాని పైరువేసిన తరువాత కొంతచెడిపోయినా తరువాత వర్షాలు వచ్చినట్లయితే crop revive అవుతుంది. పంటలు చెడిపోగానే మధ్యలో అజమాయిషీ చేసి relief ఇవ్వడము సాధ్యము కాదు.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు (బాపట్ల) :— పంట విలువమీద వున్న పుడు అజమాయిషీ చేస్తారని మంత్రిగారు చెప్పారు. కోతకు అజమాయిషీ చేసిన మధ్యలో విపరీతముగా వర్షాలు కురిసినందువల్ల అధికారులు అంచనా వేసిన 8 అణాలు, 6 అణాలు పంట కూడ పండక ఒక బస్తా, అర బస్తా పం

డిన విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? దానికి ప్రత్యేకమైన relief ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

Sri N. Ramachandra Reddy :— That is a completely separate question, Sir.

శ్రీ యమ్. పిచ్చయ్య (పాయకరావుపేట) :- అధ్యక్షా, విశాఖ జిల్లా రైతులకు special relief ఇస్తున్నాము అని చెపుతున్నారు. విశాఖ జిల్లా ఎలమంచిలి తాలూకాలో తక్కువ ముడాలు; పాత బకాయిలు బలవంతముగా demand notice ఇచ్చి వసూలు చేస్తున్నారు. మంత్రిగారు వెంటనే టెలిగ్రాం ద్వారా orders ఇప్పించి ఈ వసూలును ఆపిస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— పాత బకాయిలకు remission ఇస్తాము అని ఎక్కడా చెప్పలేదు. Flood affected areas లో postpone కొరకు కలెక్టరు వ్రాశాడు. ప్రభుత్వము అంగీకరించినది.

Rainfall in Markapur Taluk.

1184—

* 2396 *Q.—Sri P. Subbaiah (Yerragondipalem)* :—Will the hon Minister for Revenue be pleased to state :

(a) the rainfall of Markapur Taluk in Kurnool district in the years 1960, 1961 and 1962 up to the end of September ; and

(b) having regard to the rainfall and drought conditions prevailing in he Markapur taluk, whether the Government propose to start relief works declaring the area as famine area ?

Sri N. Ramachandra Reddy :—

(a) 1960	...	765.5 m. m.
1961	...	655.5 m. m.
1962 (upto the end of September)	...	299.5 m. m.

(b) There was a rainfall of 258.6 m. m. in the Taluk during October, 1962 as a result of which the adverse seasonal conditions which had begun to occur during earlier months abated. The crops condition is reported to be good and the yield encouraging. There are

no draught conditions now in the Taluk and there is therefore no need to start any relief works much less to declare the taluk as a 'famine area'.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ప్రతి సంవత్సరం కర్నూలు జిల్లా ప్రత్యేకముగా మార్కాపురం తాలూకాలో జూన్ జూలై, ఆగస్టు మాసాలలో వర్షాలు సరిగాపడవు. South west monsoon fail అవుతుంది. వర్షము సెప్టెంబరులో పడుతుంది. అందువల్ల ముంగారి పంటలు దెబ్బతింటున్నవి. ఈ ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని minor irrigation worksకు డబ్బును కేటాయిస్తారా?

Sri N. Ramachandra Reddy:—That is altogether a different question. But, whatever it is, the report of the Collector has been received and according to the report the conditions were bad in the beginning due to lack of rains and afterwards conditions improved as there were rains and the crop was also good.

శ్రీ జి. సి. వెంకన్న :—ఇదివరలో rainfall జిల్లా మొత్తమంతా ఒక మోస్తరుగా వుండేది. కాని ఇప్పుడు రోడ్డుకు అటువైపు వర్షము వుంటుంది ఇటువైపు వుండదు కాబట్టి rain gauge ఎక్కువగా వర్షము వచ్చే దాని నుంచి false figure రావటానికి అవకాశము వుంది వర్షము కావలసినపుడు లేక పంట ఎండి పోయేటప్పుడు బ్రహ్మాండమయిన వర్షం వచ్చినప్పటికి total rainfall పనికి రాకుండా వుంది. కాబట్టి ఈ rainfallను బట్టి famine areaగా declare చేయడమా లేదా అనే నమ్మకం లేకుండా పోతుంది కాబట్టి ఈ rainfallను standardగా తీసుకోకుండా వుండేదానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— ఈ ప్రశ్న విపరీతంగా వుందిఅధ్యక్షా. Rainfallను basisగా చేసుకోక పోతే ఇంక ఎట్లా చేస్తారు? uneven rainfall అనేది seasonal conditionsను బట్టి వుంటుంది. కావి కొత్తగా ఈ [illegible] త్సరమే వచ్చినట్లు చెప్పడం వాస్తవముకాదు. Inequitable distribution of rainfall అనేది అప్పుడప్పుడు వుంటుంది. అదివచ్చినపుడు పంటలు affect అయితే పరిష్కరించడానికి ప్రయత్నము చేసుకోవచ్చు. ఇప్పుడు ఈ ప్ర[illegible] ఉద్భవించదు.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లె) :— అధ్యక్షా, గత సంవత్సరం వానలు ఎక్కువగా పడినవి. అందువలన మొలకలెత్తిన వేరుసెనగ, సజ్జ చిత్తూరు జిల్లా పశ్చిమ తాలూకాలలో దెబ్బ తిన్నవి. నీరుబడ్డలు తిగిపోయి విత్తనము పట్టకుండా పోయినది. కాబట్టి ఈ రెండు పంటలు నష్టము పొందిన వారికి remission ఇచ్చేదానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— చిత్తూరు జిల్లాలోనే కాదు. అనంతపురం, కర్నూలు జిల్లా నుంచి కూడ ఇవేరిపోర్టులు వచ్చినవి. Bumper crop వస్తుందని రైతులు ఆశించారు. కాని అధిక వర్షాల ఎల్ల కొంత నష్టము తగ్గిన మాట వాస్తవము. పూర్తిగా పంటలు చెడిపోయినదని కలెక్టరు దగ్గర నుంచి రిపోర్టు రాలేదు.

Petitions filed under Tenancy Act in Nalgonda District.

1185—

* 1747 (2579) *Q.—Sri A. Vasudeva Rao (Huzurnagar)*:—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) how many petitions were filed under section 47 of the Tenancy Act during the years 1959-60; 1960-61 and 1961-62 in Nalgonda district; and

(b) how many of them were disposed of?

Sri N. Ramachandra Reddy :—

(a) 385; 791; and 556 respectively.

(b) 363; 700; and 459 respectively.

† Q. No. 1186 (* 734)

Mid-Pennar Regulator Scheme.

1187—

* 990 *Q.—Sri P. Anthony Reddy (Ananthapur)*:—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) what is the estimate of the Mid-Pennar Regulator Scheme ;

---

† Not put and not answered in the House. Hence the Question and answer have been included in the Proceedings at the end of the Question Hour.

(b) what is the amount spent so far ;

(c) when the scheme will be completed ; and

(d) what will be the acerage that will be irrigated ?

The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy) :—

(a) Rs. 286 lakhs.

(b) Rs. 224.22 lakhs to the end of 10/62.

(c) The scheme was originally programmed to be completed by the end of Third Five Year Plan but due to lack of adequate funds the construction may prolong into Fourth Plan Period also.

(d) 84,115 acres. The Mid Pennar Dam also stores water for irrigating 21,000 acres of lands in Pulivendla block.

Sri P. Anthony Reddy:—The Engineers tell us that if funds are availabl for 1964, they will be able to give water for 24,000 acres. Will Government see that funds are made avilable to at least this portion of the work ?

Sri A. C. Subba Reddy: As far as possible, Government have allotted funds. It is for the Finance Minister to allot more funds.

(శ్రీ) వి. కె. ఆదినారాయణరెడ్డి (గూటీ) :— హైలెవెల్ కెనాల్ వాటర్ రాకముందే ఇప్పుడు కట్టించిన కన్‌స్ట్రక్షన్ వరకు వచ్చిన వాటర్‌ను రిజర్వ్ చేస్తే వచ్చే సంవత్సరం వర్షం కురిస్తే పది పదిహేనువేల ఎకరాలను సాగుచేయటానికి వీలవుతుంది. అయితే అక్కడ ఇంతవరకు లోకలైజేషన్ బిగిన్ కాలేదు. లోకలైజేషన్ బిగిన్ చేయటానికి అవసరమైన స్టాఫ్, బిల్డింగ్స్, అవసరమైన డబ్బు ఇస్తే వచ్చే కార్తీకం నార్త్ కెనాల్ కింద రెండు వేల ఎకరాలు సాగుచేయటానికి వీలవుతుంది కనుక ఆ చర్య తీసుకొంటారా?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇప్పుడు ఆ స్కీము కంప్లీట్ చేయటానికి వాల్గవ ప్లానుకు పోతుందంటున్నాము. కొంత కంప్లీట్ అయిన తరువాత కొంత వస్తుందంటే దానికి డబ్బు ఎంత కావాలో విచారించటానికి ప్రయత్నం చేస్తాము.

Sri Tenneti Viswanadham :— We have allotted funds. It is for the Finance Minister to allot more funds.—

అని అన్నారు. ఫైనాన్స్‌మినిష్టర్ గారు ఇక్కడే ఉన్నారు. కనుక వారు ఏమైనా జవాబు చెబుతారా ?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ఫండ్స్ ఎలాట్ చేయగల్గినా on the Floor of the House spontaneous గా చేసేఫండ్స్‌వల్ల ప్రాజెక్టులు రావు. నగదు రూపంగా రావాలి, ఎగ్జామిన్ చేయాలి, ఎక్కువ ఫండ్స్ ఎలాట్‌చేసి తొందరగా చేయాలని మాకూ వుంటుంది. కాని అన్ని ప్రాజెక్టులు ఈ విధంగా చేయాలంటే డబ్బు ఎక్కడనుంచి వస్తుందనేది జాగ్రత్తగా పరిశీలించాలి.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఎలాట్‌చేస్తే నాకు అభ్యంతరం లేదన్నారు. ఫైనాన్స్ మినిష్టర్‌గారు పక్కనే కూర్చుని వున్నారు. ఇది బడ్జెట్ సమయం. ఇలాంటి సమయంలోనే .... (నవ్వు)

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— చేస్తూనే వున్నాము ....(నవ్వు.)

(శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి :— అవసరమైనా చర్యలు తీసుకోవటం లేదు. కట్టిన కన్‌స్ట్రక్షన్‌తోనే ఈ సంవత్సరం వర్షం కురిస్తే ఈప్రాజెక్టులో నీరు నిలుస్తుంది. ఇక కన్‌స్ట్రక్షన్‌కోసం డబ్బు ఖర్చుపెట్టకుండా లోకలైజేషన్ కోసం ఖర్చుపెడితే ఒక chemist appoint చేస్తే ఈ కారుకే రెండువేల ఎకరాలకు నీరు వుంటుంది కనుక లోకలైజేషన్ స్కీముకు మీరు తీసుకొంటున్న చర్య ఏమిటి ? రెండు వేల ఎకరాలు సాగవుతుందను కొన్నప్పుడు డబ్బు సమస్య అని ఆలోచించటం సబబా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— That is a hypothetical question Sir, ఒకవేళ నీరు నిలిస్తే ఏమి చేస్తారు అని. అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కట్టి అరు సంవత్సరాలు అయినది. ఈసంవత్సరం నిండినది. The main source of water for this is Thungabhadra Dam. తుంగభద్ర డామ్‌నుండి వస్తే తప్ప లేకపోతే లేదు.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం):— ఆర్థిక మంత్రిగారు చేస్తూనే వున్నామన్నారు. ఏమి చేస్తున్నారు. చేయబోయేది ఏమిటి?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇవ్వగల్గినంత ఎలాట్ చేస్తున్నారు.

Disparity In Salaries of the Supervisors (II) Grade in Public Works and Electricity Departments

1188—

*2420 *Q.—Sri P. Rajagopal Naidu (Put by Sri Ramchandra Rao Deshpande)*:— Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether there is any disparity in the salaries paid to the Supervisors (II Grade) having the same qualifications in the Electricity Department and Public Works Department ; and

(b) if so, the reasons for disparity?

Sri A. C. Subba Reddy:—

(a) Yes Sir.

(b) Unlike in the Public Works Department where there is only one category of Supervisor,there are two categories in the Electricity Department viz., Supervisor IInd Grade and Subervisor Ist Grade. As regards the qualifications and scales of pay for these posts in the Public Works Deptt. one is required to posses L. C. E. or L. M. E Diploma awarded by the Techniclogical Diploma Examination Board of the Andhra Pradesh Government and the scale of pay for this category is—Rs. 180-7 1/2-210-10-280-15-400. In the Electricity Department one is required to possess L. E. R. Diploma awarded by the said Board for appointment as Supervisor (Electrical). Besides, the recruitment to the category of the Suppervisor IInd Grade provides for promotion from those borne on-the Operation Subordinate Service with specified seven years of service in that category. The qualification of L. M. E. is not considered essential for recruitment to the Operation Subordinate Service in the Electricity Department. Thus the members of the Operation Subordinate Service who are not qualified by holding the diploma of L. E. E. and have put in a service of 7 years in that category are eligible for appointment by transfer to the post of Supervisors IInd Grade in the Electricity Department. The scale of pay attached to the post of Supervisor IInd Grade is Rs. 150-7 1/2-210-10-250. For supervisors Ist Grade in the Electricity Department which is a promotion post to be filled in from the category of Supervisor IInd Grade, the scale of pay is Rs. 180-7 1/2-210-10-250

-15-400 i. e. the same as the scale of pay applicable to the category of Suppervisors in the Public Works Department.

The candidates holding the diploma of L. M. E. and with one year experience are initially appointed as Supervisor IInd Grade in the Electricity Department in the scales of pay of Rs.150-250 whereas persons with the same diploma qualification in the Civil Engineering are initially appointed in the Public Works Department as Supervisors in the scales of pay of Rs.180-400.

(ఎ) అవునండి.

(బి) పి. డబ్ల్యు. డి. లో ఒకటే గ్రేడు వుంది. అది 180—7 1/2—210—10—280—15—400. ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో రెండు గ్రేడులు వున్నాయి. అందులో రెండవ గ్రేడ్ 150—7 1/2—210—10—250 ఫస్ట్ గ్రేడ్ పి. డబ్ల్యు డి. లో మాదిరే 180—7 1/2—210—10—280—15—400. ఈ రెండు గ్రేడ్లు ఒకటి చేయాలనే విషయం పరిశీలనలో వుంది.

Supervisors in the Electricity Department.

1189 —

* 2423 *Q.* — *Sri P. Rajagopal Naidu* (*put by Sri Ramachandra-Rao Deshpande*) :— Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether the diploma-holders are directly recruited for Supervisors Post (Grade II) in the Electricity Department soon after the completion of their course; and

(b) if not, the reasons therefor ?

Sri A. C. Subba Reddy:—

(a) :- No, Sir.

(b) :- According to the Andhra Pradesh Electrical Subordinate Service one should possess the following qualification and experience for appointment to the posts of Supervisors (Electrical) and (Mechanical):—

Supervisor (Elec.) II Grade.	L. E. E. Diploma holder with one year experience in the Department or elsewhere.

Supervisor (Mechl.) II Grade.	L. M. E. Deploma holder wit h 2 years experience in the Department or three years elsewhere.

It is seen from the above that soon after completion of the course one is not straight away appointed as Supervisor II Grade. One has to possess a diploma either in L. E. E. or L. M. E. to be eligible to be appointed as Supervisor (Electrical) and (Mechanical) and at the same time he should have got the experience either before or after passing the L. E. E. or L. M E. Examination as the cas may be. Beside, the one year experience required for the award of deploma by the Technological Deploma Examination Board, Andhra Pradesh, one should put in practical experience of one year in the Department or elsewhere for appointment as Supervisor (Electrical) II Grade. Regarding the appointment of Supervisor (Mechl.) II grade practical experience for two years in the Department or 3 years elsewhere is necessary according to the Andhra Pradesh Electrical Subordinate Service Rules.

శ్రీ వి. సత్యనారాయణ :— ఎల్. ఇ. ఇ., ఎల్. ఎమ్. ఇ. ఈ రెండు పాస్ అయినవారు డైరెక్టుగా గవర్నమెంటు ఉద్యోగాలకు అర్హులు కారు. మూడు సంవత్సరాలు బైటు అయితే, రెండు సంవత్సరాలు ప్రభుత్వంకు సంబంధించిన వాటిలో అయితే ట్రైనింగ్ అవసరమని, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్స్ అయితే డిపార్టుమెంటులో కనీసం ఒక సంవత్సరం అనుభవం వుండాలని చెలవిస్తున్నారు. ఇన్‌స్టిట్యూషనులో పాస్ అయివచ్చినవారికి అనుభవంకోసం ప్రభుత్వమే బాధ్యత వహించి కొన్ని సంస్థలు వారికి కేటాయించే అవకాశం వున్నదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ప్రభుత్వంలో ఎప్రెంటిస్ గా పనిచేయవచ్చు.

శ్రీ వి. సత్యనారాయణ :— ప్రభుత్వంలో ఎప్రెంటిస్ గా పని చేయవచ్చునని మంత్రిగారు చెప్పారు. కాని అలాంటి అవకాశం చాలామందికి లభించటం లేదు. అందువల్ల ప్రైవేటుసంస్థలలో వీరికి ప్రత్యేకంగా కొంత అవకాశం కలిగే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అది బొరబాటు. అందుకే ప్రభుత్వంలో చేస్తే రెండు సంవత్సరాలు, బైటచేసే మూడు సంవత్సరాలు అని చెప్పింది ప్రభుత్వంలోకూడా చేయటానికి వీలుంది.

(శ్రీ కె. ఎల్. నరసింహారావు (యెలందు) :— మెడిసిన్ కోర్సులో గవర్నమెంటు కోర్సులోకూడ ఒక భాగంగా ట్రైనింగ్‌ను కలిపినట్లుగా దీనిని కూడా అట్లా చేయటానికి వీలులేదా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఆది చేయటానికి వీలులేదు.

(శ్రీ వి. సత్యనారాయణ :— ప్రభుత్వం అందరికి ఇవ్వలేకపోయినా, అందరికీ ప్రైవేటు సంస్థలలో చూపలేకపోయినా మెరిటుతో పాసు అయిన విద్యార్థుల కయినా ప్రైవేటు సంస్థలలో స్థానం దొరకటానికి వీలుగా మెరిట్ పరికారం ఒక లిస్ట్ తయారుచేసి దానిప్రకారం తీసుకోవలసిందని ప్రైవేటు సంస్థలకు సూచిస్తుందా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అంత మెరిటు పీపుల్ వుంటే ప్రభుత్వమే తప్పకుండా ఎవెన్టిస్ పివ్ ఇస్తుంది.

(శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు) :— రెండు సంవత్సరాల ట్రైనింగ్ పిరియడులో remuneration ఇస్తారా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడి :— అదేమీ లేదు.

Survey of 'Banjar Kunta' in Thimmapuram Village.

1190—

*2622 *Q.—Sri N. Srinivasa Reddy* [*Put by Sri K. Ramchandra Reddy*]:— Will the hon. Minister for Irrigation and Power be Power be pleased to State:

(a) whether the Survey had been done for the 'Banjar Kunta' in Thimmapuram village, Surypet taluk, Nalgonda district to which breaches and occurred;

(b) if so, when;

(c) whether the estimates have been prepared; and

(d) if so, when the work will be taken up ?

Sri A. C. Subba Reddy:—

(a) Yes, Sir.

(b) During 1961.

(c) Yes, Sir.

(d) The opinion of the Collector, Nalgonda, regarding the restoration of the tank is awaited. As soon as it is received, the estimate will be finalised and the work taken up for execution if it is found economical.

శ్రీ య స్. వేమయ్య:— మంత్రిగారు (c) భాగానికి, అవునని అన్నారు. ఆ estimates cost ఎంతండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— 37 వేలు రూపాయలు.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి:— ఈ tank లో 1961 లో breach అయింది. కాని ఇది 1963 సంవత్సరం. ఇంకా estimate తయారు చేయడంలో నేవున్నది. ఈవిధంగా breach అయిన tanks రాష్ట్రములో అనేకప్రదేశాలలో ఉన్నాయి. వీటి విషయంలో, లాభము ఉంటే దానిని కడతాను అన్నారు. ముందుగానే ఉన్న చెరువులవిషయంలోకూడ లాభం ఉంటే కడతాము, economicగా ఉంటే కడతాము అని ఆవిధంగా చేయడము ఏమి సబబు? తరువాత, ఈ breach అయినదానిని repair చేయడానికి ఇంత ఆలస్యం ఎందుకు జరుగుతున్నది? ఈ విషయాలన్నీ కాస్త జాగ్రత్తగా, లోతుగా ఆలోచించి, దినిమీద తీవ్రమైన నిర్ణయాలు తీసుకొంటారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— 1961లో breach అయిందనుకుంటే కాని ఎప్పుడైతే మళ్లీ breach అయిందో అప్పటినుంచి, దానిని కొంత బాగా చేయాలన్నప్పుడు కొంత ఇబ్బంది వస్తుంది. పొలము పోవడము, submersion జాస్తి కావడము. దానికి compensation అవన్నీకూడా ఉన్నాయి. దానికోసమే, కలెక్టరుగారి విచారణకు పోయింది. లేకుంటే P. W. D. డిపార్టుమెంటు ఎప్పుడో చేసి యుండేది. కలెక్టరు విచారణయొక్క సారాంశము మాకు ఇంకా రాలేదు. రాగానే, వెంటనే తీసుకొంటాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఇది పాత చెరువు అనిచెప్పుతున్నారు. 1961లో అది తెగిపోయిందని అంటున్నారు, మరి ఆ bund ను పూడ్చడానికి మళ్లీ కలెక్టరుగారి విచారణ అవన్నీ అవసరముఉన్నదా? ఏదోపెద్దపని అయినాచేస్తే అది వేరే

విషయం. కనీసం breach అయినదానిని పూడ్చాలికదా! దానికి ప్రభుత్వము తీసుకొన్న చర్యలు ఎమిటి?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఇది breach అయింది. ఆ cross bund అయితే ఎప్పుడో చేసి ఉంటారు. అయితే ఇది permanent గా repair చేయడం అంటే 37 వేలు రూపాయలు అవుతుంది. ఒక breach close చేయడానికే కాదు.

శ్రీ ఎం. పిచ్చయ్య:— ఇలాంటి breaches ఏర్పడినప్పుడు, వాటిని పూడ్చడంలో చాలా ఆలస్యం జరుగుతున్నది. అందువల్ల, ప్రభుత్వము ఒక policyగా ఈలాంటి breaches ఏర్పడినప్పుడు, కనీసం ఒక సంవత్సరంలో వాటిని పూడ్చాలని పెట్టుకొని దానికి కావలసిన నిధులు Budget లో provide చేయడానికి ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— సాధారణంగా breached tanks వెంటనే చేస్తారు. ఎక్కడైనా వీలులేనటువంటి పరిస్థితులలో 1, 2 సంవత్సరాలు జరుగుతుంది. కాని వీలైనంతవరకు, చేయగలిగినమట్టుకు, ఆ సంవత్సరమే దానిని పూర్తిచేసి వ్యవసాయానికి నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారు.

శ్రీ వి. సత్యనారాయణ :— ఇది సౌత్ tank. ఇదివరకే ఉన్నటువంటిది. ఈ tank తెగిపోయింది. అటువంటప్పుడు దీనిని పునర్నిర్మాణం చేయాలంటే, compensation ఇవ్వవలసిన అవసరం ఎందుకువచ్చింది? కొత్తదైతే ఏదో అనుకోవచ్చును. కాని ఇది పాత tank. తరువాత ఈ emergency కాలములో, minor irrigationకు, immediateగా ఉత్పత్తికి అవకాశం ఉండేటటువంటి వాటికి priorities ఇవ్వాలని మనము policy నిర్ణయించాము. ఆ దృష్ట్యా అయినా ఇటువంటి tanks అన్నింటిని, కొద్ది ఖర్చుతోటి ఎక్కువ లాభము వచ్చేటటువంటి కార్యక్రమాలకు priority ఇవ్వాలనేటటువంటిది ఎందుకు ఆలోచించకూడదండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఉత్పత్తి వెంటనే వచ్చేవాటికి priority ఇస్తూనే ఉన్నది ప్రభుత్వము. ఈ tank విషయంలో, breach అయినటువంటిది వెంటనేపూడ్చటంఅంటే, ఇదిపాత tank, ఊడిపోయిన tank. కనుక ఆ bundఎత్తు చేసి దీనికింద ఉన్న 50, 60 ఎకరాలకు నీటి పారుదల సరిగావచ్చేటట్లు చూడాలి. P.W.D. Standardకు తీసుకు రావాలి. అందువల్ల ఆలస్యం అవుతుంది. ఆకట్ట

ఎత్తు చేసినప్పుడు, కొద్ది నేల మునగటానికి ఎక్కువ అవకాశం ఉన్నది. అందువల్ల కలెక్టరును అడిగాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— ఇది old tank అని చెప్పారు. అటు వంటప్పుడు, ఈ తెగిపోయినదానికి standards maintain చేయాలని, మళ్లీ దీనికి returns percentage చూడాలని, compensation ఇచ్చేదాని కొరకు అని, ఈ విధంగా చేసేటట్లయితే అసలు ఈ పాత చెరువులన్నీ కర్మేణా లేకుండాపోయే పరిస్థితి ఉంటుంది. అందువల్ల, ఈ పాత చెరువులను repair చేసే విషయంలో అటువంటివి ఆలోచించకుండా, income చూడకుండా, వీటి పనులు చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఈ పాత tanks విషయములో కూడా, ఎకరాకు 250 రూపాయలకు పైన కాకూడదని ఒక rule ఉన్నది. కాని, ఇది పాత tank, దీనిని బాగా repair చేసి existing ఆయకట్టుకు సరిగా నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎందుకంటే, వెంటనే ఏదోవిధంగా దానిని పూడ్చి వేసినట్లయితే మరల వాన వచ్చి మళ్లీ తెగిందంటే, అది మళ్లీ త్వరలోనే తెగిందని చెప్పడానికి వీలులేని విధంగా దీనిని బాగు చేస్తున్నాము.

శ్రీ కె. యల్. నరసింహారావు:— పాత ఆయకట్టును సాగులోకి తీసుకొని వస్తున్నామంటే, దానికి మా అభ్యంతరం ఏమీలేదు. అయితే అది remunerative అయితే చేస్తాము అని చెప్పడం సరికాదు. ఆ విధంగా remunerative అనేదానితో పోటీ పెట్టడం ద్వారా ఇదివరకు సాగు అవుతున్న 50, 60 ఎకరాలు మళ్లీ సాగుకాకుండా, నష్టపడే ప్రమాదం ఉన్నది. కనుక ఈ breached tanks విషయంలో remunerative అనేదానితో పోటీపెట్టకుండా తీసుకొనే దానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— దానికిందట అసలు ఆయకట్టు 58 ఎకరాలు ఉన్నది, దానికి 87 వేలు రూపాయలు ఖర్చు అవుతుంది.

Road from Karimnagar to Jangoan Station.

1191 —

*918 *Q.—Sri J. Mallareddy* (*Sultanabad*) :— Will the hon. Minister for Buildings and Highways be pleased to state:

(a) whether the Government are aware of the fact that a proposal was made to construct a road from Karimnagar to Jangaon station (Central Railway) by the erstwhile Hyderabad State Government;

(b) whether it is a fact that survey was done and estimates were prepared in this regard; and

(a) if so, the reasons for the delay in starting the work?

The Minister for Buildings and Highways (*Sri Mir Ahmed Ali khan.*—

(a) No information is available.

(b) No, Sir.

(c) Does not arise.

P. W. D. Roads in Khammam District.

1192 —

★2015 (2667-A) *Q.—Sri N. Prasada Rao [Put by Sri. A. Venkateswara Rao, (Narsampet)*]:—Will the hon. Minister for Highways and Buildings be pleased to state :

(a) whether it is a fact that the two P. W. D. roads—(1) from Gannavaram village to Wyra-Khammam road, and (2) from Pinapaka village to Khammam Aswaraopet Road in Khammam district are badly in need of repairs for the last many years; and

(b) when the Government will take up the necessary repairs in view of the bad condition of the roads ?

Sri Mir Ahmed Ali Khan:—

(a) Yes, Sir.

(b) As and when funds are avilable. The Superintending Engineer is however being instructed to improve the condition of the riding surface and formation to the extent possible from out the maintenance grant.

Panel of Judiciary Magistrates and Munsifs.

1193—

* 1315 (2635) *Q.— Sri K. Nagaiah* :— Will the hon. Minister for Law and Information be pleased to state:

(a) whether it is a fact that the Government have been taken a stand to scrap the panel of Judiciary Magistrates and Ministers and Munsifs prepared after selection; and

(b) if not, when the Government are going to publish it ?

The Minister for Law and Information (Sri P. V. Narasimharao):-

a) No, Sir.

(b) The list of District Munsifs recruited direct and by transfer was published on 1—9—1962, the list of directly recruited Judicial Second Class Magistrates on 21-11-1962 and the list of Judicial Second Class Magistrates recruited by transfer, on 24-1-1963.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—selection తేదీ నుంచి list ను ప్రకటించిన తేదీకి ఉన్న gap ఎంత?

(శ్రీ పి. వి. నరసింహారావు:— selection చాలాపు సంవత్సరము న్నర క్రితం అయింది ఈ Munsifs గురించి, ఇదివరకు ఒక ప్రశ్న కూడా వచ్చింది అసెంబ్లీలో, దానికి ప్రత్యుత్తరం ఇచ్చే సందర్భంలో నేనుమనని చేశాను ఈ మధ్యన writ petition పోవడం, Supreme Court వాళ్లు కొంతమందికి interview ఇవ్వమని చెప్పడము, అ కారణాలవల్ల కొంత అలస్యం అయింది. కాని selection పూర్తి కావడ లో ఇక్కడ Public Service Commission గాని, High Court గాని చేసిన జాప్యం ఏమీలేదు.

(శ్రీ వి. సత్యనారాయణ:— ఈ District Munsifs ఒక్కొక్క తాలూకా headquaters లో 3 సంవత్సరముల కంటె ఎక్కువ ఉండకూడదని మామూలుగా ఉన్న పద్ధతి కాని కొన్ని చోట్ల మూడేళ్ళ కంటె ఎక్కువగా ఉండడం, అక్కడ complaints రావడంజరిగింది. అందుచేత, మూడేళ్ళ అనంతరం ఇతర చోటికి మానివేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

(శ్రీ పి. వి. నరసింహారావు:—అది దీనికి సంబంధం లేదండి. వేరేప్రశ్న వేయవలసి యుంటుంది,

Bhuvanagiri Marketing Committee.

1194 —

2619 *Q.— Sri A. Ramachandra Reddi (Bhongir)* : — Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the names of the members of the Bhuvanagiri Marketing Committee for the year 1960–61;

(b) the names of the six members nominated by the Government as representatives of the ryots for the year 1961–62; and

(c) whether it is a fact that Sri A. Ramachandra Reddy, M.L.A. from the Bhongir constituency addressed a letter to the hon. Minister for Agriculture, expressing his objection against the six nominees of the Government to represent the ryots and emphasising the need to make changes in the list ?

The Minister for Agriculture (Sri A. Balarami Reddy) : —

(a) The members of the Market Committee for the years 1960-62 were :

Agricultural Representatives

1. Shri Kondal Reddy (Mallapur)
2. Shri Pennala Malla Reddy (Anjpur)
3. Shri Lakshmi Narasaiah (Bhongir)
4. Shri Bhadra Reddy (Bhongir)
5. Shri K. Purushotham Reddy (Bhongir)
6. Shri Dharma Reddy (Bhongir)

Municipal Representatives.

1. Shri Siddula Balaraj

Traders Representatives.

1. Shri Ramdayal Seth
2. Shri M. A. R. Chiste
3. Shri Hari Kishan
4. Shri Rayal Rajaiah

(b) No nominations were made for the year 1961-62 as the term of the Committee lasted till the end of that year. The following agricultural representatives have, however, been nominated by Government for the years 1962-64 :—

1. Shri Hanumantha Rao (Bhongir)
2. Shri T. Laxma Reddy (Bhongir)
3. Shri K. Raghav Reddy (Raghunathapur)

4. Shri Y. Narasi Reddy (Matoor)

5. Shri G. Shanti Reddy (Amanbole near Golavakonda Village)

6. Shri R. Vasudevareddy (Baliaypalle)

(c) A representation in regard to the above nominations was received by Government from the hon. Members. As the nominations made by Government were in accordance with the provisions of the rules, it was considered that no action was called for.

(శ్రీ) ఎ. రామచంద్రారెడ్డి :— 1962-62 సంవత్సరంలో R. D. O, గారు, జిల్లా కలెక్టరుగారు పలాన పలానా వారు ఉంటే బాగుంటుందని recommend చేశారు మామూలుగా వారు recommend చేసిన వారినే ప్రభుత్వము గత పదేళ్ళనుంచి nominate చేస్తూ వచ్చారు. కాని ఈ సందర్భంలో R. D O. గారు కలెక్టరు గారు సిఫార్సు చేసిన పేర్లను తొలగించి. కొత్తగా ఆరుగురిని nominate చేశారు. ఆ కొత్త వారిని ఎవరు సిఫార్సు చేశారు.

(శ్రీ) ఎ బలరామిరెడ్డి :— కలెక్టరుగారు R. D. O. గారు recommend చేసిన పేర్లనే ప్రభుత్వము ఒప్పుకోవాలని లేదు. ఎవరు ఉంటే అ కమిటీ సక్రమంగా పనిచేస్తుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వము nominate చేస్తూ ఉంటుంది. ఈ విషయంలో వారు చెప్పినట్లు R. D. O. గారు, కలెక్టరుగారు కొన్ని పేర్లను సూచించారు. కాని ఆ పేర్లన్నీ ఒకే గ్రామానికి చెందినవే అయినందువల్ల, ఈ Marketing Committee యొక్క operation area లో సుమారు 5 మైళ్ల radius లో ఉండే గ్రామాలన్నీ పనిచేస్తూ ఉంటాయి కాబట్టి ఇతరగ్రామాలకు చెందిన వారిని కొంతమందిని అందులో చేర్చి ఆ విధముగా ప్రభుత్వము nominate చేసింది. కాని, కలెక్టరుగాని R. D. O. గాని సిఫార్సు చేసిన పేర్లనే nominate చేయాలనే పద్ధతి ఎప్పుడూ లేదు.

(శ్రీ) యం. పిచ్చయ్య:—అధ్యక్షా, ప్రభుత్వం వారు నియమించే ప్రతినిధులను ఏఏ యోగత్యలు కలవారిని దృష్టిలో పెట్టుకొని నియమిస్తున్నారో తెలియ జేస్తారా ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి :— యోగ్యతలు, చదువులు, ఏమీ లేవు. Honest agriculturists ను నామినేట్ చేస్తుంటాము, ఆ కమిటీ పరియాతు సంబంధించిన గ్రామాల వారిని నామినేట్ చేస్తూంటాము.

శ్రీమతి. ఎ. కమలాదేవి (ఆలేరు :— R. D. O., కలెక్టరు, పంపిన పేర్లు చెప్పగలరా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— నావద్ద లేవు. అవన్నీ ఒకే గ్రామానికి చెందినవని చెప్పగలను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— R. D. O., కలెక్టరు రికమెండ్ చేసిన పేర్లు ఒకే గ్రామానికి సంబంధించినవని చెప్పారు. అది వాస్తవంకాదు. భద్రారెడ్డిగారు, పురుషోత్తమరెడ్డిగారు ధర్మారెడ్డిగారు, వీరు అంతా ఆరు, ఏడు గ్రామాలకు సంబంధించినవారు. ఇది మంత్రిగారు చూసే చెప్పారా ? ఈ గురు 6 గ్రామాలకు సంబంధించినవారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఆ పేర్లు నావద్దలేవు. కలెక్టరు 8 మందిని రికమెండ్ చేసి పంపారు. ఆ పేర్లలో 2 పేర్లు సెలెక్టుచేశాము. ఆ 8 మంది ఒకే గ్రామానికి చెందినవారని రికార్డులో ఉన్నది.

శ్రీ ఎ. రామచంద్రారెడి :— ఆ 8 పేర్లు చదివి వినిపిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఆ 8 పేర్లు వారు పంపించారు.

Mr. Speaker :—What the hon. member is saying is whether you have got any written information to show that all those six or eight persons belong to the same village. He is disputing that point. He says that they belong to different villages. Is it your written information or is it only some oral information ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— Oral information కాదు, file లో చూశాను, ఈ 8 మంది ఒకే గ్రామానికి చెందినవారని దానిలో స్పష్టముగా ఉన్నది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఒకే గ్రామానికి సంబంధించిన 8 మంది పేర్లు పంపించారన్నారు. వారిలో ఆ గ్రామానికి సంబంధించిన వారిని వేశారా ?

Mr. Speaker :—Of the eight persons some have been nominated by the Governament. Is it not so ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అవును.

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— ఆ ఇద్దరు ఎవరు ?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి:—హనుమంతరావు, భువనగిరి; లక్ష్మారెడ్డి భువనగిరి—వీరిని ఆ list లో నుంచి nominate చేశారు.

(శ్రీ కె. యల్. నరసింహారావు :—మంత్రిగారు అక్కడ R. D. O. కలెక్టరు పంపిన వాటిని మార్చే అధికారం ఉన్నదన్నారు. అది మేము question చేయుట లేదు, కాని ఏదైనా సమస్య వచ్చినప్పుడు కలెక్టరు, డిప్యూటీ కలెక్టరు చెప్పుతారు—చూడండి అంటారు. రోజువారీ సమస్యలలో main responsiblity వారిది. వారి రికమెండేషన్‌కు ఎక్కువ విలువ ఇచ్చి ప్రభుత్వం ఆలోచిస్తోందా ? రామచంద్రరెడ్డిగారు రిపెర్సెంటు చేసిన దానికి రిపై ఇవ్వటానికి ప్రభుత్వం ఆలోచించిందా ? వారికి రిపై లేదు

(శ్రీ ఎ. బలరామిరెడ్డి :— వారు వ్రాసిన మాట వాస్తవమే. జులై నెలలో నామినేషనుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 27—7—62 న నామినేషన్ను పూర్తి చేశాము. రామచంద్రారెడ్డిగారు 8-9-62 న వ్రాశారు. గాని అదివరకు చేసిన నామినేషన్ను సక్రమమైనవని ప్రభుత్వం గుర్తించినందువల్ల మార్పు చేయవలసిన అవసరం లేనందువల్ల వేరే చర్య తీసుకోలేదు.

(శ్రీ కె. యల్. నరసింహారావు :— కనీసం, వారికి రిప్లయిరాలేదు. శాసన సభ్యుడుగా D. O వ్రాసినప్పుడు జవాబు ఇవ్వటం అవసరంకదా ? లేనిచో letters కు విలువలేకుండా పోతుంది. ప్రభుత్వానికి M. L. A. ఎవరైనా వ్రాసినప్పుడు reply ఇవ్వటానికి ప్రయత్నిస్తారా ?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి :— సాధారణముగా వ్రాస్తూ ఉంటాము-ఈవిషయంలో వ్రాశారో లేదో చూచిచెబుతాను.

(శ్రీ ఎ. రామచంద్రరెడ్డి :— 1960-61 కి భద్రారెడ్డి, కొండలరెడ్డి, ధర్మారెడ్డి, పురుషోత్తమరెడ్డి,—వీరంతా కాంగ్రెసువారు. ఆ 6 గురిని తొలగించి 1961-62 లో లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి—వారు కాంగ్రెసువారే—వేశారు. శాసన సభ్యుడైన నేనేకాదు, కాంగ్రెసువారే తమ అసమ్మతిని తెలుపుతూ ప్రభుత్వానికి వ్రాస్తే దానిమీద తీసుకొన్న చర్యఏమిటి ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఈ నామినేషన్లు కాంగ్రెసు పార్టీ అని గాని, కమ్యూనిస్టు పార్టీ అనిగాని, వ్యక్తుల్వం ఆలోచించిచేయదు. ఎవరినైతే నామినేటు చేస్తే వికాసము సంఘం సక్రమంగా జరుగుతుందో అనే విషయం మాత్రం దృష్టిలో తీసుకొని నామినేషన్లు చేస్తుంది. కాని వర్కకసంఘంవారు వ్రాసినది- ఆ అపెక్షెన్‌లో పొరపాట్లు ఉన్నవని. clarification ఇవ్వాలని వ్రాశారు. ఆ clarification ఇవ్వటం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— నేనామిటు చేయబడిన సభ్యులు ఒక్క ఊరివారు కాదని, ఇంకర ఊళ్లవారని, వారి పేర్లు చెప్పమని అడిగితే మంత్రిగారు information లేదని అంటున్నారు. ఇది factual case-అది పొరపాటయితే correct చేయాల్సి ఉంటుంది. ఎవరు చెప్పేది నిజమో మేము తెలుసుకోవలసి యుంటుంది. ఆ వివరాలు కనుక్కొని తిరిగి ఈ హౌసుకు చెప్పే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :—Anyhow I will get it verified. The hon. Member says that all the six persons recommended by the R. D. O. as well as the Collector do not belong to the same village, whereas the hon. Minister says that all the persons whose names have been recommended by the R. D O. and the Collector belong to the same village. That is disputed by the hon. Member. Please get it verified.

Sri A. Balarami Reddy :—Oh, Yes, Sir, I will get it verified.

శ్రీ పిల్లలమట్టి వెంకటేశ్వర్లు (నందిగామ):—R.D.O, Collector, ఈ officials కాకుండ గవర్నమెంటు ఇక్కడ కూర్చొని ఏ ఏ ఊరిలో ఎవరెవరు ఉన్నారో తెలుసుకొని nominate చేయటంకూడ కలదా?

Mr. Speaker :—Generally some representations will be made by the non-officials such as M. L. As., Zilla Parishad Chairmen, etc.

శ్రీ పిల్లలమట్టి వెంకటేశ్వరు :— కలెక్టరు ఫలానా వారిని రికమెండ్ చేశారు. అంటారు. ఆ ఊరిలో M. L. A. ఉండ పోవచ్చును. అట్లాంటప్పుడు హైదరాబాదులో కూర్చొని ఫలనా వారిని ఎట్లా నామినేట్ చేయగలిగారు? ఆ పేర్లు ఎవరు సూచించారు?

Mr. Speaker :— That is exactly what I am suggesting. Government might have received representations from non-officials also.

Sri K. Brahmananda Reddy :—It is the prerogative of the Government to nominate. When they have power, they need not question. Constantly they are saying that the Collector has recommended. How did they come to know what the Collector has recommended?

Mr. Speaker :—Any how, the authority and the power of the Government is not questioned. About their getting the information, there are a number of sources. People approach the Government and make representations.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— వ్యవసాయ శాఖ మంత్రిగారు మొట్ట చెబుతూ, పార్టీ అనేది చూడకుండ కమిటీలలో సభ్యులను వేస్తున్నామన్నారు. మంచిదే, కాని ఎన్ని కమిటీలలో ఈప్రక్కన ఉన్న వారిలో నుంచి సభ్యులుగా తీసుకొన్నారో చెబితే మాకు సంతోషంగా ఉంటుంది. ఫైనాన్సు మినిస్టరు గారు చెబుతూ తమకు హక్కు ఉన్నదని, ఎవరూ deny చేయలేరని అంటున్నారు అయితే దానిని exercise చేసే పద్ధతి ఉన్నది. కాని ఇప్పుడు వారు చెప్పిన మోస్తరుగా బల్లగుద్ది మాకు హక్కు ఉన్నదని—exerciseచేస్తే ఇబ్బది. కనీసం డెమాక్రటిక్‌గా ఆ హక్కును exercise చేస్తే బాగుంటుంది. (నవ్వు)

Mr Speaker :—Do you mean to say the hon. members of the Assembly from the Opposition or outside the Opposition in the Assembly?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఎన్నికమిటీలలో Opposition parties లో నుంచి తీసుకొన్న సభ్యులు ఉన్నారు?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— శాసన సభ్యులుగా ఉన్నవారా? బయటఉన్న ప్రతినిధులా?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఎవరైనా సరే.

Sri P. V. G. Raju :—We have put hon. Sri Vavilala Gopalakrishnayya on the Library Committee —— a First Class Committee, Sir.

(Laughter)

Mr. Speaker:—Have any of the outsiders: people who do not belong to any party or who do not belong to the Congress patry, been nominated?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— మేము నామినేట్ చేసేటప్పుడు వారు కాంగ్రెస్ పార్టి వారా, ఇతర పార్టీవారా అన్న దృష్టితో పరిశీలించటం లేదు. ఇప్పుడున్న వారు ఏ పార్టీవారో ఎట్లా చెప్పగలము?

Mr. Speaker:—Perhaps, if all of them belong to the Congress party, it is more by accident.

(Laughter)

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఆ మాదిరి కూడ ఏమీ లేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు :— ఇదివరకు ఉన్నవారు కాంగ్రెస్ వారే. ఇప్పుడు ఉన్న వారు కాంగ్రెస్ వారే. కాని గుంపులలో మాత్రం తేడా వచ్చింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఫలానివారు పనికిరారు, ఫలానివారినివేయాలని ఎవరైనా నాన్ అఫీషియల్స్ ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ చేశారా? ఇక్కడ కూర్చున్న గవర్నమెంటుకు భువనగిరి చుట్టుపక్కల గ్రామాలలో ఎవరెవరు ఉన్నారో తెలియదు. ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్నవారి పేర్లు చెప్పటానికి ఎవరైనా నాన్ అఫీషియల్స్ ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ చేశారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ప్రభుత్వంలో ఉన్న మంత్రులుకూడా ప్రజా ప్రతినిధులే. అక్కడి పరిస్థితులు మాకు కూడ తెలుసునని చెబుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, వారు ప్రజా ప్రతినిధులు కారని నేను చెప్పటం లేదు. ఆ ప్రాంతంలో ఉన్న పరిస్థితులు వారికి నాన్ అఫీషియల్స్ ద్వారా తెలుపబడినవా? తెలుపబడితే ఆ నాన్ అఫీషియల్స్ ఎవరో చెబితే బాగుంటుంది.

Mr. Speaker:—He need not have the names of the non-officials through whom he got the information. It wo'nt be proper to disclose the names of persons.

Sri V. Visweswara Rao:—I am not asking the names of the persons, Sir. I am speaking about the organization through which they got the information.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఉనేక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని చేశామని ఇదివరకే మనవి చేశాను. ఎవరు వచ్చి రిప్రజెంటు చేశారనే విషయం ప్రస్తుతం నా వద్ద లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— శ్రీ పి వి. జి. రాజుగారు నన్ను ఒక కమిటీలో వేశామన్నారు. కాని ఈ ఎమర్జెన్సీ సమయంలో ఆ కమిటీ meet కావద్దని నోటీసు ఇచ్చారండి.

Bill for Regulating Marketing Societies.

1195—

* 2709 *Q*—*Sri P. O. Satyanarayana Raju*:—Will the hon Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal with the Government to introduce a Bill regulating Marketing Societies;

(b) if so, when it will be introduced; and

(c) what are the main features of the proposed Bill?

Sri A. Balarami Reddy:—

(a) The honourable Member is apparently referring to the Bill fo regulating Markets. The answer is in the affirmative.

(b) It cannot be definitely said at this stage when the Andhra Pradesh Agricultural Produce and Livestock Markets Hill will be Indroduced in the Assembly. Every effort is being made to bring the Bill before the Legislature as early as possible.

(b) The salient feature of the Bills are:—

(i) to bring within the hope of the legislaton all agriculturar commedities both processed and upprocessed, livestook and products of livestook;

(ii) to emspower the Market Committees to issue licences to traders in a notified area instead of the Collector, as at present;

(iii) to fix the minimum and maximum strength of a Market Committees at 12 and 16 respectively so as to accom date various interests in proper portions; and

(iv) to maintain representatives of growers of agricultural produce and owners of livestock and produce of livestock upto 50 percent of the total strength of a Market Committie with a view to give adequate representation to the concerned interests.

Recruitment of Ware Housemen.

1196—

* 2723 *Q.—Sri S. Iagjvnnadham* (*Narsanna pet*):—Will the hon. Minister for Agriculture be pleased to state:

Whether it is a fact that sixteen people were recruited to the posts of warehousemen to the State Warehousing Corporation by the State Government?

Sri A. Balarami Reddy :—Sixteen persons have been recruited as Warehousemen during this year by the Managing Director of the Andhra Pradesh State Warehousing Corporation, who is the appointing authority. Government are not the appointing authority in respect of Warehousemen of the State Warehousing Corporation

(శ్రీ) యస్. వేమయ్య:—వేర్‌హవుస్‌మెన్‌ను సెలక్ట్ చేయటానికి చాలా మందిని ఇంటర్వ్యూకు పిలిచి, వెంటనే ఇంటర్వ్యూ జరపకుండా cancel చేసిన విషయం ప్రభుత్వానికి తెలుసునా ? ఇంటర్వ్యూ ఎందుకు cancel చేయవలసి వచ్చింది ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి:—ఆ మాదిరి ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదండి. నా వద్ద ఉన్న ఇన్‌ఫర్మేషన్ ఇది-644 మంది అప్లికేషన్స్ దాఖలు చేశారు. వారిలో 478 మందికి కావలసిన క్వాలిఫికేషన్స్ ఉన్నట్లు ఎన్నిక చేయబడి వారందరిని ఇంటర్వ్యూ చేయటం జరిగింది. ఇంటర్వ్యూ చేసిన తర్వాత— 16 మందిని select చేయటం జరిగింది.

Warehouses.

1197—

* 2842 *Q.—Sri Vavilala Gopalakrishnayya* :—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the number of warehouses functioning in the State, together with the centres; and

(b) the commodities accepted in the warehouses and the conditions to keep the commodities in the warehouses and in the centres?

Sri A. Balarami Reddy :—

(a) Thirty nine Warehouses set up by the Andhra Pradesh State Warehousing Corporation and eleven Warehouses set up by the Central Warehousing Corporation are functioning in the State. The details of the centres at which they are functioning are furnished in the statement placed on the Table of the House.

(b) The following commodities are accepted for storage in the Warehouses :—

నంగా ఉన్నట్లు తెలుస్తుంది. సామర్లకోట పామ్‌గర్ సొసయిటి 1955 లో రిజిష్టరు అయింది. 1958 అక్టోబరులో ఖాదీవిలేజి ఇండస్ట్రీస్ కమిషను, బొంబాయి కేంద్రం వారి ఆమోదానికి లోబడి ఇండస్ట్రీస్ డైరెక్టరు గారు గ్రాంటుగా 6,780 రూ లు, లోనుగా 2,500 రూపాయలు శాంక్షను యిచ్చారు. బెల్లం సొసయిటిల అభివృద్ధికి loan, grant శాంక్షను చేయడం దాని ననుసరించి దరఖాస్తులు పెట్టారు. బెల్లం తయారు చేయడానికి లైసెన్సు యివ్వటమంటే జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ 1959 సెప్టెంబరులో free licences యిచ్చారు. బెల్లం సొసయిటీలకు free licences యివ్వాలని ప్రభుత్వం సెప్టెంబరు 1 వ తేదీన pass చేసిన 1766 వ నంబరు G. O. వున్నది. బెల్లంకోసం గీత గీసిన చెట్లకు fees పుచ్చుకోము. నీరాకయితే పుచ్చుకొంటామని ఆ G O. లో వుంది. దాని ననుసరించి, 1959, నవంబరులో జిల్లా ప్రొహిబిషన్ సూపరింటెండెంటు 18 free licences యివ్వడం జరిగింది. బెల్లంచేసి నట్లుగా జిల్లా పామ్‌గర్ ఇన్‌స్పెక్టరు, కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టరు అంతా యిపివున్నా, బెల్లం తయారు చేసినట్లు లెక్కలుండి audit జరిగినప్పటికీకూడ ఏమి బెల్లం చేశారో మాకు తెలియదు, free licences యిచ్చివరకు యిస్తేయిచ్చాము, యిప్పుడు యిష్టంలేకాబట్టి. 1170 రూపాలు కట్టుతారా లేదా అని నోటీసులిచ్చారు. ఇటువంటి సంఘటన ఎందుకు జరగవలసివచ్చిందో ఆర్థికమంత్రిగారుగాని, ముఖ్యమంత్రిగారుగాని, పరిశీలించాలి. ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ కమీషను శాంక్షను చేయడం జరిగింది. బెల్లం తయారు చేసినట్లు ఆడిట్ రిపోర్టులున్నాయి. అయినా కూడా, 1170 రూపాలు కట్టి తీరాలని నోటీసు యివ్వడం, Recovery Act క్రింద కలెక్టరుగారు సొసైటీ డైరెక్టర్ల ఆస్తులకు attachment కు నోటీసు యివ్వడం శోచనీయం. అక్టోబరు 2 వ తేదీన వారు స్వయంగా వచ్చి ఎక్సైజు మంత్రిగారికి మహజరు దాఖలు చేసుతున్నారు. కలెక్టరుకు అపీలు పెట్టుకున్నారు. అయినా దానికి అతీగతీ లేదు. ఇందులో ఎంతవరకు నిజంవున్నదో విచారించి attachment ఆపించాలని కోరుతున్నాను. అప్టిరిటీ మెజర్స్ చాల విచిత్రంగా వుంటున్నాయి. దుడ్డా అవుతోందని అందరూ ఒప్పుకొంటున్నారు, తగ్గించడానికి మార్గాలు ఆలోచించడానికి కమీషనులు, కమిటీలు చేస్తున్నారు. అయితే, ఎంతవరకు తగ్గిందో తెలియదు. పంచాయతీ సమితులలోని మేజేర్లను జిల్లా పరిషత్తు డిప్యూటీ సెక్రిటరీలను తీసేస్తే తగ్గిపోతుందంటున్నారు పంచాయతీ

సమితులలో extension officers ఎంతవరకు extensive cultivation మున్నగునవి చేస్తున్నారో విచారణ లేదు. అందువల్ల న్యాయంగా జరుగుతున్నట్లే ప్రభుత్వం భావించవచ్చునుకోవాలి. వీరందరి T. A. లు. జీతభత్యాలు సక్రమమేనని, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు సక్రమంగా నిర్వహింపబడడానికి అత్యవసరమైన మేనేజరు డిప్యూటీ సెక్రటరీలు మాత్రం అవసరమని భావించి రద్దుచేయడం జరుగుతోంది. కొండనాలుకకు మందు వేయబోతే వున్న నాలుక ఊడిపోయిన సామెతలా యీ ఆస్టిరిటీ మేజర్స్ వుంటున్నాయని తమ దృష్టికి తెస్తున్నాను. పంచాయతీ సమితులలో B D. O. touring officer, జిల్లా పరిషత్తు సెక్రటరీ టూరింగ్ ఆఫీసరు. వీరిద్దరూ ఆఫీసులలో లేనప్పుడు మేనేజరు డిప్యూటీ సెక్రటరీలు కూడా లేకపోతే మరి ఆ ఆఫీసులు గుమాస్తాలకు వదలివేయబడి అరాచకానికి దారితీస్తుందని మనవి చేస్తున్నాను. G. O. issue చేశారు గాని, పునరాలోచనచేసి తగుచర్య తీసుకోవాలి Extension Officers ముఖ్య సేవికలు, వెల్ఫేర్ ఆఫీసర్లు మున్నగువారిని చతుర్థ పంచవర్ష ప్రణాళికలో కావలసిన దానికి కూడా వేశారు. అవి తగ్గించినా ఫరవాలేదు. అంతేగాని, మేనేజర్లను డిప్యూటీ సెక్రటరీలను తగ్గిస్తే అరాచకానికి దారితీస్తుంది కాబట్టి తిరిగి ఆలోచించాలి.

Emergency లో National War Fund వసూలు చేస్తున్నారు, దళాధిపతులకు ట్రయింగు యిస్తున్నారు. ఎంతమందికి కర్రసాము వచ్చునో, ఎంతమందికి కత్తిసాము వచ్చునో తెలియదుగాని లక్షల కొలదీ డబ్బు ఖర్చు అయింది. ఇందులో దుబారా వుంది. దేశాన్ని పటిష్టం చేయడానికి యీ కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం చేశాయని చెప్పడానికి కనబడదు. National War Fund-ఇవ్వకపోతే గాని వల్లకాదు, కవడ్దార్. నా మిత్రులు వున్నయ్యగారు లచ్చన్నగారు ఉదిబలవంతం అని చెబుతారేమోగాని, నేనుమాత్రం అంగీకరించను అన్నారు. వారేకాదు, కాంగ్రెసులో వున్నవారెవ్వరూ బహిరంగంగా అంగీకరించలేరు, ఇంటికి వెళ్లి బాధపడడం, ఏడ్చుకోడం తప్పదు. ఇది మంత్రులతో సహా న్యాయంగానే వుంది అంటారు, ఇంటి దగ్గర యిది ఘోర అన్యాయం అనుకుంటారు. హృదయంమీద చేయివేసుకుంటే వారికే బుజువవుతుంది. Defence fund విషయంలో target allotments లో కూడా మన ప్రభుత్వం discrimination చూపించింది. నెల్లూరు జిల్లాకు 30 లక్షలు, శ్రీకాకుళం జిల్లాకు గనులు, తృత్తులు వున్నాయని, ఇం పైదారుల కాలంనుంచీ కోట్ల కొలది రక్షాలు,

కెంపులు వచ్చాయనీ 70 లక్షలు నిర్ణయించారు. ఇందులో ఎంత సామ్యవాద సమానత్వం యిమిడి వున్నదో పరిశీలించాలి. నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా తహసీల్దారుగారు గ్రామాధికార్లకు ఒక సర్కులరు జారీ చేసారు.

సర్కులర్ R. C. No. E. 1-381/63 తాలూకా ఆఫీసు, కోవూరు dated 24—1—63. ఒక గ్రామాధికారికి వచ్చిన సర్కులరు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారి ద్వారా నాకు వచ్చింది. "50 మంది గ్రామాధికారులు జాతీయ రక్షణ నిధికి గాను మీ గ్రామం రైతుల వద్ద నుంచి ఈ క్రింది వివరించిన విధముగా వసూలు చేయవలెను. మాగాణి తీరువజాస్తి భూములకు ఎకరానికి 10 రూపాయలు" ఇదంతా voluntary మీ కందరికి యిష్టమని మేము నిర్ణయిస్తున్నామని చెప్పారు. "మెట్ట భూమి" కి రూపాయి. రెండవ కారు పర్మిషను యిచ్చిన భూములకు 20 రూపాయలు" అంటే సెకెండ్ క్లాస్ కి మీకు వాటరు యిస్తాం మాకు 20 రూపాయలు లంచం యివ్వండి అని చెప్పడమనే అర్థం ఉందో లేదో తమరే పరిశీలించాలి. నేను చెప్పలేను. "వాణిజ్య పైరులకు చౌకు చెట్లు మినహా ఎకరం ఒక్కంటికి 15 రూపాయలు" ఆ విధముగా నిర్ణయించి స్పష్టంగా వ్రాశారు. "రైతులకు సదరు మొత్తాలకు గ్రామాధికార్లు రసీదులు యివ్వ కూడదు" అని స్పష్టంగా వ్రాసి ఉన్నారు. దాని గురించి సర్కులరు జారీచేశారు. దానిలో ఫారం ఎలాతయారు చేయాలి. గ్రామాధికారులనే విషయాలు తెలియ జేశారు. తహసీల్దారు పొరపాటు చేశారంటారేమో కలెక్టరు గారు ఇచ్చిన యింగ్లీషు సర్కులరులు కూడా ఉంది. వ్యవధి చాలదు గాని చదివి వినిపిస్తాను. ఇది శ్రీ ఎం. వి. రాజగోపాల్, ఐ. ఎ. ఎస్. డిస్ట్రిక్ కలెక్టర్, నెల్లూర్ వారు వ్రాసిన లెటర్. శ్రీ రామచంద్రారెడ్డి గారు " ఏమిటి ఈ అన్యాయం " ఈ విధ ముగా జబర్దస్తీ గా వసూలు చేస్తున్నారు. ఇది మీరు నిర్ణయించినదా, గవర్న మెంటునిర్ణయించినదా" అని ఉత్తరం వ్రాశారు. వారు 2—2—63 తేదీన ఉత్తరం వ్రాస్తే వారు జవాబు 4—2—63 తేదీన వ్రాశారు. స్పష్టముగా చెబుతున్నారు. కలెక్టరు సర్కులరులు కూడా endorse చేసి జవాబు వ్రాశారు. కలెక్టరు సర్కులరులు నంబరు I. C. A. 11832/63 dated 15—1—63

"Contributions from the ryots may be raised on the following qasis."

Wet land :—From rupees 3 to 10 ;

Dry land :—Fro Rs. 1 to 5;

"Form the implementation of the above scheme, at village level each revenue village may be taken as a unit. The village Karnam has to prepare the *asamiwari* list of persons owning the lands in the village, to the nearest acre."

ఇందాక తెలుగులో మనవి చేసిన రేట్లు ఒంగ్లీషు సర్క్యులరులో ఉన్నవే అయితే ఇందులో ఒక విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. గ్రామాధికార్లు జాబితాలు తయారు చేయడం మొదలుకొని యావత్తు విషయాలు ప్రభుత్వం వారి ఆదేశం క్రింద కలెక్టర్లు నిర్ణయించి చేసిన పనులు కావని చెప్పానికి ఆస్కారం లేదు. కలెక్టరు సర్క్యులరులో మూడవ పేజి పదవ పేరాలో యీ విధముగా ఉంది.

"Recalcitrant ryots who do not pay contributions at the request of the village officers should be tackled by the supervising officers during their visit and if they are not amenable, they would be told firmly that they failed the Government in the hour of the need. Where ryots do not respond adequately even after the persuasion of Tahsildar, such cases may be tackled by the R. D. O. In villages where there are presidents of Panchayat Samithis, their help also should be taken in securing good contributions. If the R. D. O fails in his attempts, he may furnish the names of such ryots to the Collector wtih full address."

ఇది ఎందుకో? వారిని అభినందించడానికో పలకరించడానికో ఆర్థంకాదు ఏమి నిర్బంధము లేదు. వారంతట వారే ముందు తెచ్చి పారేస్తున్నారని చెబుతున్నారు దేశరక్షణనిధికి డబ్బు వసూలు చేయకూడదని కాము. దేశరక్షణ కోసం ప్రజలను ఉత్తేజ పరచి వసూలు చేయాలి. ధనవంతులు గాని, శాసన సభ్యులు కాని, మంత్రులు కాని బంగారాలు విరాళాలు ఎంతవరకు యిచ్చారో వీరివారి దగ్గర నుంచి బలవంతంగా ఎంత వసూలు చేశారో ఒక కమిటీని నియమించి దీనిలో యదార్థమున్నదో లేదో పరిశీలించినట్లయితే యిది బుజువు చేయలేకపోతే తమరు వేసిన శిక్షకు బద్ధుడను. జబర్దస్తీగా యిస్తావా చస్తావా అన్నట్లు బంగోలులో ఒక వ్యక్తిని తెల్లవారి లేచిపై నిధికని ప్రభుత్వం చందా యివ్వనందుకు సబ్ జైలులో పడేసిన సందర్భాలున్నాయి. (శ్రీ బ్రహ్మా

నందరెడ్డిగారికే తెలుసును. అనేక సంఘటనలున్నాయి. దేశ రక్షణనిధి యావన్మంది ప్రజలకు సంబంధించిన విషయం.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— నాకు తెలుసునంటున్నారు. పేరుచెబితే ఇన్‌క్వయిరీ చేయిస్తాను.

(శ్రీ జి. లచ్చన్న :— 24 గంటలు టైము యిస్తే చెబుతాను. ఆ కాగితం మిస్సయినది.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సాయంత్రంలోపు చెప్పండి.

(శ్రీ జి. లచ్చన్న :— ఆ కారణంవల్ల కాదు, మరొక కారణంవల్ల జైలులో వేశామని రికార్డులో ఉంటే చెప్పలేను.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— దొంగల్ని జైలులో పెడితే ఆ కారణంవల్లనే అంటే కూడా సబబు కాదు. శాసన సభలో బాధ్యత గలిగిన వ్యక్తం త్ర పార్టీ లీడరుగారు జాతీయ రక్షణనిధికి డబ్బు యివ్వనుంటే జైలులో వేశారని చెబుతున్నారు కనుక పేరు చెబితే కనుక్కుందాం.

(శ్రీ జి. లచ్చన్న :— తప్పకుండా చెబుతాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వెరిఫై చేసుకొని చెప్పండి, 24 గంటల్లో.

(శ్రీ జి. లచ్చన్న :— చెబుతాను. Coercive methods గురించి మనవి చేశాను. పోలేరు రైతులు ఒక ఉత్తరం ఇచ్చారు. ఎక్కువ టైము లేదు కనుక ఆ విషయం వదలి వేస్తాను Economy and austerity గురించి చెబుతారు. కాని ఒక తీవ్రమైన వదంతి ప్రబలంగా ఉన్నది. ఆకాశరామన్న ఉత్తరాలు మాకు వస్తున్నవి. ఫైనాన్సు డిపార్టుమెంటు పెరుగుతూనే ఉన్నది, ఎందుకో కారణం తెలియదు. సంతకంలేని కాగితం నా దగ్గరున్నది ఇవ్వమంటే యిస్తాను. Typed matter మూడు పేజీలది ఉన్నది. ఇస్తున్నాను.

(The hon. Member personally handed over a paper to Hon. the Finance Minister).

ఇక ప్లాను achievements గురించి ఏమి చెప్పారో తెలియదు కాని Ever growing taxes ప్లానులో మొట్ట మొదటి achievement, 300 కోట్లవరకు ఆప్పులు పెరిగాయి. Land Revenue additional assessment చట్టం చేశాము. వసూళ్ళ విధానం గురించి చెప్పదలచుకున్నాను. డిమాండు నోటీసు అడిగితే "కడతావా లేదా, ఇప్పు చేస్తాం" అంటున్నారు. ఇది ప్రజా స్వామ్యమా, పంచవర్ష ప్రణాళికా, చంద్ర మండల ప్రయాణమా: దీనిలో సబబు ఏముంది? డిమాండు నోటిసు లేనిదే ఇప్పు చేస్తామని వెళ్ళి ఏ అధికారినయిన మాయింటిలో ఎందుకు ప్రవేశించారని ఎదరు తిరిగితే ఎవరు రక్షిస్తారు, డిమాండునోటీసుయిచ్చి వసూలుచేయాలి. డిమాండు నోటీసుయివ్వనిదే ఎంత పెరిగినదో లెక్క తెలియదు. ముందు డబ్బుకట్టండి, బాకీఉంటే తరువాత చూసుకుందాం అంటున్నారు. ఈ విధముగా ఘోరం జరుగుతున్నది దేశంలో. రివరుడిస్ప్యూట్ ప్లాను ప్రకారం నడుస్తోంది. అది ప్లానులో ఒక భాగం అయినట్లుంది. ఎప్పటికి తేలుతుందో రావణాసురిడి కాష్టంలా ఉన్నది. మరొక కొన్ని రెన్సు పెడతామంటున్నారు. 1951 వ సంవత్సరపు అగ్రిమెంటు ఏమయి పోయింది ? ఇవి ఎలక్ట్రికల్సు మార్పు చేయలేదని చెప్పారు. మార్పు చేస్తున్నారు, మార్పు చేస్తున్నారు. ఏమి ప్రభుత్వం ఇండస్ట్రీస్ మినిష్టరును పట్టండి అంటే అప్పుడు ఏమీచేయలేదని అన్నారు. అంతవరకు ఏమీ అనలేదు. దేశంలో యింత ఆందోళన ఎందుకు లేవదీయాలి ? ఇదంతా ప్లాను ప్రకారం జరుగుచున్నదని చెప్పడానికి ఏమి అభ్యంతరం ? ఇక పవరు డెవలప్‌మెంటు చూద్దాం. మూడవ పంచవర్ష ప్రణాళికతో పంచాయితీ బోర్డులో బల్బులు తీసివేయమనే స్థితి వచ్చింది. పంచాయతీ బోర్డు బల్బు ఊడపీకడానికి మూడవ ప్లానులో ప్రోగ్రెసు వచ్చింది. ఇక మంచినీటి కరువు చూడండి. రాజమండ్రి ఆంధ్ర దేశంలో సనాతన పట్టణం. దక్షిణాదిలో బ్రహ్మాండమైన నది గోదావరి ఒడ్డున ఉన్న రాజమండ్రిలో మంచినీటి కరువు అని వారంరోజుల క్రితం కాకినాయంత అతకాలతో పేపరులో చదివాం.

ఇది శివ ప్రణాళిక progress. కె. జి. హాస్పిటల్‌లో మంచినీళ్ళు లేవు ఆంధ్ర పరిదేశ్‌లోని ప్రధాన మయిన హాస్పిటల్ అది. రాజమండ్రిలోను, కె. జి. హాస్పిటల్‌లోను మంచినీరు దొరకని గతిఉండే గామాల సంగతి వేరే చెప్పనక్కర లేదు. మందులులేని హాస్పిటల్సు, డాక్టర్సులేని Primary Health Centres శాసన సభలో లెక్కలు యిస్తున్నారు. ఇది plan యొక్క progress. Edu-

catlonal institiutons లో seat ఇస్తామనిచెప్పి డబ్బుకట్టించుకొనడము, తరువాత ప్పుడు వీలులేదని జవాబులు వ్రాయడము జరుగుతుంది. ఇక nationali. sation of Motor transport లో ఎంత లాభము వచ్చినదో చెప్పరు కనుక economic experts తో ఒక కమిటిని వేయండి. లోకనాధన్ గారి వంటి పెద్ద మనుష్యుల స్థాయిలో ఒక కమిటిని వేయండి. దీనివల్ల ఎంతవడ్డీ ఇవ్వవలసి వచ్చింది ఎంత పెట్టుబడి పెట్టారు. కొత్త బస్సులు ఎన్ని కొన్నారు. ఎన్ని నడుస్తున్నవి. ఎన్ని చెడిపోయినవి అనే లెక్కలు పరిశీలింపచేసి ఇవ్వండని కోరుతున్నాను. ఇక admintstration లో వున్న వ్యవహారాలు రాయలసీమలోని కాపులను, సెట్టి బలిజీలను ఈ మధ్య కొత్తగా backward classes లో చేర్చారు. సంఖ్యను పెంచుతున్నారు కాని దానికి తగిన అవకాశము ఇవ్వడములేదు. కొత్తగా 55% అచ్చాము అని prominent గా పత్రికలలో పడినది. ఇది చదువుకొని కొత్తది ఇనుకొంటున్నారు, కాని పాత గవర్న మెంటు చేసినదే. 38% backward classes కు 17% Scheduled Castes కు, Scheduled Tribes కి ఇచ్చిన దానినే కొత్త లెక్కలుగా చూపించారు. Scheduled tribes వారికి 3% విడ దీశాము అని చెప్పడము కొత్త గాని మొత్తము సంఖ్య పెరగలేదు. సున్నకి సున్న హల్లికి హళ్ళి. ఏమీలేదు. Corcessions to backward class nsen 1961-62 రు. 86, 17, 359/- లు. 1962-63 లో 34,31,409 అని మొదట చూపించారు Recised estimate కూడా అంతే ఇప్పుడు మీ వ ప్రణాళిక రెండవ సంవత్సరములో పడుతున్నాము. Northern circaes లోని కాపులు లేక తెలగాలు backward classes అని declare చేశారు. మన అదృష్టానికో దురదృష్టానికో గాని నెల్లూరుజిల్లాలోని రెడ్లుఅందరు కాపులని registerచేసుకుంటారు.పూర్వము నుంచి వస్తున్నఆచారము ఈరోజున వీరు పెట్టారు అని చెప్పడములేదు. Birth revister లో గాని, documents లోగా కాపు అని వ్రాసుకుంటారు. వారికి కూడా backward classes కి కేటాయించిన seats, scholorships ఉద్యోగాలు పొందుతున్నారు. Backward Classes కి సంజీవయ్య బహు మానము ఇచ్చాడనుకొంటే సంజీవరెడ్డి గారి గవర్న మెంటు ఎవరెవరు, ఎక్క-డెక్కడ backward classes వారు promotion అయివున్నారో తనిఖీ చేయండని special duties పెటారు, మొత్తము అందరిని వూడబెరుకుతున్నారు. ఈ విధముగా వీరియందు చూపిస్తున్న progress కాపులను అందరిని చేర్చారు

సంతోషమే. కాని priorty list పెట్టండి అలా పెట్టి రెడ్లను, కమ్మవారిని కూడ చేర్చండి. ఒక్క బ్రాహ్మణులను మాత్రమే అంటరాని వారుగా వదలివేశాము ఇది వరకు ఇక ముందు కూడ వదలి వేద్దాము. అభ్యంతరంలేదు. రాజులను కూడ చేర్చాలని తునిరాజా గారు అంటారు వారికి కూడ ఓటు ఇస్తాను. అందరినీ చేర్చినా ఫరవాలేదు. కాని priority list ను పెట్టండని కోరుతున్నాను. Backward classes అని అనడం తప్పుఅని ఉపన్యాసాలు చేస్తున్నారు. Constitnition పుస్తకమును చింపిపారవేయమంటే పారెయ్యరు అక్కడ table మీద వుంచుతారు. చంద్రమండలములోకి వెళ్లిన తరువాత మానివేస్తే మానివేస్తాము కాని ఇక్కడ బ్రతికిఉన్నంత కాలము, backward class వున్నంతకాలము మానివేయమంటే ఎట్లా సాధ్యమవుతుంది కాబట్టి priorty list ను పెట్టండని వినయపూర్వకముగా కోరుతున్నాను. రెడ్లు calling as kapus వారికి వున్న facility వుండడానికి వీలులేదు అనే clarification ఇవ్వకపోతే ఇది ఎందుకు ఉంచుతున్నారో మాకు తెలియదు. ఈ విషయాన్ని పరిశీలించవలసినదిగా కోరుతూ గంటకొట్టకముందే శెలవు తీసుకొంటున్నాను.

Sri P. Narasa Reddy: (*Nirmal*):—Mr. Speaker, Sir, I support the proposals presented by the Hon. Minister for Finance. A few months ago, the House is aware, that due to the unprovoked aggression of our neighbouring country, we were all in a fix whether we could continue our plans or whether we have to divert all our funds to the war effort to face the aggressors and prune the entire Plan and prepare only for defence. The Planning Commission at the Centre and the national leaders and also our State Government have come to the conclusion that the Plan should not be pruned. They said that that would amount to falling just a prey to the aggression of such a ruthless enemy. In that context the Planning Commission as well as our National leaders have come to the conclusion that it is most necessary that apart from the defence effort, agricultural production and industrial development should be given greater importance. In this context it would be seen that so far as Andhra Pradesh is concerned we are terribly lacking in the industrial developmental activities. We have been branded as only a State where agriculture is more predominent and it is called the granary

of the south, but unfortunately as far as industries are concerned, in spite of all our reserves, it cannot be denied that the Planning Commission or the Centre has not been a abi chary in giving industrial impetus to our State. Apart from this, the common plea is that for industrialisation, the common back-ground has not been improved and that it does not exist in Andhra Pradesh. Hence the Centre or the Planning Commission is unable to advance any assistance whatever or encourage persons in the private sector to put up industries in the State. Even if a latitude is given that industrialisation has not been possible even under agricultural development, I feel personally that the Centre has not been extending the help that it should. To quote an instance, so far as Andhra Pradesh is concerned, the River Water dispute has been the burning topic now-a-days. The main hit is over Pochampad and Srisailam projects. So far as these projects are concerned, we have been given the assurance that in spite of the adverse attitude of the Gulhati commission, the Central Government may sanction us the Pochampad or Srisailam schemes. In order that agricultural production and development may be made in our State it is most imperative and necessary that Pochampad and Srisailam projects should be given the top priority and they should be sanctioned forthwith. So far as this dispute is concerned, it is an admitted fact that under the previous 1951 agreement our State was to be given these two projects, but as in ordinary cases where a person gets a decree and tries to execute the same, many obstacles are put to realise the fruits of the decree, so also in spite of the fact that a strong case was made in 1951 by our State Government, big States like Bombay and Mysore are proving to be stumbling-blocks to our progress. So far as the water dispute is concerned, it is not a regional problem but it is a national problem. Under the leadership of our dynamic leader we have to view this point with a national outlook only. We are prepared to concede some minor points if Pochampad and Srisailam projects are sanctioned. The House is aware that so far as Srisailam project is concerned, unless it is sanctioned, we do not get adequate electricity. Apart from the assistance to agricultural production, industrial development is not

also possible. So far as Pochampad project is concerned, it is so vital that unless the Pochampad project is given there will not be enough scope for development, so far as Telangana is concerned. Andhra Pradesh has two regions which require special attention, Telangana and Rayalaseema. So far as Telangana is concerned, I would submit to the House through you that Telangana development should be one of the important factor so far as the State is concerned. If I say that Telangana should be given some importance, I do not mean that I want to perpetuate regionalism or that this area is a privileged area or that special importance should be given. This area unfortunately has been under a regime which was aristocratic and where rural development was shelved and no greater importance given to rural areas in any sector unlike Andhra area where enlightoned development problems have been taken up. Apart from this fact, the area itself is backward in industries as well as in agriculture. So far as the financial implications of this area are concerned, I would invite the attention o the House to the manner in which the revenue surpluses have been utilised so far as Telangana is concerned. At the end of the Second Plan, so far as the Telangana area is concerned, our revenue accounts show a surplus of about 25.9 crores and under capital deficit there was 15 crores. So we have a surplus of 10 or 11 crores so far as Telangana is concerned. By the end of the Second Plan, there was a deficit of 4.55 crores in the Andhra area. Previously at the instance of the Telangana Regional Committee and Sub-Committee on Development, the then Chief Minister and the Finance Minister and the concerned officials have assured the committees that such leeway may not be maintained in further developmental activities and so far as these surpluses are concerned, they would be utilised for the development of the Telangana area. Unfortunately, if the accounts for the former years are perused, I do not think any comparable progress seems to have been made. So far as 1961-62 is concerned, the revenue receipts for Andhra area is 51.17 crores and the expenditure has been 60.24 crores. There has been a deficit of 9 crores in 1961-62 in the Andhra area and a surplus of 4.2 crores in Telangana area. Likewise in 1962-63 there has been a surplus of 7.35 crores in Telangana in our revenue account and 3.93

crores deficit in Andhra area. In the present budget if the budget estimates are perused, the deficit for Andhra area under the revenue account would be 4.31 crores and for Telangana area, the surplus would be 4.41 crores. So putting these amounts together, for the Third Plan, it would be seen that about 12.97 crores are in surplus so far as Telangana is concerned under revenue account and for Andhra area a deficit of 17.31 crores. It could be seen that there are surpluses left over to the tune of about 12.9 crores in the three years and about 17.31 crores deficit in the Third Plan in the Andhra area. It is natural to suppose that these amounts which are credited from the Telangana area are not fruitfully utilised for this area. If 12.9 crores are left over for 3 years, I would invite your attention to the fact that these amounts are utilised to such areas which are economically developed. I would submit that if there had been greater development activities in Telangana area, these surplus amounts could have been fruitfully utilised for works such as minor irrigation schemes and Pochampad project. Time and again representations have been made regarding the improvement of municipalities existing in Telangana area. The Government said that if water-works or drainage systems are to be maintained, an additional expenditure of 3½ crores is necessary and when the question of having an administration on the Andhra pattern was brought to the notice of the Government, the Government told the representatives that if staff pattern has to be brought in Telangana like that of Andhra, an additional finance of one crore is necessary. So far as developmental activities are concerned, time and again through representations, it was impressed on the Government that for development in any of these spheres, Telangana finances are necessary. If the figures that I have just quoted are borne in mind, these finances can be utilised for Telangana. As I submitted earlier, this regional imbalance should not be perpetuated indefinitely. It is most necessary that these surpluses should be well utilised for development of Telangana itself. The House is aware that in this area, prohibition does not exist and people in this area are drinking even in spite of ill-health,

poverty and disease. If these surpluses are not utilised for their benefit, I would submit that the people in this area may well feel that the legitimate developmental activities have not been made so far as Telangana is concerned. In this budget, after pruning an amount of 15 crores has to be spent for Pochampad project. In the Third Plan, it has been suggested that about 5 crores is spent up till now. The expenditure that has been made so far is far from encouraging. In 1962-63 an amount of about 86 lakhs have been spent. In view of the assurance given by the Union Minister for Irrigation & Power that Pochampad project would come soon, I request that greater assistance should be given to Pochampad project. Coming to my constituency, I would invite the attention of the Government for two schemes i.e., Swarna project and Vaikuntapur project. The former was sanctioned in 1959 and under that there will be an ayacut of 11,000 acres. Hardly about 3 lakhs have been spent up till now and about 45 lakhs have to be spent. About 11,000 acres would come under irrigation and this is more or less catering to the needs of the backward area where agricultural development is most essential and necessary. Apart from this, the small project known as Vaikuntapur project is also an important scheme which can come under minor irrigation schemes.

If an amount of Rs. 3 or 4 lakhs is spent, an area of about 1,100 acres could be brought under cultivation. The Central Government has been pleased to give an amount of Rs. 5 to 6 crores under minor irrigation works. So, some of that amount allotted for minor irrigation works may be diverted to works in Adilabad district. I would therefore suggest that a regular survey of the district may be carried out by a separate Assistant Engineer and greater attention may be paid to minor irrigation schemes and the funds provided may be fully utilised for the purpose.

Lastly, Sir, Hon. Members of the opposition haveb een harping on one point, that some of the Congress Members had given in writing

to their leader that prohibition should be scrapped in Andhra Pradesh and that it should be suspended, and thus they would be contravening the principles laid down by the Congress Manifesto. Sir, when the country was facing an emergency and all of us, like others, were trying to find resources not only to find money for the defence activities but also for the plan work, at such weaker moments it was thought that if prohibition is scrapped the coffers of the State would be filled and we would be able to augment finances not only for defence activities but also for developmental activities. As far as prohibition itself is concerned, it is not a local problem or even a State problem, it is an All-India problem too. So, when some of us had suggested the scrapping of prohibition, that does not mean that rightaway the Government should be pressed or should be cowed down to scrap away prohibition. As I have earlier said, prohibiton is an all-India problem. As far as the southern States are concerned, as the hon. Chief Minister has reiterated time and again, they are going to have a conference of the Southern States to reach a policy decision. If such a policy decision is taken, it should be taken on a country-wide basis rather than on a regional basis. Getting money cannot be a sound financial policy, as our Finance Minister visitisg our district has said. Getting money is not the only criterion. Ours is a welfare State and we will have to stick up to our principles.

Sri Tenneti Viswanatham: On a point of information, Sir. I did not like to disturb my friend when he was speaking. Referring to the 1951 agreement on the utilization of Krishna and Godavari waters, he said that in spite of the fact that our case is very strong, we are prepared to concede some points'. May I know on what points the Congress Party is willing to concede?

Mr. Deputy Speaker: He has made the observations and the hon. Minister will take them into consideration.

Sri Tenneti Viswanatham: He said, "We are prepared.....

General Discussion on the Annual Financial Statement (Budget) for the year 1963-64

Sri P. Narsa Reddy: I never said 'we are prepared to concede any point'. I said that on the basis of the 1951 agreement we have got a strong case. These two projects, Pochampad and Sreesailam, are very important, and if they are given 'we do not mind conceding some points, whatever they might be so far as Bombay and Madras are concerned'. That is not any policy matter or the view of the Congress party. It is my own view.

శ్రీపూల సుబ్బయ్య (ఎఱ్ఱగొండ):-అధ్యక్షా, In a growing economy, balanced budget is a rarity. కాని ఇప్పుడు, మన రాష్ట్ర బడ్జెటును తీసుకొంటే, మన రాష్ట్ర రెవిన్యూ 118 కోట్ల. 35 లక్షల, 20 వేలు. ఖర్చు 118 కోట్లు, 35 లక్షలు, 20 వేలు అంటే, 10 లక్షలు మాత్రము మిగులు చూపించారు. అంటే బడ్జెటులో ఖర్చు ఎక్కువ చూపించడం అనేటటువంటిది development activities ఎక్కువగా ఉన్నప్పుడు జరిగేటటువంటి విషయము. ఖర్చు ఎక్కువగా చూపించినప్పుడు రాష్ట్రములో ఉండేటటువంటి ప్రజలకు ఆమేరకు ఎక్కువగా relief ఇస్తున్నాము అని చెప్పవలసి యుంటుంది. ఈ బడ్జెటు development activity అని చెప్పుతూనే, ప్రజలకు ఇచ్చే relief కుంచించబడిందనే, విషయం మనకు బోధపడుతున్నది. పైగా మనం planned economy లో ఉన్నాము. Industriesను పెంపొందించుకోవాలి, electricity ఎక్కువగా ఉత్పత్తిచేసుకోవాలి, తరువాత వ్యవసాయరంగంలో ఎక్కువగా అభివృద్ధి చేసుకోవాలి అని చెప్పుతూనే, మనము wrong budget చేస్తూ ఉన్నాము అని నా అభిప్రాయము. ఎందుకంటే, 1962-63 లో 7 కోట్ల 15 లక్షలు తరుగుతో ప్రారంభించి, 62-63 revised estimates వచ్చే టప్పటికి 41 లక్షలు మిగులు చూపిస్తున్నాము అన్నమాట. అదే విధంగా 63-64 లో 18 లక్షలు తరుగుదల చూపించి మరల సంవత్సరాంతమున revenue side 10 లక్షలు మిగులు చూపిస్తున్నాము అదే విధంగా capital side మనము 8 కోట్లు, 78 లక్షలు తరుగుదల చూపిస్తున్నాము. అంటే ఆర్థిక మంత్రిగారు ఈ సంవత్సరంలో ఏదో విధంగా తరువాత కూడికలు, తీసివేతలు చేసి 10 లక్షలు చూపించిన మాత్రానా ఇది మనకు సరి అయినటువంటి balanced budget అని చెప్పడానికి వీలులేదు. రాష్ట్ర పరిపాలన, రాష్ట్ర ప్రజల క్షేమాన్ని ఇది ముందుకు తీసుక వెళ్ళే పద్ధతిగా లేదని నేను విమర్శిస్తున్నాను. రెండవది మన రాష్ట్రములో

ఆర్థిక పరిస్థితులు బాగానే ఉన్నాయి అని చెప్పుతూనే ఉన్నారు. ఇది చాల ఆలోచించదగిన విషయము ఎందుకంటే, మన రాష్ట్రము వ్యవసాయక రాష్ట్రము. పంటల పరిస్థితి పోయిన సంవత్సరం కంటె ఇంకా తరుగుగా ఉన్నది. రైతు పండించేటటువంటి పంటకు ముఖ్యంగా paddy పైన ధర తగ్గిపోయింది సరికదా అసలు పారిశ్రామిక వస్తువుల పైన అంటే, ఇనుము, ఎరువులు, గుడ్డలు వగైరా వాటిధరలు, consumer's index ప్రకారంగా 2.1 per cent rise అయింది. అంటే రైతు అమ్మడమేమో అడవి, కొనడమేమో కోరివి అన్నట్లుగా ఉన్నదన్నమాట. అసలు పండించిన పంటకు ముతక variety అయితేనేమి fine variety అయితేనేమి దాదాపుగా 6, 7 రూపాయలు difference ఉన్నది పోయిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి అని మనకు తేలుతున్నదన్నమాట. పోయిన సంవత్సరం ఇదే timeలో 33 రూపాయలు ధర ఉన్నటువంటిది. ఇప్పుడు 26, 27 రూపాయలు ఉన్నదంటే దాదాపు 6, 7 రూపాయలు వ్యత్యాసం ఉన్నది. అంతేకాదు. అసలు మనం ఆర్థిక విధానము కూడా చూడాలి. ఈ సంవత్సరం ఉత్పత్తి పడిపోయింది. కనుక ధరలు పెరగాలి కాని పెరగలేదు. పడిపోయినాయి. ఆర్థిక విధానంలో ఉండేటటువంటి లోపాలను చెప్పుతున్నానన్నమాట అదే విధంగా 60-61. 61-62 ఉత్పత్తి తీసుకొంటే, అది అంత మేలు అయిన సంవత్సరంకాదు. 1960—61 మనకు చాల మెరుగైనటువంటి సంవత్సరం. 60-61 లో 5 percent భూమిని అదనముగా సాగులోనికి తీసుకొనివస్తే 3 percent ఎక్కువగా పంటపండింది. ధరలు 175 points. 176 points వరకు పెరిగిపోయినవి. పంటలు ఎక్కువగా అయినప్పుడు. points ఎక్కువ పెరిగిపోయినాయి. పంట తక్కువ అయినప్పుడు ఈ రేటు తగ్గిపోతున్నది. దీనికి కారణం Bank rate పెంచింపు అనేది మన అందరికి తెలిసినదే. Bank rate 4 percent నుంచి 4½ percent వరకు పెంచే సరికి deflationary conditions set up కాక పోయినప్పటికీ, money market లో ఉన్న డబ్బు circulation తగ్గి పోయింది. అందువల్ల ధరలు పడిపోయినాయని చెపుతే, అలాగయితే అదివాస్తవమే అయితే ఇతర పారిశ్రామిక వస్తువుల పైన కూడా ధరలు పడిపోవాలి కదా ; agricultural commodities తో సహా, కాని అలా జరగలేదు. దీనికి కారణం ధరలు నిర్ణయించేది ప్రభుత్వము చేతిలోలేకుండా, ఆశక్తి మిల్లర్స్ చేతిలో, bankers చేతిలోను

ఉండడమే. ఇది రైతాంగానికి చాల పెద్ద దెబ్బ. కాబట్టి ప్రభుత్వమే ధరలు నిర్ణయించేటటువంటి పరిస్థితి తన చేతిలో పెట్టుకోవాలి. ఆవిధంగా పెట్టుకోవాలంటే, ఒక్క ప్రభుత్వంచేతనే అవుతుందా, కాదు. ఇంకా Planning Commission ఉన్నది. కేంద్ర ప్రభుత్వము ఉన్నది. వీరు పరస్పరసహకారంతో ఈ ధరలను అదుపులో పెట్టక పోతే లాభములేదు. వ్యవసాయానికి, ధరలకు సంబంధం ఏమిటి అనవచ్చును. బడ్జెటు 118 కోట్ల, 35 లక్షలు, 20 వేలకు నిర్ణయించుకొని, తరువాత మనము ఖర్చు పెట్టేటటువంటి దాట్లో అన్నీకూడా పెరిగిపోయి, 100 రూపాయలు ఖర్చు పెట్టి అప్పటికి 90 రూపాయల ఫలితంవచ్చే విధంగా ఉంటే లాభము ఏమిటి? కాబట్టి ధరలను అదుపులో పెట్టితే మనం ఏదైతే రు. 118,30,20,000 ఆశించామో ఆ ఫలితాలు వస్తాయి గాని అలా కాకుండా ధరలు పెరిగితే ఆ ఫలితాలురావు. కాబట్టి ధరలను అదుపులో పెట్టుట చాల అవసరం.

మన Plan outlay — 305 కోట్లు. మొదటి సంవత్సరం 1961-62 లో 49,67 లక్షలు ఖర్చుపెట్టాము, 62-63 లో 52,54 లక్షలు ఖర్చుపెట్టాము, 63-64 లో 55,27 లక్షలు ఖర్చు పెట్టుతున్నాము. మొత్తం ఖర్చు పెట్టింది 157,48 లక్షలు ఇంకా ఖర్చు పెట్టవలసినది—147,52 లక్షలు. మనం 5సంవత్సరాలలో ఖర్చు పెట్ట వలసినది 305 కోట్లు అయితే ఒక్కొక్క సంవత్సరానికి 61 కోట్లకు బడ్జెటులో ప్రొవిజన్ చూపిస్తే గాని 5 సంవత్సరములో ఈplan outlay అంతా సక్రమంగా ఖర్చు పెట్టలేము. మనం ఖర్చు పెట్టినది చూస్తే మొదటి సంవత్సరం 61 కోట్లకు 59,67 లక్షలు ఖర్చ పెట్టాము. 2 వ సంవత్సరంలో ఆ రెండు కోట్లు కలిపి 63 కోట్లు ఖర్చు పెట్టటానికి 52,54 లక్షలు ఖర్చు పెట్టాము. అయితే మూడవ సంవత్సరంలో అంతకంటె అదనంగా ఖర్చు పెట్టటానికి బదులు 55,27 లక్షలు ఖర్చు పెట్టుతున్నాము. ఇక ముందు రెండు సంవత్సరాలలో 147 52 లక్షలు అనగా సంవత్సరానికి 74 కోట్లు ఖర్చు చేస్తేగాని ప్లానులో ఆశించిన ఫలితాలు పొందము లేనిపో ఇంకా prune చేయక తప్పదు. 305 కోట్లలో 20, 30 కోట్లు తగ్గించు కుంటేనే గాని కుదరదు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచినప్పుడు మన రాష్ట్రం 50 % ఖర్చు పెట్టి పరిస్థితులలో మద్రాసు రాష్ట్రం 58 % plan outlay లో ఖర్చు పెట్టింది. పశ్చిమ బెంగాల్—63 6%, బిహార్ 54 %, మైసూరు 58.6 ఖర్చు పెట్టింది. మనమే plan outly లో సక్రమంగా

ఖర్చు పెట్టుకోలేక పోయాము. ఇదిwrong budgeting. దీనికిమూలకం, 1960-61 లోనక్రమంగా electricity పద్దుల పైన ఖర్చు పెట్టినందున electricity కొరతవచ్చి దుష్ఫలితాలు అనుభవిస్తున్నాము. Electri ity లోదేశం మొత్తము మీద ప్రథమ స్థానంలో ఉన్నాము. అస్సాంలో నగటున 16యూనిట్లు consume చేస్తుంటే మనం 15 యూనిట్లు consume చేస్తున్నాము. ఇక debt position చూస్తే మార్చి 64 కు 311.84 కోట్లకు పెరిగింది. ఇది ఎలా తీర్చగలం. తీర్చే మార్గాలు ఏమిటో బడ్జెటులో చూపించకుండా ఎలా తీర్చగలం. బడ్జెటు స్పీచ్ 5వ పేజీలో కేంద్ర సహాయం 32.90 కోట్లు అన్నారు. గాని 12వ పేజీలో 34.40 కోట్లు ఆశించవచ్చును అన్నారు. ఇది అర్థం కావటం లేదు. 1,50 వేలు తేడా వస్తోంది. ప్లాను 3వ సంవత్సరంలో ఖర్చు పెట్టవలసిన target 55.27 కోట్లు అయితే 34.40 కోట్లు కేంద్రం యిస్తున్నప్పుడు మనం 20.87 కోట్లు రాష్ట్ర రెవిన్యూ పోగుచేయాలి. 9,60 లక్షలు పన్నులు వేయాలని చెప్పారు గాని ఈ 1,50 లక్షలు ఏమి చేస్తారు? కేంద్రంనుంచి 34.40 కోట్లు ఆశించవచ్చు నన్నారు కదా? కాని ఈ emergency లో ఆశించలేము. అయినప్పుడు ఈ 1,50 లక్షలకు ప్రొవిజన్ ఏమిటి ? పన్నులు వే 9.60 కోట్ల నుంచి 11.60 కోట్లకు పోవాలి. గాని బడ్జెటులో ప్రొవిజన్ లేదు. వచ్చే సంవత్సరం 1963-64 లో 27 50 కోట్లు అప్పు తీర్చాలి. కాని కేంద్రప్రభుత్వంమనతరపున వకాల్తా తీసుకొన్నకారణాన ఈ11కోట్లరూపాయలు వారుఇచ్చేదానిలో deduct చేస్తే మిగతా 16 కోట్ల 50 లక్షలు ఎక్కడ నుంచి తేవాలి. దానికి ప్రొవిజన్ ఏది? ఈ భారం ఎట్లా తీర్చాలి? మన capital outlay వల్ల వచ్చే ఫలితాలలో తీర్చు కొందామా అంటే అదిలేదు. 1961-62లో 33.20 కోట్ల capital expenditure అయినది. 1962-63 లో 30 కోట్ల 17 లక్షలు, 63-64 లో 30 కోట్ల 17 లక్షలు అయినది. కాబట్టి మనం ఆశించే ఫలితాలు ఒక్క capital expenditure మీద returns రావు. ఖర్చు పెట్టే అమౌంట్సు తక్కువ. మనకు Commercial undertakings ఉన్నవి. వాటి మీద ఖర్చు పెట్టినది దండుగగా ఉన్నది. రాజమండ్రి పేపరు మిల్సు, గూడూరు సిరమిక్స్, గ్లాస్ వర్క్సు సక్రమంగా నడుపుకుంటే దాదాపు నాలుగయిదుకోట్లు వచ్చేది. బడ్జెటులో కొంతవరకు ఉపకరించేది. అది జరగలేదు. ఈపరిస్థితులలో రాష్ట్రఆర్థికపరిస్థితి ఎలాఉంటుందో

ఆలోచించండి; పన్నులు వేసి ప్లానును నడుపుకొనగలమా? దేశం మొత్తంలో మనిషికి రు. 24/- లు taxation ఉంటే మనకు రు. 35/- లు ఉన్నది. Per capita income దేశం మొత్తం మీద రు. 287 ఉంటే, మనది రు. 200 లు ఉన్నది. ఈ పరిస్థితులలో మన యొక్క ప్రణాళికలలో ఆశించిన ఫలితాలు తగ్గితే ఎట్లా? ఇదంతా wrong budgeting వల్ల జరిగింది. Price line of the commodities maintain చేయాలి. "Physician, cure thyself" అన్నారు. Finance Department లో లొసుగులు ఉన్నవని అన్నారు. "డాక్టరుగారూ, ముందు మీ రోగం గమనించి దానికి చికిత్స పొందండి" అన్నట్లుగా ఉన్నది. సెక్రటేరియట్ లో డైరక్టరేట్ మెర్జ్ చేసి, రెవిన్యూ బోర్డును రద్దు చేయటాని ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. దానివల్ల ప్రభుత్వానికి 50, 60 లక్షల రూపాయలు మిగులుతాయి. ఆబ్కారీ బకాయిలు కొన్నిలక్షల రూపాయలదాకా ఉన్నవి అవి ప్రభుత్వం సక్రమంగా వసూలు చేయాలి. సెకండ్ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టులో మనకు 10 పర్సెంట్ కలెక్షన్, 90 పర్సెంట్ పాపులేషన్ బేసెస్ పైన ఇవ్వాలని చెప్పగా, థర్డ్ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టులో మనకు అన్యాయం జరిగింది. 20 పర్సెండ్ కలక్షన్ 80 పర్సెంట్ పాపులేషన్ బట్టి ఇవ్వాలని చెప్పటం జరిగింది. సెకండ్ ఫైనాన్స్ కమీషన్ వల్ల మనకు 8 పర్సెంట్ వచ్చింది. థర్డ్ ఫైనాన్స్ కమీషన్ వల్ల 7-71 పర్సెంట్ మాత్రమే మనకు వస్తుంది. మన ప్లాన్స్ సక్రమంగా అమలు జరగాలంటే తప్పని సరిగా ప్రోహిబిషన్ ఎత్తివేయాలి. మనం పన్నులు పెంచుకొనే అవకాశంలేదు; అప్పులు చేయటానికి వీలులేదు. అటువంటప్పుడు మనకు డబ్బు ఎక్కడనుండి వస్తుంది ? అందు చేత ప్రభుత్వం తప్పక వెంటనే ప్రోహిబిషన్ రద్దుచేయాలి. ఆర్థిక మంత్రిగారు తమ ఉపన్యాసంలో చైనా కొంపేషన్ ఇచ్చారు. ఎక్కువ కష్టపడండి, తక్కువ అనుభవించండి అని చెప్పారు అది బాగానేఉంది. రాష్ట్రంలోని మధ్యతరగతి రైతులు, కార్మికులు తమ అవసరాలు మానుకొనికూడ దేశంకొరకు యీ అత్యవసర పరిస్థితిలో రక్షణనిధి ఇస్తున్నారు. చైనా కొంపేషన్ తప్పకుండా ధనిక తరగతివారికి వర్తింపజేయాలి. వారైన ఇంకా అదనంగా పన్నులభారంవేసి వారినుండి అధికంగా డబ్బు వసూలు చేయాలి. ధనిక వర్గంవారినుండి అదనంగా మనం డబ్బు రాబట్టగలిగినపుడే మనం అనుకొన్న టార్గెట్స్ రీచ్ కాగలమని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వి. రామారావు :—అధ్యక్షా, మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను బలపరుస్తున్నాను ఈ సంవత్సరం బడ్జెట్ చాల రీజన్‌బుల్‌గా ఉంది. చైనా దురాక్రమణవల్ల మనదేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పటికే, మన ఆర్థిక మంత్రిగారు అన్ని రంగాలకు ఉపయోగపడేటట్లు అందమైన బడ్జెట్ సమర్పించారు. ఈ బడ్జెట్‌లో హరిజన గిరిజన వెనుకబడిన విమోచన జనులకు కేటాయించిన మొత్తం—ఇప్పటి మనదేశ కాలపరిస్థితులను బట్టి—బాగానేఉంది. కాని లోన్స్ అండ్ ఎడ్వాన్సెస్ పద్దుక్రింద హరిజన వెనుకబడిన జనులకు ఇంకా ఇంత కేటాయించబడలేదని చెబుతున్నాను. లోన్స్‌అండ్ ఎడ్వాన్సెస్ క్రింద బడ్జెట్‌లో 17 కోట్ల పైనఉంది. హౌసింగ్ లోన్స్‌అని-ఎగ్రికల్చర్ లోన్స్ అని-ఇండస్ట్రియల్ లోన్స్-అని యీ ప్రకారం అనేకమైన వాటి కొరకు డబ్బు కేటాయింపు ఉన్నది గాని షెడ్యూల్ కేస్ట్స్ అండ్ షెడ్యూల్ ట్రయిబ్స్‌కు అందులో ఏమాత్రం కేటాయింపులేదని చెబుతున్నాను.

Loans under the Low Income Group కు Rs. 1,22,58,000 ; కేటాయించారు
Loans to co-operative sector కు Rs. 20,52,000
Loans to Municipal sector కు Rs. 2,00,000
Loans to Housing Board కు Rs. 4,88,000

ఈ మూడింటికి కలిపి Rs. 27,40,000 బడ్జెట్‌లో కేటాయించారు.

Loans under slum clearance scheme కు Municipal sector కు Rs 4,00,000 Municipal Corporation కు Rs. 5,96,000 Housing Board కు Rs 2,52,000—Total Rs. 12,48,000 కేటాయించారు. Loans to rural housing scheme కు village housing కు Rs. 11,70,000 Loan under middle income housing కు Rs. 50,00,000 ; Loans for the construction of houses for the weaker section of the community (Housing Board) కు Rs. 15,28,000 ; Municipal sector కు Rs. 2,48,000 ; Loans to private employees under industrial housing scheme కు Rs. 3,24,000 ; Loans and advances under the community development programme—Loans for rural housing కు Rs. 9,75,000 ; Loans to weavers co-operative housing societies కు Rs. 1,23,000; Loans for housing to Government servents Loans for All India Service Officers కు Rs. 1,99,600 ; Loans for other officers కు Rs. 18 10,000 బడ్జెట్‌లో యీ లోన్స్ అండ్

ఎడ్వాన్సెస్ క్రింద కేటాయించారు—దీని క్రింద పేదవారి ఇండ్లకొరకు ఏమాత్రం డబ్బు కేటాయించలేదు. బడ్జెట్‌లో అన్ని రంగాలలో-అన్ని పద్ధతులలో-15 పర్సెంట్ చొప్పున వెనుకబడిన జాతులవారికి ఖర్చు పెట్టేటట్లు కేటాయింపుజరగాలని 1960 వ సంవత్సరములో శ్రీ సంజీవయ్యగారు చీఫ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు-ఆయనఆఫీసులో చీఫ్ సెక్రటరీగారు, మిగతాహెడ్స్‌ఆఫ్‌దిడిపార్ట్‌మెంట్స్ సమావేశమై ఆ అభిప్రాయానికి వచ్చారు. సోషల్ వెల్‌ఫేర్ క్రింద హరిజన గిరిజన వెనుకబడిన జాతుల వారికొరకు కేటాయించబడిన 8 కోట్ల 80 లక్షల రూపాయలు ఏవైతే ఉన్నవో అవి సబ్సిడీ. అందులో 2 కోట్లకు పైన వారి ఎడ్యుకేషన్ కొరకే ఖర్చవుతున్నది. అయినప్పటికి, యీ 15 సంవత్సరాలుగా వారిలో విద్యావంతులు 2 పర్సెంట్, మూడు పర్సెంట్ మాత్రమే ఉన్నారు. ఆ డబ్బుతో వారు ఇతరజాతుల లెవెల్‌కు రావాలంటే చాలా కష్టము. ఈ లోన్స్ అండ్ ఎడ్వాన్సెస్ క్రిందకూడ వారికి ప్రత్యేకంగా డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. హౌసింగ్ బోర్డుకు, మునిసిపల్ సెక్టర్‌కు ఎంచు డబ్బు ఇచ్చారు. కో-ఆపరేటివ్ సెక్టర్‌కు తక్కువ ఇచ్చారు. కో-ఆపరేటివ్ సిస్టమ్‌ను ప్రోత్సాహించాలనేది ప్రభుత్వపాలసీ. కాని కో-ఆపరేటివ్ సెక్టర్‌కు 20 లక్షలు మాత్రమే ఇచ్చారు. అది చాలాతక్కువని చెబుతున్నాను. ఈ కో-ఆపరేటివ్ సెక్టార్ క్రింద యీ వెనుకబడిన జాతులవారి కొరకు ఎంచు డబ్బు కేటాయించటానికి ప్రభుత్వం శ్రద్ధతీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. అప్పలనాయుడు (రేవిడి) :—అధ్యక్షా, ఈనాడు దేశంలో బంగారం కంట్రోల్ చేయటం జరిగింది. నిన్న ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ, బంగారంపై కంట్రోలు పెట్టింది మధ్యతరగతి పేదవారి కోసంకాదని, కోటానుకోట్ల డబ్బుగడించి, బంగార ఇటికలవలె పేర్చి దాచుకొన్న ధనికవర్గంనుండి బంగారం రాబట్టటానికే యీ కంట్రోలుపెట్టటంజరిగిందని సెలవిచ్చారు. కాని యీ కంట్రోల్స్ అమలు జరిగే విషయంలో మాత్రం సామాన్య పేద ప్రజానీకానికి విపరీతమైన పరిస్థితులు ఏర్పడినవని చెప్పటానికి విచారిస్తున్నాను. ఈబంగారం కంట్రోలువల్ల అతనికి ఉన్నటువంటి రెండు మూడు తులాల బంగారం అమ్మటానికి గాని, లేదా, తన కనీస అవసరాల కోసం ఒకతులమో, ఆర్థతులమో కొనుక్కోటానికిగాని అవకాశంలేని పరిస్థితి ఏర్పడిందని మనవిచేస్తున్నాను.

సామాన్యులైతులకు బ్యాంకులతో, సంఘాలతో సంబంధం ఉండదు. అతనికి అవసరం వచ్చినట్లయితే ఒక పెట్టుబడిదారువద్ద బంగారం తాకట్టుపెట్టి డబ్బు తెచ్చుకొని తమ అవసరాలను తీర్చుకొనే కుటుంబాలు అనేకం ఉన్నాయి. అటువంటి కుటుంబాలకు ఈ ఆర్థిక పరిస్థితులలో బంగారం తాకట్టుపెట్టి తమ అవసరాలను తీర్చుకొనే అవకాశం కూడ లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. అప్పు పుట్టనటువంటి పరిస్థితి ఏర్పడడని కాబట్టి 5 తులాల లోపు బంగారాన్ని తాకట్టు పెట్టుకోడానికి Co-operative Society లకు అవకాశం యిచ్చి Central Bank నుంచి ఆ Co-operative Society లకు కొంత మొత్తాన్ని కేటాయించితే బాగా ఉంటుందేమో నని నేను భావిస్తున్నాను. నీరా పాపులు పెడితే దానివల్ల కొంత ఆదాయం వస్తుందని మంత్రిగారు తెలవు యివ్వడం జరిగింది. మంచిదే గాని దీనివల్ల ఒకపరిమాదం కూడ ఉన్నది. Prohibition విషయంలో మన కందరకు తెలిసినదే. నీరా అమ్మకం ఎక్కడా జరగదు. నీరా లైసెన్సులు యిచ్చినప్పటికికూడ కల్లునే తీసి అమ్మడం జరుగుతోంది. కల్లు తీసి అమ్మడం వల్ల అక్కడ ఉన్నటువంటి గీత కార్మికులకు గాని, సేవించేటటువంటి ప్రజానీకానికి గాని ఏ మాత్రం సదుపాయం ఉండదు. కేవలం పోలీసువారికే సదుపాయం తప్పితే దీనివల్ల అట్టే ప్రయోజనం ఉండదని నేను భావిస్తున్నాను. మా జిల్లాగురించి కొన్ని విషయాలు మనవిచేసి తెలవు తీసుకుంటాను. మా జిల్లాలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోనటువంటి ఈనాం గ్రామాలు సుమారు 80 గ్రామాలు వున్నాయి. ఈ 80 గ్రామాలలో గత 20 సంవత్సరాలనుంచి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదు. ఎందుచేతనంటే — ఈ గ్రామాలు ఈనాందారులవా, ప్రభుత్వానివా అనేది తేలనటువంటి పరిస్థితులలో, యివన్నీ చాల వెనుకబడి పోయివున్నవి. 1962 సంవత్సరంలో పడిన అధిక వర్షాలవల్ల ఉన్నటువంటి గండ్లుకూడ పూర్తిగా నేలపాలైనవి. Flood repairs scheme క్రిందనైనా ఈ 80 గ్రామాలలో ఉన్నటువంటి minor irrigation scheme లను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఆర్థిక సంవత్సరం మార్చి నెలాఖరకు పెట్టడంవల్ల కొన్ని యిబ్బందులు వున్నాయి. ప్రభుత్వం యిచ్చిన grants యావత్తు మార్చి నెలాఖరకు ఖర్చు పెట్టాలనే నిర్ణయం ఉన్నది. ఆ నిర్ణయం ప్రకారం, స్థానికంగా ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వంయిచ్చినటువంటి grants పూర్తిగా ఖర్చుపెట్టడానికి అవకాశం లేని పరిస్థితి ఏర్పడుతోంది. జనవరి ఫిబ్రవరి నెలలవరకు అన్ని చెరువులు. అన్ని

కుంటలు నీటితో ఉంటాయి. మార్చి నెలాఖరువరకు పైరు పంటలను పెట్టుకోడానికి ఆ కుంటలలో నీరు నిలువచేసుకోవలసిన పరిస్థితి రైతులకు ఉన్నది. అటువంటి పరిస్థితులలో మార్చి నెలాఖరకు works అన్నీ complete చేయాలని భావించినట్లయితే, ఆ ఉన్నపాటి నీరుకూడ తీసివేయడం జరుగుతుంది. నీరు తీసివేసినప్పటికీ కూడా జనవరి ఫిబ్రవరి నెలలలో పూర్తిగా పదునుతోకూడి ఉండడంవల్ల పనులు పూర్తికాకపోవడం వల్ల మార్చి ఒకటవ తారీఖుకు ప్రారంభించినట్లయితే అన్నిపనులు మార్చినెలలో పూర్తిఅవడానికి అవకాశం లేకపోతున్నది. పంచాయితీ సమితి పార్థివాలలో అక్కడక్కడ మంచినీళ్ళు supply కు మంచినీళ్ళ బావులు sanction చేయడం జరుగుతోంది ఆబావులు మార్చినెల లోపల complete చేయాలి అనుకుని, మార్చి లోపల complete చేసిన సందర్భాలలో జూన్-జూలై నెలలు వచ్చినా ఆ సందర్భాలలో నీళ్ళు లేకుండా పోతున్నాయి. అందుచేత ఆర్థిక సంవత్సరాన్ని జూన్-జూలై నెలలవరకు పొడిగించాలని, ఫసలీ ప్రకారం యిది జరిపించమని కోరుతున్నాను. ముఖ్యంగా మాజిల్లాలో Irrigation గురించి రైతులు సామాన్యజనం చాల ఆందోళనతో ఉన్నారు. రెండు మూడు సంవత్సరాల నుండి పంటలుపోయి, అధిక పన్నులు కట్టుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కాబట్టి ఈ House లోనే విశాఖపట్టణం జిల్లాకు సంబంధించినటువంటి నీటివనరుల గురించి తప్పకుండా ప్రభుత్వ సహాయం లభిస్తుందని ప్రకటనచేయాలని ఆర్థికమంత్రి గారిని పార్థిస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు) :—అధ్యక్షా, అర్థికమంత్రి గారు పరిషేశపెట్టిన budget ను నేను బలపరుస్తున్నాను. 1961-62 సంవత్సరం రు. 85 కోట్లలో ఉన్న మన budget 63-64 లో రు. 118 కోట్ల వరకు వెళ్ళింది అంటే ఆర్థికమంత్రిగారిని అభినందించక తప్పదు. Budget పెరిగింది, దానితో పాటు మిగతా పన్నులు ఎట్లాపెరిగినాయి అనే విషయం తీసుకుంటే 1961-62 లో మనకు ఉన్న రు. 85 కోట్లకు ఈనాడు ఉన్న 118 కోట్లకు వ్యత్యాసం ఎంత ఉన్నదో అదికూడ పరిధానంగా ఆలోచించాలి. బుణం చూస్తే 1963-64 లో రు. 311 కోట్ల వరకు వెడుతోంది. దీనికివడ్డీఎంత ఇవ్వాలో ఏ విధంగా ముందు ముందు యింకా పెరుగుతోందో ఇది సంవత్సరాల కొలది నూర్లకొలది లక్షల కొలది పెరిగిపోతూ ఉంటే-దీనిని మళ్ళీ మనం ఎప్పుడు తీర్చాలి అనే విషయం కూడ యివ్వాళ మనం ఆలోచించుకోవాలి. గత సంవత్సరపు బజ్జెటులో మెట్ట

పాళింతాలలో గొట్టపుబావులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చూపించారు. ఈసారి బడ్జెటులో అది ఎక్కడా కనిపించడంలేదు. చిన్న నీటివనరులకు సంబంధించి అయిదున్నరకోట్లు చూపినందుకు సంతోషాన్ని తెలియజేస్తున్నాను. మెరకపాళింతాల రైతులకు యిది కొంతవరకు వుపయోగపడుతుంది. గొట్టపు బావులు ఏలన రైతాంగానికి యింకా చాలా ఎక్కువగా వుపయోగం కలుగుతుంది. దానిని గూర్చి తిరిగి యోచింపవలసిందిగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం యీ సందర్భంలో నేను చెప్పవలసివుంది. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలు యీ సంవత్సరంలో పంటలకు విపరీతంగా నష్టం జరిగితే దానిని గూర్చి ఆర్థికమంత్రిగారు బడ్జెటు ఉపన్యాసములో ఒకమాట మాత్రం చెప్పారు. "పంటలు దెబ్బతిన్నవి" అన్నారు. దీనినిబట్టి వారు పరిస్థితుల యొక్కప్రమాదాన్ని ఎంతగా గమనించడం లేదో తెలుస్తుంది కృష్ణా, గుంటూరు, గోదావరి, నెల్లూరు జిల్లాలలోకూడా పంటలకు సరానికి బైగా నష్టపోయినవి. రైతాంగానికి విపరీతమైన నష్టంకలిగింది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో కూడా చాలవరకు పంటలు దెబ్బతిన్నవి. ఈవిధంగా పంటలు దెబ్బతింటే మంత్రిగారు శ్రమ వుపన్యాసంలో ఒక్కమాటలో దానిని తేల్చివేయడం ఏ విధంగా న్యాయమో తమరే ఆలోచించండి. రైతాంగం యీ దెబ్బకు తట్టుకోలేక పోతున్నది. శిస్తులు ఏమి కట్టుకోలేని స్థితిలో వున్నారు. ఈ జిల్లాలలో పూర్తిగా పంటలు పోయిన పాళింతాలు వున్నాయి. వారలా బాధపడుతుంటే, ఆర్థికమంత్రిగారు యిక్కడ యీ విధంగా మాట్లాడుతున్నారు. పరిస్థితి పూర్తిగా తెలుసుకునివుంటే వారి విధంగా మాట్లాడి వుండేవారు కాదని అనుకుంటున్నాను. ఈ నాలుగు జిల్లాలలోను కొన్ని లక్షల బస్తాల నష్టం వాటిల్లినది. ముంపువలన యితర విధాలగాను కొన్ని వందల గ్రామములు పోతే కొద్దిగా పోయినట్లు రెవిన్యూ మంత్రిగారికి రిపోర్టు వచ్చినట్లు చెబుతున్నారు. కృష్ణా జిల్లాలోముంపు దెబ్బవలన 50 వేల ఎకరాలు పోయిందని అంటున్నారు. గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలలో పరిస్థితికూడా అదేవిధంగావుంది. మురుగ దెబ్బవలన, అధిక వర్షాల వలన కూడా పంటలు పోయాయి. పరిస్థితి యీవిధంగావుంటే ఆర్థికమంత్రిగారు యిలా అనడం వలన రైతాంగానికి చాలా కష్టం కలుగుతుంది ఈ సంవత్సరం రైతాంగానికి తగిలిన దెబ్బ సామాన్యమైనదికాదు. కొన్ని భూములువారు కూలికూడా యిచ్చుకోలేని పరిస్థితిలోకి వచ్చేశారు. వారికి ప్రభుత్వం ఏమి సహాయంచేయగలచుకుంది ? మురుగు నీరు పోవుటకు బడ్జెటులో ఏమీ కనిపించడం లేదు పంట చక్కగా

పండి చివరినిముషంలో అంతా నాశనంఅ యిపోయింది. పైగా యీ సంవత్సరం వారిపై అధిక శిస్తులు వేస్తున్నారు. పంటలను రక్షించడానికిగాను వారికి సౌకర్యాలు చేయడంపోయి మరింతగా వారిపై పన్ను విధించడం అన్యాయమని మనవిజేస్తున్నాను. అసలే పంటలుపోయి రైతు ఎంతో క్లిష్టపరిస్థితిలో వుంటేదానికి తోడుగా ధాన్యంధర పడిపోయింది. లేవలేని విధంగా ధాన్యంలో ధర పడిపోయింది. దీనినిగూర్చి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసివున్నది. పడిపోతున్న ధరలను మేము కాపాడుతామని కింది నుండి పైవారి వరకు అంతా వుపన్యాసాలుమాత్రం చేస్తున్నారు. 'ఇదిగో యీలాగా యింతవరకు చేస్తున్నాం' అని హామీయిచ్చి చర్యలు తీసుకున్నవారు మాత్రం కనపడడంలేదు. వ్యాపారస్థుల దయాదాక్షిణ్యంపై ఆధారపడడం తప్ప ప్రజానీకం చేయగలిగింది ఏమి కనపడడంలేదు. అసలు యీనాడు ఎవరూధాన్యం కొనడానికి ముందుకు రావడంలేదు. ఆర్థికమంత్రిగారు! వాస్తవమైన పరిస్థితిలోనికి వెళ్ళి అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలించి రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధవహించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పనసరామన్న (అనపర్తి) :—అధ్యక్షా, ఈ బడ్జెటు పైకి మాత్రం మిగులుబడ్జెటుగా ఆర్థికమంత్రిగారు చూపించారు. మిగులు బడ్జెటు అని అంతా సంతృప్తిపడాలనే వుద్దేశంతో తప్ప, ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని యీ బడ్జెటు తయారుజేసినట్లుగా కనిపించడంలేదు. వివరాలలోనికి వెడితే 9 కోట్ల 80 లక్షల రూపాయలు లోటుకన్పిస్తున్నది. అంటే సామాన్య ప్రజలపై యింకా అదనంగా పన్నులభారం పడనున్నదన్నమాట. సోషలిస్టు తరహా సమాజం మా ధ్యేయం అని ఒకప్రక్కన వుపన్యాసాలు చెబుతున్నారు. బడ్జెటు మాత్రం అందుకు భిన్నంగా వుంటుంది. రాష్ట్రపరిస్థితి మెరుగు అవుతున్నదని ఉపన్యాసాలు చెబుతారు. నిరుద్యోగం రోజు రోజుకు పెరిగిపోతున్నది. పంటలు దెబ్బతింటున్నవి. ప్రజలపై రోజు రోజు పన్నులభారం పెరిగిపోతున్నది. యదార్థ పరిస్థితులు యీ విధంగా, రాష్ట్ర పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని ఉపన్యాసాలు యివ్వడం సక్రమమైన విధానం కాదని దానిని తిరిగి ఆమలులోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మద్యనిషేధం విషయమున్నది. ఇదొక దండగమారి వ్యవహారంగా తయారయింది. ఆచరణలో పూర్తిగా విఫలమైనది. 'గాంధీగారి ఆత్మ పైనుండి చూస్తున్నది, దీనిని రద్దుచే డానికి వీలులేదు' అని ఒకవంక చెబుతారు. ఈ సూత్రాన్ని అన్నిచోట్ల వర్తింపజేస్తున్నారా ? లేదనే చెప్పాలి. వారికి కావలిస్తే గాంధీగారి ఆత్మకనిపిస్తుంది. లేకపోతే కనిపించదు. జిల్లాకు ఒక ఇంగ్లీషుమీడియం స్కూలు ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయాలలో కూడ మాతృభాషలో బోధనా పద్ధతులలో ఏర్పాటుచేయాలని ఒకప్రక్కన చెబుతూ రెండవప్రక్కన మూడవ తరగతినుండి ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడం ఏమిటనాలి? ఈవిషయంలో మాత్రం గాంధీగారు కనిపించరు. మంత్రిగారి ఇంగ్లీషు భాషావ్యామోహం తప్ప యిందులో యింకేమీ కనిపించదు. Young India లో గాంధీగారు ఏమి వ్రాశారో ఒకసారి వారికి జ్ఞాపకంచేస్తాను.

"The foreign medium has caused brain fag, put an undue strain upon the nerves of our children, made them crammers and imitators, unfitted them for original work and thought, and disabled them for filterating their learning to the family or the masses. The foreign medium has made our children practically foreigners in their own land. It is the greatest tragedy of the existing system. The foreign medium has prevented the growth of our vernaculars. If I had the powers of a despot, I would today stop the tuition of our boys and girls through a foreign medium, and require all the teachers and professors on pain of dismissal to introduce the change forthwith. I would not wait for the preparation of text-books. They will follow the change. It is an evil that needs a summary remedy."

ఈ విషయంలో మాత్రం గాంధీగారు కనుపించలేదు. మద్యపానం నిషేధం విషయంలో యిది విఫలమైంది. కుటీర పరిశ్రమగా తయారైంది అని చెప్పినా, సక్రమంగా లేదని చెప్పుకుంటారు కాని గాంధీగారు అడ్డువస్తారు. దీనిని గురించి తిరిగి ఆలోచించాలి.

ఎవరికో వున్న ఇంగ్లీషు వ్యామోహాన్ని ప్రజల మీద రుద్దడం సరైనది కాదు. వెనుక బడిన ప్రజలకు ముఖ్యంగా హరిజనులకు యిండ్ల స్థలాలివ్వడం విషయంలో కూడ ఏ విధమైన progress కూడ లేదు. ఈ సంవత్సరం మా జిల్లాలో

9 ఎకరాల చల్లర యివ్వడం జరిగింది. ఒక్క గ్రామంలోని హరిజనులకు కూడ యిండ్ల స్థలా లేర్పాటు చేసిన పరిస్థితి లేదు.

(Mr. Speaker in the Chair)

ఇందుకోసం ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలి. 16-17 సంవత్సరాల నుంచి అప్లికేషనలు పెట్టుకొంటున్నా ఎవ్వరికీయివ్వడంలేదు. రామచంద్రపురం తాలూకాలో పడిదగ్గిమం ఉంది. అది thickly populated village. అది తరచు అగ్నికి ఆహుతి అయిపోతోంది, 10-15 సంవత్సరాల నుంచి క్రిందా మీద పడుతున్నారు. కాని స్థలం యివ్వడం జరగలేదు. భూమి యివ్వవచ్చునని ఒప్పుకోవడము జరిగింది. అక్కడి వారు ఆ భూమిని ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు యివ్వ నిర్ణయించుకున్నారు. అయినా 10-12 సంవత్సరాల నుంచి వాయిదాలే వేస్తున్నారు. హరిజనుల యిండ్ల సమస్య కుంటినడక నడుస్తోంది. రైతాంగంపైన భారం మోపుతున్నాము. చైనా దురాక్రమణ వచ్చి N.D.F. వచ్చింది. అసలు target వుండకూడదనిగాని, ఎట్లా వసూలు చెయ్యాలో ఒక పద్ధతి వుండకూడదని కాము. కాని, ఎకరానికి 'ఇంత' అని నిర్ణయించడం వల్ల పెద్దపెద్ద భూస్వాములు దాటుకు పోతున్నారు. వారి స్థోమతకు తగినట్లు యివ్వడం లేదు. చెంటు భూమి వున్ననాడు 50—100 ఎకరాలున్నవారు, averaged 5 రూపాయలు యివ్వాలనడం వల్ల పెద్దవారు దాటుకుపోతున్నారు. ఇది సరైనదికాదు. కైకవోలులో ఎకరానికింత యని వసూలు చేస్తున్నారు. దుబారా అవుతోంది. దీనిని ప్రభుత్వం పట్టించుకొంటోందా అనేది ఆలోచించాలి. కైకవోలు గ్రామమున బుకు చాల ఎకరాల భూమి వున్నది. ఆయన N.D.F. యివ్వలేదు, ఆయన గామ నౌకరు. ఆ ఉద్యోగం మానేసి పందలపాక మిల్లులో ఉద్యోగం చేసుకొంటున్నాడు. ఫోర్జరీ చేసి డబ్బు కాజేస్తున్నాడు. ఇది 1956 నుంచిజూన్ 1961 వరకు జరిగింది. కరప్షన్ ఇన్ స్పెక్టరు మునసబు పందలపాకలో పనిచేస్తున్నట్లుగా బుజువు తీసుకోవడం జరిగింది. ఫోర్జరీ చేసి 1150 రూపాయలు కాజేసినట్లుగా క్రనుపించింది. ఫోర్జరీ అవుతోందా లేదా అనేది తెల్సుకోడానికి ఢిల్లీకి పంపడానికి 200 రూపాయలు దండుగ అని R:D.O. గారి ఆర్డరు. ఆ మున్సబుగారికి ప్రతి సంవత్సరం ఒక reminder వెడుతూ ఉంటుంది. ఆయన డబ్బు జమకట్టడు. Action తీసుకోవడం జరగదు. ప్రభుత్వాన్ని దగా చేస్తుంటే కూడ ఆయన

మీద action తీసుకోవడంలేదు. ఇటువంటి విషయాలలో వెంటనే కఠిన చర్య తీసుకొనే పద్ధతి అవలంబించాలని కోరుతున్నాను.

మా రెండు జిల్లాలలో భూమి ప్రభుత్వ సొర్సు ద్వారానే సాగవుతోంది. లెక్కలలో మెట్ట అని వుంటు ది. మొదటి తరం అయితే 8.25 రు. లు. వీటిరేటు రెట్టింపు చేయడం వల్ల 26 రు లకు పైగా పన్ను పడుతోంది. మామూలు wet ప్రకారం అయితే minimum 24రు.ల కంటే ఎక్కుడవుండకూడదు. Dry అని notification వున్నందువల్ల 26 రూ.లు అవుతోంది. రైతాంగం 8 రూ.ల వరకు ఎక్కువ చెల్లించుకోవలసిన పరిస్థితి వుంది. ఈ ప్రమాదం ఉభయగోదావరి జిల్లాలకు ఎక్కువగా వుంది. రైతులకు అన్యాయం జరుగుతోంది కాబట్టి ఆర్థిక మంత్రి గారు, రెవిన్యూ మంత్రిగారు, జాగ్రత్తగా ఆలోచించవలసిందని కోరుతున్నాను.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :— అధ్యక్షా, గత మూడురోజుల నుంచి గౌరవసభ్యులు ఈ బడ్జెటుపై చర్చలు జరుపుతున్నారు. ఈ అవకాశం యిప్పుడు నాకు యిచ్చినందుకు మీకు కృతజ్ఞత తెల్పుచున్నాను. గౌ. ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు చాల శ్రమపడి సర్వతోముఖాభివృద్ధికరంగా యీ బడ్జెటు ప్రవేశపెట్టినందుకు దీనిని హృదయపూర్వకంగా ఆమోదిస్తూ, నేను కొన్ని సూచనలిస్తున్నాను.

ఆకస్మాత్తుగా మన పక్కనున్న చైనా దేశం మనమీద దండెత్తింది. వీరిని ఎదుర్కోవడములో మన plan అంతా ఛారుమారైనా, మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు కొన్ని సాధించుకున్నాము. ఇందుకు ముఖ్యమంత్రిగారిని, ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను. రామచంద్రపురం భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ పూర్తిగా ఎగవేయాలనే ఉద్దేశంపైవారి కున్నప్పటికీ ముఖ్యమంత్రి గారు శ్రద్ధతో వ్యయప్రయాసలుపడి తిరిగి సంపాదించినందుకు వారి నభినందిస్తున్నాను. లచ్చన్నగారు నిర్బంధంగా N D. F. వసూలు చేస్తున్నట్లు చెప్పారు. లచ్చన్నగారు కూడ State Defence Committee లోను, జిల్లా డిఫెన్సు కమిటీలోను కూడ వున్నారు. అందరూ కలిసి చేసిన ఏర్పాటు ప్రకారమే ప్రజలు వుద్దేశపూర్వకంగా యిచ్చినదే వసూలు చేయడం జరిగింది. ప్రతి జిల్లాకు నిర్ణయించిన targets పూర్తి చేయడానికి funds యిచ్చి ప్రజలే తమ దేశభక్తిని

వెల్లడించారని చెప్పాలి గాని యిందులో నిర్ధుందం ఏమీ చేయలేదని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెటులో శ్రీకాకుళం జిల్లాలో ఎంతధాన్ ప్రాజెక్టుకి ఒక లక్ష రూపాయలుమాత్రమే కేటాయించినందుకు విచారిస్తున్నాను. గొట్ట రిజర్వాయరు, నేరెడు బారేజి 17—18 కోట్ల రూపాయలు అయే పరిస్థితులలో లక్ష రూపాయల చొప్పున యిస్తే ఎన్నేళ్ళలో పూర్తవుతుందో అవగాహన కాకుండా ఉంది. నూరు సంవత్సరాలనుంచి శ్రీకాకుళం జిల్లాలో ఆందోళన చేస్తే నేరెడు బారేజి కట్టడం ప్రారంభిస్తాం, నేడో రేపో గొట్ట రిజర్వాయరు ప్రారంభిస్తాం. ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం జరిగిందని తెలిసిన ప్రజలు రిజర్వాయరులోకి నీరు వచ్చినట్లే సంతోషపడినారు. వారు ఈ బడ్జెటు చూసి ఒక సారి నిస్పృహపడినారని మనవి చేస్తున్నాను. దాని గ్రాంటు అధికం చేయాలని మనవి చేస్తున్నాను. నారాయణపురం ప్రాజెక్టుకి 8 1/2 లక్షలు కేటాయించినందుకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా పరిశ్రమలలోను విద్యలోను వెనుకబడి ఉంది కాబట్టి ఈ సంవత్సరం కనీసం జూటుఫ్యాక్టరీ యివ్వమని అప్లికేషను ఆ జిల్లానుంచి వచ్చినప్పటికి ప్రభుత్వంవారు మంజూరు చేయక పక్కనే ఉన్న వైజాగుకి జూటుఫ్యాక్టరీ యిచ్చారు. ఆంధ్రదేశం మొత్తం మీద జూటు ఉత్పత్తి 2.7 అయితే ఒక్క శ్రీకాకుళం జిల్లావారు కోరిన జూట్ యార్న్ ఫ్యాక్టరీ యివ్వడం న్యాయం, సమంజసం అని మనవి చేస్తున్నాను. వెంటనే మంజూరు చేస్తారని ఆశిస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉన్నప్పటికీ ఎడ్యుకేషను గ్రాంటు చాలావరకు కోశారు. సెండరీ స్కూళ్ళను బిల్డింగ్సు లేవు. కనుక బిల్డింగ్సు కట్టడానికి గ్రాంటు యిప్పించవలసినదిగా కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో రోడ్డు సౌకర్యములు లేవు. అందుచేత షుగర్ కేన్ సెస్సు ఫండును మరింత యివ్వాలని, ప్లానులో గ్రాంటు ఆదనంగా యిప్పించవలసినదిగా ప్రార్థిస్తున్నాను. మన రాష్ట్రంలో చిత్తూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో మైనరు ఇరిగేషనుకు ప్రాధాన్యమైన అవకాశాలున్నవి. వాటికి తక్కువ మొత్తాలు యిచ్చారు. అదనంగా గ్రాంట్సు యిప్పించవలసినదిగా మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరపు బడ్జెటు ప్రసంగంలో ఆర్థిక మంత్రిగారు పట్టణాలలో ఉన్న భూములకు శిస్తులు వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పల్లెటూరిలో రైతాంగం చితికిపోయి ఉన్నవారు అదనపు శిస్తు విధింపుకి ఎంతో బాధపడ్డారు. పంటలు చాల తక్కువ పండి ఎక్కువ శిస్తులు ఎలా కట్టడమని ఆందోళనతో ఉన్నారు.

వారిపైన ఇంకా అదనపు భారం పడకుండా పట్టణాలలో ఉండే భూమిపైన అదనపు పన్ను విధించినందుకు రైతుల తరపున ఆర్థిక మంత్రిగారికి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు అర్పిస్తూ తమకు కృతజ్ఞతలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (రాయచోటి) :— అధ్యక్షా. ఆకాశం వంక చూస్తే ఎట్లా ఉంటుందో ఆర్థికమంత్రిగారు సమర్పించిన బడ్జెటుచూస్తే అట్లాఉంది. ఆకాశం చూస్తే నీలిరంగు కనిపిస్తుంది. బడ్జెట్ చూస్తే లక్షలు కోట్లు, కనిపిస్తవి. ఖర్చు చేయనిదే ప్రభుత్వం ఏమి జరుగుతుందనవచ్చు. కాని ఖర్చుకు తగిన ఫలితం చేకూరుతుందాలేదా ఆలోచించాలి. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలు అయినవి. మూడవ ప్లానులో ఉన్నాం. కాని మన ప్రజలకు చాలినంత ఆహారంలేదు చాలినన్ని యితర సౌకర్యాలులేవు. ఖర్చులు ఎక్కువచేశారు. ఎట్లా చేశారంటే పన్నులు గంతకు మించినవి వేస్తున్నారు. కొంటెపన్ను, అమ్మితేపన్ను, చస్తే పన్ను. ఈ పన్నులను భరించలేక ప్రజలు అల్లాడుతున్నారు. దానికి తోడు పోయిన సంవత్సరంలో భూమిశిస్తు హెచ్చుచేశారు. పొదుపు చేయాలని, దుబారా చేయకూడదనీ అంటారు. కాని ప్రభుత్వంలో జరుగుతున్నది. దుర్వినియోగం తప్ప సద్వినియోగం ఏమాత్రం జరగడంలేదు. హరిజనులకు గిరిజనులకు, వెనుకబడిన జాతులకు సహాయం చేయాలని కొన్నికోట్లు ఖర్చుచేస్తున్నారు కాని సరియైన విధముగా ఖర్చు కావడం లేదు. నేను మాజిల్లా పోవాలంటే కర్నూలు జిల్లానుంచి పోవలసి ఉంది. కడప జిల్లా రోడ్డు ప్రక్కన సుగాలీ వారికి ఇండ్ల వసతుల కోసం లక్షలు ఖర్చయినవి. ఆ ఇండ్లు పూర్తికాకముందు పడిపోతున్నాయి. ఆ రోడ్డువెంబడి మంత్రులు, అధ్యక్షులవారు ఎన్నోసార్లు ప్రయాణం చేస్తూ చూసి ఉంటారు. కానీ యిప్పటికీ ఆక్షేపణ చేయలేదు. దానిగురించి complaint చేయలేదు. అది దుర్వినియోగం కాక మరేమిటి ? మద్యపాన నిషేధం చేయాలని మహాత్మా గాంధీగారు చెప్పారు కాబట్టి నిషేధం ఉండవలసినదే అన్నారు ఆ గాంధీ మహాత్మాగారు మద్యపాన నిషేధం సరిగా అమలు జరుగుతుందను కున్నారు. వారు బ్రతికి ఉంటే మద్యనిషేధాన్ని రద్దుచేస్తే మంచిదని చెప్పేవారు. గాంధీమహాత్మాగారు ఒకానొకప్పుడు కంటోన్మెంట్లు ఉండాలన్నారు. వారు చని పోయేముందు కంటోన్మెంట్లు రద్దుచేయాలన్నారు. అమలు చేయలేనిది వారు అమలు చేయాలని అనరు ఒక ప్రక్కన మద్యనిషేధం ఉండాలంటూ మరొకప్రక్క నీరా పానులు ఉండాలన్నారు. అందుచేత మద్యపానం నిషేధం ఉందోలేదో అర్థం

కావడంలేదు. మద్యపాన నిషేధాన్ని రద్దుచేస్తే లక్షలకొలది ధనము ప్రభుత్వం వారికి మిగులుతుంది. పన్నులబాధ తగ్గుతుంది. దుర్వినియోగాన్ని తగ్గించి మద్యపాన నిషేధాన్ని రద్దుచేసి ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించితే తృప్తిపడతాము.

శ్రీ బి. రామదేవి (హైకోర్టు) :— అధ్యక్షా. ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను. బడ్జెటులో ఆదాయం పెంచడానికి measures తీసుకుంటామని ప్రస్తావించారు. అందులో వ్యవసాయేతర భూములపై పెట్టణాలలో ఉన్నవాటిపై పన్నులు వేయాలనడం చాల ప్రశంసనీయంగా ఉన్నది. దానికొరకు ఆర్థికమంత్రి గారు అభినందనీయులు. ఎందుకంటే 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు భూములధర చాల తక్కువగా ఉండెను. అప్పుడది చదరపుగజం అర్ధరూపాయకు కూడా దొరకడానికి కష్టంలేకుండెను. అదే భూమి యిప్పుడు చదరపుగజం పది రూపాయలు పదిహేను రూపాయలు అయినది. ఆ భూమిధర పెరగడానికి భూమి యజమానులు కష్టపడినది ఏమీలేదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి, హైదరాబాదు రాజధాని కావడంవల్ల డిమాండు ఎక్కువయినది. డిమాండు ఎక్కువకావడము వల్ల ధరలుఎక్కువఅయినవి. దానిమీద ప్రభుత్వముపన్ను వేస్తోంది. అంటే Justified action అని నేను భావిస్తాను. Reduction of expenditure and austerity measuresని adopt చేసి 1963-64 లో ఒకకోటి రూపాయలు save చేయగలము అని చెప్పారు. అభినందించవలసిన విషయమే. Permanent secretariat Buildings విషయములో abeyance లో పెట్టామని అన్నారు. అది మంచి విషయమే. కాని బడ్జెటులో 5 లక్షలు provide చేశారు. Construction of quarters for Ministers అని 2 లక్షల 64 వేలు provide చేశారు. ఈ ఖర్చులు అనవసరమని మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న సెక్రటేరియట్ బిల్డింగ్సునే expand చేసి ఉపయోగించుకోవచ్చును.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— Postpone చేశాము అని ఇదివరకు మనవి చేశాను. బిల్డింగ్సు కట్టడానికొరకు roads వేశారు. ఆ రోడ్డు దగ్గర చిన్న culvert వుంది. దానికొరకు కేటాయించాముకాని బిల్డింగ్సు కొరకు కాదు.

శ్రీ బి. రామదేవ్:— ఈ amount లో ఇందులో include అయి వున్నదని నా మనవి. జంటనగరాలలో unemployment ను తగ్గించడానికి గత ములో 10 లక్షలు కేటాయించారు. ఈ సంవత్సరము రు. 67,100/-లు provide చేశారు కాబట్టి విశేషపరిస్థితులనుబట్టి 10 లక్షలు చాలదు. ఇంకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరము మాదిరి మునిసిపల్ కార్పొరేషన్‌కు 10 లక్షల రూపాయల గ్రాంటును Provide చేశారు. అది సరిపోదు అని నా మనవి. City expand అవుతోంది. కాల్పొరేషను యొక్క బాధ్యతలు ఎక్కువ అవుతున్నవి. కనుక గ్రాంటును ఎక్కువ చేయాలి. కార్పొరేషను కూడ తగిన ఆదాయాన్ని పెంచుకొంటున్నది. 1959-60 లో Property tax 42 లక్షలు వుంటే 1960-61 లో 53 లక్షలు అయింది. 1961-62 లో 60 లక్షలు అయినది. 1962-63 లో 68 లక్షలు అయినది. ఇలా gradual గా పెంచుకొంటున్నారు. కార్పొరేషన్ బడ్జెటు 10 సంవత్సరాల క్రితము 40 లక్షలు వుండేది. ఈనాడు ఒకకోటి 53 లక్షల 91 వేలువుంది. ప్రజలకు సౌకర్యాలు provide చేయవలసి వుంటుంది. కనుక గ్రాంటును ఎక్కువ చేయాలని నామనవి. గవర్నమెంటు కార్పొరేషనుకు కొంతమంది services ను lend చేస్తుంది ఆఫీసరుల establishment charges కొరకు 12½% of the income of the corporation ప్రభుత్వము తీసుకొంటుంది 2 కోట్లు బడ్జెటువుంటే 25 లక్షలు collect చేస్తున్నారు. Actual గా కార్పొరేషన్ 6 లక్షల 7 వేలు provide చేసినది కాబట్టి actual గా ఎంత అవుతున్నదో అంతే ప్రభుత్వము collect చేయాలని నామనవి. Surcharge on property tax కి సంబంధించి 1958 లో act pass అయినది. మునిసిపల్ ఆక్టు ప్రకారము ప్రతి సంవత్సరము assessment rigisters తయారుచేసి ప్రజలకు announce చేయడము అవసరము. అలాచేయక Act pass అయిన 4½ సంవత్సరాల తరువాత ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో మొదటిసారిగా ప్రకటించారు. 4 సంవత్సరాల tax వసూలు చేస్తున్నారు. అది సరియైన పద్ధతికాదు. Current year tax మాత్రమే వసూలు చేయాలని నామనవి. Old age pension కి సంబంధించి procedure ని short చేశాము అని speedy disposal జరుగుతుందని చెప్పారు. ప్రశంస నీయము. కలెక్టరునే sanctioning authority గా పెట్టారు. కలెక్టరు దగ్గర electocal rolls వుంటాయి. కాబట్టి age ని certify చేస్తాడు. కాని హైదరాబాద్ నగరము

యొక్క electoral rolls మునిసిపల్ కార్పొరేషన్ కమీషనరువద్ద వుంటాయి. ఈయన ఇక్కడ Returning officer. కనుక age ను గురించి verify చేయడము తహశీలునుంచి తీసివేసి కార్పొరేషనుకు అప్పచెప్పాలని sanctoining authority Finance Department కు ఇస్తే సౌకర్యముగా వుంటుందని. అలా rules ను మార్చాలని నామనవి. Dimocil Certificates, ముల్క్ సర్టిఫికెట్స్ కలెక్టరేటు లో issue చేస్తారు. అదికూడ కార్పొరేషనుకు అప్పగిస్తే బాగుంటుంది. ఇక Beggar problem చాల ఆందోళన కల్గిస్తున్నది. Erstwhile హైదరాబాదు ప్రభుత్వము 1941 లో Beggar Prevention Act ను pass చేసినది. అది ఎందుకు అమలుపెట్టబడలేదో తెలియదు. Beggar Homes కట్టించాలని కార్పొరేషనువారి కోరుతున్నారు. Central Government నుంచి aid తీసుకొంటున్నాము. అది వచ్చేవరకు ఇది enforce చేయవద్దు అని కార్పొరేషనుకు ప్రభుత్వము వారు వారిశారు ప్రతిరోడ్డుపైన లెవ్రసీ వున్న beggars కనపడతారు. కనుక దీనిని తొందరగా enforce చేయాలని నామనవి. Cow Slaughter Prohibition Bill ను 1960 లోనో 1961 లోనో introduce చేశారు. అది Select Committee కి refer అయినది. ఏమి అయినదో తెలియదు. వ్యవసాయమంత్రిగారు ఆ కమిటీఅధ్యక్షులు. అసెంబ్లీకి రిపోర్టును సమర్పించిచర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగుల retirement age 55 సంవత్సరాలనుంచి 58 కి రాజస్థాన్ ప్రభుత్వము పెంచినట్లు పత్రికలలో చూశాము అలాగే మన ప్రభుత్వము కూడ 58 సంవత్సరాలు చేయాలని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి:—అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలను సంపూర్ణంగా కాకపోయినా కొంతవరకు సమర్థిస్తున్నాను. అత్యవసర పరిస్థితిలో వారు ఈబడ్జెటు ప్రతిపాదనలు చేశారు. వారి భాధ్యత ఏమిటోకూడ నాకు తెలుసు. మనబడ్జెటు 118 కోట్లవరకూ చూపించారు. ఆదాయం వచ్చేపద్దులను పరిశీలిస్తే అనేక పన్నులు రైతాంగంమీద వేసినట్లు కన్పిస్తుంది ఎక్సైజ్ ద్వారా వచ్చేపన్నులు చూసినా రైతాంగంమీద ఎక్కువభారం పడుతున్నట్లు తెలుస్తుంది. ఇన్నిపన్నులు వారిపైన వేసినా వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేస్తున్నదా అనిచూస్తే చాలవరకు చేస్తున్నట్లే కన్పిస్తున్నది, కాని రైతులు పండించేపంటలకు ధరలు బాగా దిగిపోయి వారు

చాలా బాధలు పడుతున్నారని ప్రభుత్వదృష్టికి ఒకటి రెండుసార్లు తీసుకవచ్చినా వారు దానిని గమనించినట్లులేదు. కేంద్రప్రభుత్వంవారు నిర్ణయించిన ధరలనే మనప్రభుత్వం దృష్టిలోపెట్టుకొని ముందుకు పోతున్నది కాని రైతులు ఎంత బాధపడుతున్నారో గమనించటంలేదు. మిగతావి ఏలా వున్నా ముఖ్యంగా వరి, జొన్న, గోధుమ ధరల విషయంలో వారు చాలా బాధపడుతున్నారు. పన్ను యింకా హెచ్చుచేసినా ఈవిషయంలో వారికి సహాయం చేయకపోతే వారు అసంతృప్తికరంగా వుంటారు. ఇంతపెద్ద ఎత్తున కేటాయించిన పద్దులను చూస్తే మొత్తం ఎక్కువగావున్నా ఎక్కువ దుర్వినియోగం అవుతున్నది. ఏస్కీమును సకాలంలో వేయరు. సకాలంలో estimations వేయరు. ఎప్పుడు ఖర్చుచేయాలో అప్పుడు ఖర్చుచేయరు. అధికారుల నిర్లక్ష్యంవల్ల, మందగొండితనంవల్ల పనులు జరగటంలేదు. పరిపాలనలో ఇనెఫిషియన్సి ఏర్పడిందని అందరూ అంగీకరిస్తున్నారు. అయితే ఆ బాధ్యతను మంత్రులపై పెట్టటంలేదు. అధికారులమీద పెడుతున్నాను, మంత్రులపటిమ అధికారులమీద లేదా అనిపిస్తున్నది. నేను ముఖ్యమంత్రిగారికి ఒకమనవి చేయదలచుకొన్నాను. ప్రతిజిల్లానుండి ఒక యం. ఎల్. ఎ తో మొత్తం 20 మందితో ఒకబోర్డును ఏర్పాటుచేస్తే వారు అధికారుల మందగొండితనంవల్ల, నిర్లక్ష్యభావంవల్ల పనులు జరగటంలేదా, డబ్బు ఎంత ఎందులో దుర్వినియోగం అవుతున్నదో పరిశీలించి రిపోర్టు సమర్పిస్తారు. కనుక ఆబోర్డును వేయాలని కోరుతున్నాను. అట్లా ఒకబోర్డును వేయనంతకాలం ప్రభుత్వములో ఏమిజరుగుతుందో తెలియదని మనవిచేస్తున్నాను. అధికార దుర్వినియోగం, ఇనెఫిషియన్సి వుందని తెల్పటానికి ఒక ఉదాహరణ చెబుతాను. ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వంకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్స్ ఎన్ని admit చేస్తున్నారని చూస్తే చాల ఎక్కువ సంఖ్యలో వున్నట్లు తెలుస్తుంది. బోర్డు వేస్తే ప్రతినియోజక వర్గం నుండి వచ్చే ఫిర్యాదులు ముఖ్యమంత్రిగారికి అప్పుడప్పుడు తెలుస్తాయి. వారు ఆయాశాఖాధికారులను మందలించే అవకాశం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

ఇక విద్యుచ్ఛక్తి విషయంచూస్తే అపద్దుకు కేటాయించిన డబ్బు చాలా తక్కువగా వుంది. ప్రక్క రాష్ట్రాలయిన మద్రాసు మైసూరులలో చూస్తే చాల పల్లె net work పూర్తి చేసుకొన్నారు. అత్యవసర పరిస్థితులలో విదేశీ ద్రవ్య

మారకం కష్టంగా వుందని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. మరి ఇతర రాష్ట్రాలు ఎలా చేస్తున్నవో తెలియదు. వచ్చేసంవత్సరం అయినా పెద్ద మొత్తాలు electricity కి కేటాయించి రాష్ట్రాన్ని తొందరగా అభివృద్ధిలోనికి తీసుకరావటానికి కృషి చేయాలని కోరుతున్నాను.

ఇక, విద్యకు సంబధించి ఆపాలసీని ఒకసారి రివ్యూ చేయాలని కోరుతున్నాను. విద్యాస్థాయి పూర్తిగా పడిపోయింది. హైస్కూల్స్‌లో ఉపాధ్యాయులు లేరు. గ్రాడ్యుయేట్స్‌కు ఇచ్చేజీతాలు తక్కువ. అందువల్ల జిల్లాపరిషత్తులలోని schools కు గ్రాడ్యుయేట్సు ఎవరూ రావటంలేదు. వచ్చినా నాల్గు రోజులుండి వెళ్లిపోతున్నారు. వారు పాటిలో పనిచేయాలంటే 20, 30 రూపాయలు పెంచి వారి grade 150 రూపాయల వరకైనా పెంచాలని కోరుతున్నాను. ప్రాథమిక దశలో కూడ 2,500 మంది ఉపాధ్యాయులను తీసేశారు. ఒకప్రక్క ఉపాధ్యాయులను తీసివేయటం ఎందుకో తెలియటంలేదు.

ఇక—ప్రొహిబిషన్ కావాలని చెప్పేవారిలో నేను ఒకడ్ని. ఏవిధంగా కష్టపడి అయినా మనం ఆ 9 కోట్ల రూపాయలను సంపాదించుకోగలము. కనుక తెలంగాణాలో యింకా ప్రొహిబిషన్ వుంచక పోవటంవల్ల అన్యాయమని మనవి చేస్తున్నాను. కల్లులో హైడ్రోక్లోరైడ్ కలిపి అమ్మటంవల్ల చాలామంది అనారోగ్యంగా వుంటున్నారు. నర్సారెడ్డిగారు చెప్పినట్లు అది కేంద్రం పాలసీఅయినా మనముఖ్యమంత్రిగారు ఎన్ని ఇబ్బందులొచ్చినా దానిని గట్టిగా అమలు చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రాన్ని అభివృద్ధిచేసే కార్యక్రమాలలో ఇది ముఖ్యమైనదని గ్రహించి దానిపట్ల ఎక్కువ శ్రద్ధచూపి ప్రొహిబిషన్ గట్టిగా అమలు జరిపేటట్లు చూడాలని కోరుతున్నాను.

ఇక—జరిగేషన్ వర్క్సుకు చాలానే కేటాయించారు. మన plan కు సరిపోయేటంతగా కేటాయించకపోయినా దానికి కేటాయించిన డబ్బులోనే ఎప్పటికప్పుడు పనులు జరగటంలేదు.

ఆ పనులు జరగకపోవడం వల్ల అనేకమైన irrigation works అక్కడ అగిపోయి ఉన్నాయి. ఇక్కడ మన Houseలో ప్రశ్నల సందర్భంలో అడిగినా గాని, దానికి సరియైన సమాధానాలు రావడంలేదు. అది గౌరవనీయ స్పీకరుగారు

కూడా తెలుసుకొని ఉంటారు. మూడు, నాలుగు, అయిదు సంవత్సరాల్లో తర్వాత కూడా, estemates అట్లాగే పడిపోయినాయి. ఆకుంటలకు మరమ్మతులు లేవు. అయితే ఈ అత్యవసర పరిస్థితులలో వ్యవసాయ రంగంలో ముఖ్యముగా అధికాహారోత్పత్తి కావాలంటున్నారు. అటువంటి సమయంలో మనము వేసే నటువంటి estimates విషయంలో ఎప్పటికప్పుడు పనులు సాగకపోతే, ఈ అభివృద్ధి అనేది ఎట్లా జరుగుతుంది అనేది మనము ఒకసారి ఆలోచించుకోవాలి. ముఖ్యంగా ప్రభుత్వము యొక్క efficiency ని పెంచేకొరకు ఒక Boardతో లేక ఒక కమిటీతో తప్పకుండా ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఈవిషయంగురించి ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు పరిశీలన జరుపవలెనని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

డాక్టర్ బి. వెంకటలక్ష్మీనారాయణ (ఒంగోలు):—అధ్యక్షా, ఈసంవత్సరం ప్రతిసంవత్సరంవలెనే అనేకమందిసభ్యులుబడ్జెట్ను support చేశారు. కొంతమంది విమర్శించిమాట్లాడారు. కాని ఈబడ్జెటు అనేది వివిధంగా సాగిపోతున్నదంటే, ప్రతి సంవత్సరము ఎంతమంది ఎన్నికష్టాలు చెప్పుకొన్నా, ఎంతమొరపెట్టుకొన్నా, వినేవాళ్ళు లేకుండా సాగిపోతోంది. ఎన్నో విషయాలు వారిదృష్టికి తీసుకొని వస్తున్నా. వాటిని పట్టించుకొనేవాళ్ళులేరు. బడ్జెట్ sessionలో చెప్పుకొన్నప్పటికి ఆ చెప్పే విషయాలు నిజమా కాదా, మంచి ఉద్దేశంతో చెప్పినారా కాదా అని ఆలోచించేవారు కూడా లేకుండా పోతున్నారు. మంత్రిగారు war timeలో ఇది ఒక small cake అన్నారు. అది cake అనేబదులు ఒక మేడిపండు అంటే బాగుంటుందేమోఅని నాఉద్దేశం. ఈఖర్చువిషయంలో, ఒక్కొక్క డిపార్టుమెంటు తీసుకొని ఎక్కడెక్కడ ఎంత ఖర్చు పెడుతున్నారని చూస్తే చాల అనవసరంగా ఖర్చుపెడుతున్నారని తెలుస్తుంది. ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను. Co-operative Department ఆర్థిక మంత్రిగారిదే అనుకొంటాను. ఈ విషయం వారిదృష్టికి ఇంతకుముందు తీసుకొనివచ్చినాను. ఒంగోలులో ఒక పాలసొసైటీ ఉన్నది. అదిబాగా పనిచేస్తుందని, దానిని అభివృద్ధి చేయవలసిందని ఒక unionగా చేయవలసిందని రిజిస్ట్రారుగారు తెలియజేశారు. దానిమీద వారు కొన్ని సొసైటీలు ఏర్పాటుచేసి దానిని union గా చేయాలని application పెట్టుకొన్నారు. కాని ఈమధ్య ఆ D. R. గారు ఏ ప్రభుత్వంవారుడించో వారికి అనుకూలంగా చేసినారు. మెప్పుపొంది promotion సంపాదించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రవర్తిస్తూ ఉండినాను. ఒకరోజు ఆయనకు transfer అయితే వారు

తన అనుయాయుల చాలా phone చేయించుకొని అక్కడే retain చేయించుకొన్నారు. ఆ తరువాత వారము రోజులలో ఒకరోజు ఒంగోలుకువచ్చి false societies అన్నీ float చేసిదానిని ఒక union గాచేసి ఈ నాడుదా నిని నడుపుతున్నారు. అంటే, ప్రజల సొమ్ము ఏ విధంగా ఖర్చు చేస్తున్నారనే విషయం వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ విషయం గురించి నిన్న మంత్రిగారి దగ్గరకు representation కూడ వచ్చింది. ఒక Co-operative Bank నడుస్తూ ఉంటే, దానిని ఏ విధంగా విఫలం చేసి, అనుయాయుల చేతిలో పెట్టారనే ఉద్దేశంతో వచ్చి secret గా enquiry చేసి వారికి show cause అని notice ఇచ్చారు. మరి మంత్రిగారు, వీరు ఉభయులు నాకు కావలసిన వారు కాబట్టి దీంట్లో నేను ప్రవేశించవలసి యున్నది. కనుక ఈ అన్యాయాలను, అక్రమాలను తప్పకుండా విచారించి సక్రమంగా చేసినప్పుడే, మన మందరము సరియైన మార్గములో పోతామని మనవి చేస్తున్నాను. కనుక ఆ విషయం తిరిగి ఒకసారి వారికి జ్ఞాపకం చేస్తున్నాను.

ఇక war fund collections గురించి ప్రతి దినము మనము చూస్తున్నాము. అనేక మంది అనేక విధాలుగా చెప్పుతూఉన్నారు. మనము ఈ నాడు ఈ విధంగా వసూలు చేసిన డబ్బుతో యుద్ధమును చేయాలనా మన ఉద్దేశము, లేక ప్రజలలో ఒక విధమైన మనోభావాన్ని అభివృద్ధి చేసి వారు ఉత్సాహముతో దేశానికి పాటుపడాలని, దేశానికి తోడ్పడాలనే ఉద్దేశమా. మనము నిజంగా యుద్ధానికి సన్నద్ధం కావడం కొరకు, ఈ డబ్బు వసూలు చేస్తుండడం continue చేయదలచుకుంటే, మనము ఒక విధమైన నిర్ధారణకి రావడం మంచిది. ఇప్పుడేవిధంగా ఉందంటే ప్రభుత్వం collectors కు ఇది collect చేయమనిచెప్పటం, వాళ్ళు కాలేజీ లక్కు చెప్పడం, వాళ్లు ప్రజల వద్ద వారికి ఇష్టమున్నా లేకపోయినా ఇవ్వమని, అడగడం జరుగుతున్నది. నేను అడిగాను. కాశీభొట్లను ప్రజలు ఏమంటున్నారని ఏమి చేయమంటారండీ, కలెక్టరు ఏమో collect చేయాలంటున్నాడు, ప్రజలు దగ్గరకుపోయి ఎకరాకు ఇంత ఇవ్వాలన్నప్పుడు, వాళ్ళేమో ఇది బలవంతమా అని

అడుగుతారు. మరి బలవంతమా అంటే బలవంతము కాదు, అయినా collect చేయ మంటే బలవంతం కాక ఏమవుతుంది, ఈ విధంగా కాకుండా ఒక నియమితమైన పద్ధతిలో చేసుకోవడానికి ఒక శాసనం అయినా చేసుకోకూడదా అని కూడా అన్నారు. నిజమే, వారికి కూడా కష్టంగా ఉన్నది. ప్రజల దగ్గర బోయి అడ గాలంటే వారికి కూడా ఇబ్బందిగా వుంది. అందుకని మనము ఒక విధమైన పద్ధ తిలోకి రావడం మంచిది. ఏదో ఒక పది ఎకరాల లోపుగా ఉన్నవారివి అడగ కుండానో, 20 ఎకరాల ఉన్నవారి దగ్గర కొంత అని, 50 ఎకరాలు ఉన్న వారి దగ్గర ఇంత అని, ఈ విధంగా ఒక విధమైన rules పెట్టుకొని అందరు ఏకగ్రీవంగా ఒకే విధంగా collect చేస్తే బాగుంటుంది. ఇంకొక difficulty కూడా చెప్పారు. ఈ committees లో ఉండేవారు, ఒక ముఠావారు. ఆ ముఠా వారు ఆయా ఆఫీసర్లను వెంటతీసుకొని పోయి collete చేస్తారు. వర్తకులు దగ్గరకు పోయినప్పుడు Sales Tax Offizer ను, రైతు దగ్గరకు పోయినప్పుడు కాశీల్దారును పిలుచుకొని పోతున్నారు, వారి యెదుట ఆ వర్తకులు గాని, రైతులు గాని విధిలేక బాధపడుతూ ఒప్పుకొనవలసి వస్తుంది. సిమెంటులో కూలంటే 5 రూపాయలు ఇస్తేగాని అది ఇచ్చేదానికి వీలు లేకుండా ఉన్నది, బస్తా ఒకటికి 14 రూపాయలు చొప్పున మార్కెట్లు ఉన్నదన్నమాట. ఆ విధంగా కాకుండా అయిదు బస్తాల తరువాత, 10 బస్తాలకు 5 రూపాయలు ఇవ్వాలంటే తీరిపోతుంది. కనుక పర్మిట్లను ఈ విధంగా బాధపెట్టే బానిసంటె, తరువాత కొంతమంది దగ్గర తీసుకొని, కొంతమంది దగ్గర తీసుకోక ఈవిధంగా చేయడంకంటె ఏదోఒక నిర్ణీత మైన పద్ధతిని అనుసరిస్తే బాగుంటుంది. ఈ విషయం మనమందరము కూడా దీర్ఘంగా ఆలోచించవలసియున్నది. ఈ సందర్భంలో ఒంగోలులో, ఎవరినో arrest చేసిన విషయంగురించి మంత్రిగారు, లచ్చన్నగారుకూడా చెప్పారు. అదిఒంగోలులో కాదు, చిలుకలూరి పేటలోచేశారు. నాకుతెలుసు ఆ విషయము, చిలుకలూరి పేటలో ఒక వర్తకుని custody లో పెట్టారని నాకుతెలుసు.

శ్రీ కె. భ్రహ్మానందరెడ్డి :—మీరిద్దరు మాట్లాడుకొని ఏదో ఒక ఊరు చెప్పండి. మళ్ళీ ఇంకొక ఊరు అంటే ఇబ్బంది వస్తుంది.

శ్రీ బి. సత్యనారాయణ :— ఇద్దరూ మాట్లాడుకోవలసిన అవసరం లేదు. చిలుకలూరిపేట విషయం నేను అడుగుతూన్నాను. మీకు తెలిసినంత

వరకు చెప్పండి. --(Interruption)— చిలుకలూరి పేటలో వారిని arrest చేయలేదు. కాని custody లో పెట్టినారు. జైలులో పెడతామని బెదరించి పోలీసు వారు 200 రూపాయలు తీసుకొన్నారు, భోజనం విషయంలో కూడా 25 రూపాయలు కాజేసినారు ఈవిధంగా అతనిని custody లో ఎందుకు పెట్టారని నేనుదానిని పరిశీలించాను ఆయన అన్నమాట ఒకటే-"war అయిపోయిన తరువాత కూడా ఈ collections ఏమిటి" అని అన్నారట. దానికిగాను చేశారని విన్నాను. వారు ఆ మాట అనడం పొరపాటు, కాని దానికొరకు ఈ విధంగా జైలులో పెట్టినప్పుడు అది ప్రజలందరి దృష్టికి వస్తుంది. కాబట్టి ఇలాంటివి జరగకుండా, ఒక నిర్దిష్ట మైన పద్ధతిలో పోవాలని నేను మనవి చేస్తున్నాను. తరువాత ఈ డబ్బు, war fund కు collect చేసేటప్పుడు మనము ఏదో పొదుపు చేయాలని అనుకొంటున్నాము కాని ఈనాడు, చిన్న చిన్న విషయాలు చూస్తే మనము నిజంగా పొదుపు ఉద్యమంలో పోతున్నామా లేక ఏదో దర్జగా దుబారా చేస్తున్నామా అనే అనుమానం కలుగుతుంది. మాట్లాడితే అవుటు కాలుస్తారు. ఇదివరలో ముఖ్యమంత్రి గారు పర్యటనచేస్తే వారి పర్యటన గురించి, ఆ రోడ్లలో గుంటలలో అంతా తారు పోశారు. ఈ డబ్బు అంతా వృధాకాదా. ఈవిధంగా చేస్తారని అందరికిని తెలుసును. అటువంటి వృధాఖర్చు చేయకపోయినా ఫరవాలేదు. ఇక ప్రాజెక్టుల విషయం, నందికొండ ప్రాజెక్టు విషయంలో, కుడి కాల్వ విషయంలో అది ఎంత వరకు వస్తుందోనని రైతులుబాలా బాధపడుతున్నారు. ఎందుకంటే వారు కూలు తగ్గివ్వుకొని నీరు supply తీసుకోవడమో ఏదో ఒక నిర్ణయానికి రావాలి. దీన్నిగురించి మంత్రిగారిని అడిగితే మూసీ వరకు వస్తుందని అన్నారు. కాని ఈ మధ్యలో ఉన్నవారు ఏమి చేసుకోవాలి. ముందు కొన్ని సంవత్సరాల వరకు కష్టంగా ఉంటుంది, ఒక రకంగా వారు agricultural implementations improve చేసుకోవాలంటే ఏ విధంగా చేసుకోవాలి అనే బాధలో ఉన్నారు. ఎందుకంటే మూసీఆనకట్ట అనే ప్రాజెక్టును ప్రజలకు కట్టిస్తామని, దాని ద్వారా అయినూరు, వెళ్లటూరు వగైరా చెరువులకు నీళ్లు నింపిస్తామని 1952 సం॥ నుంచి వస్తి election time లోను దానికొలతలు వేస్తున్నారు. మొన్న elections అయిన తరువాత complete గా estimates చేశారు, కనుక ఆ project విషయం తేల్చుకొని ఏదోవిధంగా పూర్తిచేయాలని కోరుతున్నాను.

తదుపరి ఇప్పటికి invest చేసిన డబ్బుకు దాంవల్ల ఆదాయం ఎలావస్తుందో ఆలోచించుటలేదు. ఒంగోలు మంచి నీటి సరఫరా పథకం ఉన్నది. పైప్స్ వేశారు. అయితే ఒక ప్రాబ్లెమ్ వచ్చింది. బావులు తవ్వితే సరిపడినంగా ఊట రావటం లేదు Surface water తీసుకోవాలనుకున్నారు. Surface water తీసి filter చేస్తే సంవత్సరం పొడుగునా సరిపోతుందో, లేదో, అనేది ఉన్నది. కాని ఆ source of water తప్పితే ఇంకొక సోర్సు లేదు. ఇప్పటికి 24లక్షలు ఖర్చు పెట్టారు, ఇంకా 6 లక్షలు పని ఉన్నది. ఈ source of water గురించి వెంటనే decision తీసుకొని వెంటనే ఆ project పూర్తిచేసి దానిమీద వచ్చే ఆదాయం ఎందుకు పొందకూడదని మనవి చేస్తున్నాను. ఆ విషయం గురించి బాగా ఆలోచించి వెంటనే దానిని పూర్తిచేయవలసినదిగా కోరుతున్నాను.

మున్సబుకోర్టు విషయం ఉన్నది. అక్కడ రాజకీయాలు ఏ విధంగా పని చేస్తున్నవో చెబుతాను. అక్కడ నాలుగయిదు కోర్టు నాలుగయిదు స్థలాలలో ఉన్నవి. అందువల్ల, 1957లో కాబోలు, అవన్నీ ఒకే బిల్డింగులో ఉండాలని ఒక ఆసామితో జిల్లా జడ్జి ప్రభుత్వం తరపున అగ్రిమెంటుకు వచ్చారు. ఫలానా తీరుగా బిల్డింగును మరమ్మతు చేసి ఇవ్వాలన్నారు. తదుపరి రాజకీయాలు వచ్చినవి. కొంతమంది అక్కడ నుంచి కోర్టును shift చేయకూడదని అన్నారు. కొంతమంది వ్యక్తులు వెళ్లి మంత్రులను పట్టుకొని ఆ బిల్డింగులోకి shift చేయకుండ Sub Collector Bungalow పెద్దదిగాఉన్నదని, దానిలో అన్ని కోర్టు పెట్టుకోవచ్చునని, ఆ బిల్డింగు మీద డబ్బు వృధా అని మానుకొన్నారు. అక్కడకు మార్చలేదు. ఇంతలో, ఆ బిల్డింగ్ మరమ్మతు చేసిన ఆయన నోటీసు ఇచ్చాడు. ఇన్నాళ్ళూ ఆ బిల్డింగ్ ఊరికే ఉన్నదని నోటీసు యిచ్చారు. మంత్రిగారికి కూడా కాగితం వచ్చింది. అపరాధపు అమౌంటు ప్రభుత్వం 10 వేల రూపాయలు కట్టుతున్నారు. అది అంతా రాజకీయాలవల్ల వచ్చిందని, చిన్న విషయాలలో కూడ ఈ విధంగా దుబారా ఎక్కువ జరుగుతోందని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థం):— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ ఖర్చు చేస్తామని ప్రభుత్వం చెప్పినదానికి

సంపూర్ణంగా అభినందిస్తున్నాను. ప్రస్తుతం బంగారం కంట్రోలు పెట్టుట వల్ల భారత దేశం మొత్తంమీద లక్షలాది జనానికి కొన్ని వృత్తులు పోయాయి. సామాన్య వేద పర్జానీకం తుది, అరఖులం, బంగారం ఉంచే తాకట్టుపెట్టి నిత్య జీవితాలు జరుపుకొంటున్న వారు దీని వల్ల చాలా దెబ్బతిన్నారు. రెవిన్యూ కలెక్షన్ను సమయంలో సామాన్య రైతు అప్పటికప్పుడు డబ్బు కట్టుకోలేక బంగారం ఉంచే పట్టుకొని విజయనగరం మొత్తంమీద తిరిగితే ఎక్కడా డబ్బు దొరకలేదు. సామాన్య రైతులు, స్వర్ణకారులు ఎక్కువ ఆందోళన చెందుతున్నారు. తక్షణం కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు చేసి కనీసం ఇంత వైట్ (wt.) అని పెట్టి నిర్ణయం చేస్తే బాగుంటుంది. ప్రత్యేకంగా వర్కర్సు విషయం ప్రాధాన్యం ఇవ్వటం మంచిదని భావిస్తున్నాను.

విశాఖపట్టణం జిల్లాలో కొద్దోగొప్పో, మైనర్ ఇరిగేషన్ పనులు జరుగుతున్నవి. దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. విజయనగరం తాలూకాలో రామతీర్థం నియోజక వర్గం మొత్తం మీద రెండు స్కీమ్సు ఉన్నవి. చంపావతికి లింగవలస ఉన్నది. అక్కడ అడ్డు కట్ట కడితే ప్రజలు కూడా ఉత్సాహంగా ఉన్నారు. శ్రమదానం చేసి కాలువలు ప్రవ్వుకొంటామంటున్నారు. 1 లక్ష రూపాయల ఖర్చుతో 5 వేల ఎకరాలు పండటానికి అవకాశం ఉంది. గడిగడ్డ అనే స్కీము ఉన్నది— 3 లక్షల రూపాయలతో తయారవుతుంది. ఈ రెండింటి కింద 25 వేల ఎకరాలు రెండు పంటలుకూడ పండుతాయి. గౌ. ఆర్థిక మంత్రి గారు విజయనగరం తాలూకాను దృష్టిలో పెట్టుకొని ఈ రెండు స్కీములను అమలు చేస్తే ఎంతైనా కృతజ్ఞతాభి వందనాలు చేస్తాము. ప్రజలలో అక్కడ శాసనసభ్యుల ఆధ్వర్యాన అయితేనేమి, కాంగ్రెసుపార్టీ ఆధ్వర్యాన అయితేనేమి ఎక్కువ బలం చేకూడటానికి అవకాశం ఉంటుంది.

ప్రభుత్వ సిబ్బందికి ఎక్కువ ఖర్చు అవుతోంది. దానికి కారణం అదనపు సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. P.W.D. Works లో ఇంజనీయిరు తరగతుల, ఆఫీసర్లు ఉన్నారు.— Special Engineer, New Special Engineer P.W.D. Engineer, Divisional Engineer, Superintending Engineer. అయిదు తరగతులవారున్నారు. ఎవరివద్దకైనా వెళ్లి కాంట్రాక్టరిట్టగడ్డ ప్లాను తీయమంటే నేను కాదని వాళ్ళు, వారు కాదని వీరు, మధ్య ఉమ్మడిగా పోతోంది. ఎక్కువ ఆదనపు సిబ్బంది ఉండుటవల్లనేమో, ఎక్కువ ఖర్చు అవుతుందేమో ననుకుంటున్నాను, మన ఆదాయానికి తగినట్లు ఖర్చు పెట్టితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

హరిజనుల తాలూకు కార్యక్రమాలు ప్లానింగ్ వచ్చిన లగాయతు కొంచెం

చల్లగిలిండేమోనని భావిస్తున్నాను. నేను 24 గంటలూ గ్రామాలలో తిరిగే మని షిని. M.L.A. గా ఉండినా, సామాన్య కాంగ్రెసు వర్కరుగా ఉండినా, నాకు నిత్యజీవితం ఈ పనే. ప్రతి గ్రామం తిరుగుతూ ఉంటాను. విజయనగరం తాలూ కాలో నేను 10 సంవత్సరములుM.L.A.గా వుండి ఇళ్ళ స్థలాలకొరకు నా చేతు లతో దరఖాస్తులు వ్రాసి ఇచ్చాను. నాలుగయిదు గ్రామాలలో ఇళ్ళ స్థలాలకు ఎస్టిమేట్సు వగైరాలు Social Welfare Office లో ఉన్నవి. కాని పట్టాలు ఇవ్వటంలేదు. డబ్బులేదని అంటారు. Social welfareకు గ్రాంటు యిచ్చిన డబ్బు సిబ్బందికి ఖర్చు అయిపోతోంది. సిబ్బందిని తగ్గిస్తే మంచిదనిభావిస్తున్నానుe Social welfare work ఇక ముందయినా చురుకుగా జరిగేట్లు చూస్తారని గా. మంత్రిగారి ఆధ్వర్యంలో ఎక్కువ బాగా జరుగుతుందని ఆశిస్తున్నాను

బండి ఎడ్లకు లోన్సు ఇస్తున్నారు, ఇప్పుడు పోయిందని అనుకుంటాను. బావులు త్రవ్వటానికి డబ్బు ఇస్తున్నారు. దాని విషయంలో కొంత జాగ్రత్తగా ఆలోచించాలి. గత అసెంబ్లీలో చీఫ్ మినిష్టరుగారు ఒకప్రకటన చేసారు. Non-taken over గ్రామాలు ఉన్నవి. రామతీర్థం నియోజకవర్గంలో 130గ్రామాలు ఉంటే కనీసం 40,50, గ్రామాలు non-taken over గ్రామాలు ఉన్నవి అక్కడ ప్రభుత్వం ఆధ్వర్యాన శిస్తులు వసూలు చేస్తున్నారు. రూపాయికి 4 అణాలు కమీషన్ ఇస్తున్నారు.

Mr. Speaker:—Mr. Punniah, please don't read newspapers in th House.

శ్రీ జి. సూర్యనారాయణ:— అటువంటి శిస్తులు వసూలు చేసినచోట చెరువులు మరమ్మతులు చేయించి, వ్యవసాయమునకు నూతులు త్రవ్వించిన బాగుంటుందని ఆశిస్తున్నాను. రామతీర్థం నియోజకవర్గంలో అటువంటివి 14 గ్రామాలు ఉన్నవి అక్కడ నూతులకు దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని non-taken over గ్రామాలలో ఇవ్వటానికి వీలు లేదని అంటున్నారు. అక్కడ మరి ఏ యితర నీటి వనరులు లేవు. కనీసం అక్కడ వ్యవసాయ నూతులకు అనుమతి ఇచి. కాంక్షన్ చేస్తే నూతికి నాలుగయిదు ఎకరాలుపండించుకొనుటకు వీలుగాఉంటుంద్ది తప్పకుండ ఈ కార్యక్రమాలలో ముందంజ వేస్తారని ప్రభుత్వం మూరదృష్టితో ఆలోచించి సక్రమ పరిస్థితిలో కార్యక్రమం నడిపిస్తారని ప్రభుత్వాన్ని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. గురుస్వామి రెడ్డి :—అధ్యక్షా, ఈనాడు ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ అత్యంత నిరాశాజనకంగా ఉందని చెప్పక తప్పదు. నిరాశాజనకమే కాదు; చాలా బాధాకరంగా కూడా ఉన్నదని చెప్పవలసి ఉంది. ఈ బడ్జెట్‌లో రెవిన్యూ పద్దులో 10 లక్షల రూపాయలు మిగులు చూపించినప్పటికీ పెట్టుబడి కాతాలో దాదాపు 9 కోట్ల 70 లక్షల రూపాయల లోటు కనుపిస్తున్నది. ఈ బడ్జెట్ ప్రజలకొరకు ఎక్కువపనులు చేయటానికిఉపయోగించకపోగా, మరలమరో పద్ధతిలో ప్రజలమీద కొత్త పన్నులు వేయటానికి మాత్రమే ఉపయోగిస్తుందనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. అమ్మకంపన్నునుపెంచటంద్వారా, పట్టణాలలో వ్యవసాయేతరభూములపై పన్ను విధించటం ద్వారా, నీరా అమ్మకంలో కొన్నిక్టు దిట్టాలుచేయటంద్వారా యీ లోటును కొంతవరకు భర్తీ చేసుకోవచ్చునని ఆర్థిక మంత్రిగారు తెలియజేశారు. మనం ఇటీవల సవరించిన మోటారుబళ్ళ టాక్సేషన్ చట్టంద్వారా, అమ్మకపన్ను పెంచటంద్వారా దాదాపు రెండు కోట్ల రూపాయలు రావచ్చునని అంచనా. మిగిలిన ఏడెనిమిది కోట్ల రూపాయలు మరల ఏదో ఒక పద్ధతితో ప్రజలపై పన్నుల భారం మోపటానికే యీ బడ్జెటు సూచిస్తున్నదనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. ఈనాటి ప్రజల, రైతుల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం గమనించటంలేదు. పోయిన సంవత్సరం విపరీతమైన పన్నులభారం రైతాంగంమీదమోపారు.సంవత్సరానికి 7కోట్ల రూపాయల పన్నులభారం రైతాంగం మీద విధించారు. మళ్లీ 7,8 కోట్లు రూపాయల పన్ను అదనంగా విధించటానికి సిద్ధమవుతున్నారు, ఒక ప్రక్కవారికి యీ అదనపు పన్నులు చెల్లించటమే బాధాకరంగా ఉండగా, మరొకప్రక్క వారినుండి బలవంతంగా విపరీతంగా రక్షణ నిధి వసూలు చేస్తున్నారు. రైతాంగం నుండి ఎకరానికి ఇంత అని నిర్బంధంగా రక్షణనిధి వసూలు చేస్తున్న ఘటనలు కూడ ఉన్నవి. నెల్లూరు జిల్లాలో పొదిలి, దర్శి, కనిగిరి, ఉదయగిరి లాంటి తాలూకాలలో ఉన్న రైతాంగం బక్కచిక్కిన వారు. అక్కడ యీ సంవత్సరం సకాలంలో వర్షాలు లేక, పంటలు దెబ్బతిన్నవి. మెట్టభూమిలో పండే కాయధాన్యాలు, ప్రత్తి, మిర్చి మొదలైన వ్యాపారధాన్యాల వల్లనే అక్కడి రైతులకు డబ్బువస్తుంది. కాని యీ సంవత్సరం యీ మెట్టపంటలు, కాయధాన్యాలు దెబ్బతినటం జరిగింది. వర్షాలు అధికం అవటంవల్ల సజ్జకంకెలు దెబ్బతినటం, కంకులు తడిసి మొలకలెత్తటం జరిగింది. సజ్జపైర్లు పూర్తిగా దెబ్బతిన్నవి. ఎక్కువ వర్షాలవల్ల సకాలంలో పైరులు పండక పంట దెబ్బతిన్నది. దానివల్ల మెట్టతాలూకాలలో ఉన్న రైతాంగం విపరీతంగా బాధలు పడుతున్నారు. మనం వారిపై రుకి 75 న.పై. అదనంగా పన్ను

పెంచాము. అది వారు చెల్లించాలి. ఇంకా బకాయిలు చెల్లించాలి. గోరుచుట్టుపై రోకలిపోటన్నట్లు, వారినుండి నిర్బంధంగా రకణ నిధి వసూలు చేస్తున్నారు. కలెక్టర్స్ గ్రామాధికార్లకు సర్క్యులర్స్ పంపించి, నోరులేని రైతులమీద దండయాత్రసాగించి, వారినుండి నిర్బంధంగా రక్షణనిధి వసూలు చేయటం సరైంది కాదని మనవిచేస్తున్నాను. రకణనిధి ఇవ్వటానికి మన రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రాంతాలవారున్నారు. జమీందార్లుఉన్నారు. మహారాజులు ఉన్నారు. మా నెల్లూరుజిల్లాలో. నెల్లూరు తాలూకా, కొవ్వూరు తాలూకా, గూడూరు తాలూకాలలో మైకా టనర్సు ఉన్నారు. వారివద్ద ఎందుకూ ఖర్చు పెట్టటానికి వీల్లేనంత డబ్బు నీవ ఉన్నది. వాళ్లు నెల్లూరువచ్చి పదిలకులు, 20 లకులు పెట్టి అందంగా బిల్డింగ్సు కట్టిస్తున్నారు. అట్లాంటివారు దేశంతో ఉండగా, అటువంటి వారి వద్దకు పోకుండా నోరులేని రైతాంగంమీద దాడి చేయటం శ్రేయస్కరం కాదని మనవి చేస్తున్నాను. మన నైజాం నవాబుకు ప్రతి సంవత్సరం 75 లకుల రూపాయలు పెన్షన్ ఇస్తున్నాము. ఆయన వద్ద ఎంత డబ్బు ఉన్నదో ఎవరికీతెలియదు కొన్ని కోట్ల రూపాయలు ఉన్నదని అనుకొంటున్నాము. ఆయన రకణ నిధికి డబ్బు ఇవ్వమని అంటే రెండు లకుల కంటె ఎక్కువ ఇవ్వలేనని చెప్పినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఊరుకొన్నది? అతనినుండి బలవంతంగా ఎందుకు డబ్బు వసూలు చేయకూడదు? అతని నుండి బలవంతంగా వసూలు చేయటానికి వీలులేదని కేంద్రప్రభుత్వం చెప్పింది. పెద్దవాళ్ళ నుండి, డబ్బు గలవారినుండి బలవంతంగా రక్షణనిధి వసూలు చేయకూడదుగాని—నోరులేని రైతుల నుండి మాత్రం నిర్బంధంగా వసూలు చేయటం సబబా అని అడుగుతున్నాను. ఎకరానికి ఇంత అని ఆ చామాపా ప్రకారం రకణ నిధి వసూలు చేయమని ఏ చట్టం ప్రకారం గ్రామాధికారులకు సర్క్యులర్స్ జారీ చేశారో విచారించటానికి యీ మంత్రులు గాని, ప్రభుత్వం గాని ఎందుకు పూనుకోవటంలేదో అర్థం కావటంలేదు. ఆర్థిక మంత్రి గారు, ముఖ్యమంత్రిగారు కలెక్టర్స్‌ను పిలిపించుకొని మాట్లాడి, ఆక్కడ ఇలాంటి దౌర్జన్య పద్ధతులు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రెండు మాసాల క్రితం ముఖ్య మంత్రిగారు ఇరిగేషన్ శాఖా మంత్రిగారు దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలు పర్యటన చేశారు. వారు వచ్చినపుడు, ఆక్కడ పంటలు ఎలా దెబ్బ తిన్నవో ప్రజలు వారికి చెప్పుకొన్నారు. ఆ సందర్భంలో మంత్రులు "మీ వద్దనుండి బలవంతంచేసి రక్షణనిధి వసూలు చేయమని మేము చెప్పటం లేదు'

మీ దేశభక్తి ముఱువు చేసుకోటానికి ఉడుతాభక్తిగా కొంత ఇవ్వండి, డబ్బు ఇచ్చే ప్రాంతాలు ఉన్నాయి. డబ్బు ఇచ్చే మహారాజులు ఉన్నారు మీరు బాధపడి ఒలవంతంగా ఇవ్వవలసిన అవసరం లేదు". అని ఆనాడు ప్రజలందరికీ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌లో చెప్పారు. ఆ విధంగా చెప్పి వెళ్ళిన పదిరోజులలోపలే కలెక్టర్ దగ్గర నుండి గార్నిమాధికారులకు సర్క్యులర్స్ వస్తూంటే—దాని లోగుట్టు ఏమిటోఅర్థం కావటంలేదు. మంత్రిగారు వెంటనే టెలిగ్రామ్ ఇచ్చి అయినా కలెక్టర్స్‌కు చెప్పి యీ దౌర్జన్యవద్ధతులను, బలవంతంగా వసూళ్ళుచేయటాన్ని ఆపించటానికి పూనుకోవాలని నేను మరీమరీ విజ్ఞప్తిచేస్తున్నాను. ఆ మెట్టభాలూకాలలో రైతులు మోటభావిలో నేద్యం చేసి సజ్జ రాగి లాంటి పంటలు పండిస్తారు. ఆ పంట మీద వచ్చే డబ్బు తప్ప వారికి ఇంకే ఆదాయం లేదు. వర్షాలులేక, పంటదెబ్బతింటే వారికి ఆదాయం ఎట్లా వస్తుంది? అప్పుడు వారి పరిస్థితి ఏమిటి? అన్నది ఆలోచించాలి. రైతు తనకున్న చిన్న ఇంట్లోనే ఎద్దులు కట్టుకోవాలి. అక్కడే గొర్రె పిల్లలు కట్టుకోవాలి. అక్కడే మంచాలు వేసుకొని పండుకోవాలి. పెళ్ళి గుడ్డ ఏమిటో ఎరుగని రైతాంగం మీద పన్నుల భారం అధికం చేసి వారినుండి నిర్బంధంగా రక్షణనిధి వసూలు చేయటం ఏ విధంగా సబబో ఆలోచించమని మనవిచేస్తున్నాను. ఈ మధ్య కేంద్రమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారిగారు మాట్లాడుతూ మనం పన్నులు ఎగవేతను అరికట్టి కట్టుదిట్టంగా వసూలు చేస్తే అదనంగా పన్నులు వేయవలసిన అవసరం లేదని చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్ ఆడిట్ కమిటీవారు చట్ట రీత్యా మదింపు చేయవలసిన దానికంటెకూడ పన్నులు తగ్గించటం వల్ల దాదాపు 125 కోట్ల రూపాయలు నష్టం వస్తున్నదని చెప్పారు. పన్నులు ఎగవేతవల్ల 203 కోట్ల రూపాయలు నష్టంవస్తున్నదని చెప్పారు. మనంగట్టిగా, కట్టుదిట్టంగా ఇప్పుడు ఉన్న పన్నులే సక్రమంగా వసూలు చేస్తే అదనంగా 378 కోట్ల రూపాయలు ప్రభుత్వమునకు వస్తుంది. దేశం మొత్తంమీద వసూలైన రక్షణ నిధి 45 కోట్ల మాత్రమే. 373 కోట్లు యీ విధంగా వృథాగా పోతుంటే ప్రభుత్వం దానిని గురించి శ్రద్ధవహించదు కాని, పేద రైతాంగం నుండి మాత్రం నిర్బంధంగా రక్షణ నిధి వసూలు చేస్తున్నది. వారినుండి నిర్బంధంగా ప్రభుత్వంవసూలు చేయటానికి పూనుకోవటం ఏ మాత్రం సరైంది కాదని నేను మరీమరీ నొక్కి చెబుతున్నాను.

ఈ నాడు రైతాంగం మీద ఈ భారాలన్నీ ఒకప్రక్క ఉంటేఉన్నాయి, రెండవ వైపున రైతాంగాన్ని లంచగొండి విధానం పీక్కుతింటున్నది. ఉదాహరణకు Forest department తీసుకోండి. Forest లోకి మేకలు వెళ్ళకూడదు. మేకలు వెడితే forest నాశనమై పోతుంది అని చట్టంచేశారు. కాని ఆచరణలో ఈనాడు మేకలు వెళ్ళకుండా ఉంటున్నాయా? మేకలన్నీ ఏమైనాయి? ఎక్కడకైనా పోయినాయా? మేకలన్నీ forest లోకివెడుతూనే ఉన్నాయి. అక్కడ మేపుకుంటూనే ఉన్నారు ఏమిటి దీనిలో గుట్టు? లంచాలు యిచ్చుకుంటున్నారు. మేపుకుంటున్నారు ప్రభుత్వం చేసిన చట్టం ఏవిధంగానైనాforests కు ఉపయోగపడిందా? అంటే అట్లా లేదనేది స్పష్టంగా అర్థంఅవుతున్నది. అలాగే కట్టెలు తెచ్చుకో కూడదు అన్నారు. ఈనాడు కట్టెలు తెచ్చుకోకుండానే ఉన్నారా? కట్టెలు లేకుండా వంట చేసుకుంటున్నారా? అన్ని గ్రామాల నుంచి బండ్లకు బండ్లు కట్టెలు తోలుకు తెచ్చుకుంటూనే ఉన్నారు. ఏమిటి యిది? లంచాలు యిస్తున్నారు, తోలుకు తెచ్చుకుంటున్నారు. కనిగిరి తాలూకా పెద్ద చెరువులపల్లి గ్రామంలో ఒక coup ఉన్నది, ఆ coup ప్రతి సంవత్సరం వేలం పాట వేయడానికి పిలుస్తారు. వేలం పాటకు ఎవరూపోరు. కారణం ఏమిటి? ఆ coup లో కట్టెలు లేవు. ముందుగానే లంచాలు యిచ్చుకొని తోలుకు తెచ్చుకున్నారు. కట్టెలు ఉంటేగదా వేలంపాట పాడడానికి, ఈ విధంగా 4, 5 సంవత్సరాలుగా అక్కడ వేలంపాటలు లేకుండా ఎవరూ పాడడంలేదు అని ప్రోసివేసే పద్ధతిలో తయారైంది. Forest లో నుంచి నెత్తిమోపులు తెచ్చుకోంటున్నారు. నెత్తిమోపులు తెచ్చుకోకూడదని చట్టం ఉన్నది. కాని తెచ్చుకోకుండా ఉంటున్నారా? ఎట్లా వస్తున్నాయి వాళ్ళకు? లంచాలు యిచ్చుకొని తెచ్చుకుంటున్నారు. ఈ విధంగా రకరకాలైన పద్ధతుల ద్వారా forest department చేస్తున్నటువంటి అవినీతి యింతింత అని చెప్పడానికి వీలులేదు. ఈ భారం మాత్రం రైతాంగానికి చాలా బాధాకరంగా ఉన్నది. పట్టా భూములలో పంటలు పండక చౌకలు వేసుకొని ఆ చౌకలు అమ్ముకొని బ్రతుకుదాము అనుకుంటే ఆ చౌకలు కూడా తోలుకు పోవడానికి వీలులేకుండా ఉన్నది. "మీకు పీసాలు లేవు. జిల్లా headquarters కు వెళ్లి పీసాలు సంపాదించి తెచ్చుకోండి. అప్పుడు గాని మీ కట్టెలు తోలుకుపోవడానికి వీలులేదని నిర్బంధిస్తున్నారు. జిల్లా headquarters కు వెళ్లి 10 రోజులు ఉండి 200, 300 తగలేసి పీసాలు తెచ్చుకుంటే— సమయానికి కట్టెలు తోకపోతే·

మనం తెచ్చుకొన్న వీసా time expire అయిపోయినట్లయితే మళ్ళీ యథాప్రకార సిద్ధిరస్తు' అవుతుంది. అందువల్ల రెండుమూడువందలు యిస్తే సరిపోతుందనే పద్ధతిలో ఈ విధంగా తయారైనారు. ఈ డిపార్టుమెంటేకాదు. రెవిన్యూ డిపార్టుమెంటుకూడ వేదప్రజలకు పట్టాలు యిచ్చేటప్పుడు గ్రామాధికారులు మొదలుకొని రెవెన్యూ ఇనస్పెక్టర్లు, తాసిల్దార్లవరకు ఒక application కు 100, 150 రూపాయలు వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కనిగిరి తాలూకాలో చాలమంది ఈ డబ్బు యిచ్చుకోలేనందువల్ల పట్టాలు పొందలేక పోయినారని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ సి. గంగిరెట్టి (అల్లవరం):—అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన 63-64 budgetను నేను సంపూర్ణంగా ఆమోదిస్తున్నాను. ఈ క్లిష్ట పరిస్థితులలో 10 లక్షలు మిగులు budget కనబరచిన గౌరవ ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తున్నాను. మా తూర్పు గోదావరి జిల్లా గురించి కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తేవాలను కొంటున్నాను. 62వ సంవత్సరంలో V. W. D. మంత్రి గారు ధవళేశ్వరం వచ్చినప్పుడు గోదావరిపైన barrage నిర్మాణం విషయంలో సంప్రదింపులు జరిపారు. Central Government వారు రెండవ రైలు bridge ని నిర్మాణం చేస్తున్నారు. దానితో కలిపి barrage కూడ వచ్చేటట్లు ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందనే సూచనలు ధవళేశ్వరంలో చేయడం జరిగింది. రెండవ bridge ని నిర్మాణం చేయడంకోసం Central Government వారు sanction చేశారు. అంచేత barrage నిర్మాణాన్ని కూడ దానితో కలిపి మన ఆంధ్ర ప్రభుత్వం వారు చేస్తే Central Delta లో ఉండే ఆయకట్టు కంతటికి సంపూర్ణంగా రెండవపంటకు నీరు లభించి అధికాహారోత్పత్తి సాధనకు సదుపాయంగా ఉంటుందని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కష్టం వచ్చినా, సుఖం వచ్చినా ఒకదానితోనే పరిసమాప్తి కాదనే ఆర్యోక్తి ఉండనే ఉంది. మిత్రద్రోహం గాను, కృతఘ్నత గురు ఎఱుక మూలంగాను, దైవికంగాను కష్టాలు ఎదుర్కొవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ము డవ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టుకోవాలనుకున్న 305 కోట్ల రూపాయలలో లోపించిన డబ్బును సాధించుకోవలసిన బాధ్యత మనమీద ఉన్నది. అందు చేత గత సమావేశంలోనే తీసుకువచ్చిన Land Revenue Additional Assessment Billద్వారా రైతుల పైన కొంత పన్నుల భారం పడ్డది.

Central Delta లో ఉండే రైతుల పైనేనే ఎక్కువగా పడ్డది అనే విషయాన్ని నేను వేరే చెప్పనక్కరలేదని నేను భావిస్తున్నాను పన్నుల భారం యిట్లా ఉండగా నమ్మకద్రోహం మిత్రద్రోహం మూలకంగా మన ప్రక్కన ఉన్నటువంటి దేశంతో యుద్ధం రావడం దేశాన్ని రక్షించుకోవలసిన సమస్య ఏర్పడడం, రక్షణ నిధికి డబ్బును సేకరించవలసిన పరిస్థితి ఏర్పడడం, తూర్పు గోదావరి జిల్లాలో సెంట్రల్ డెల్టాలో ఎక్కువగా డబ్బు వసూలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడడం యిది రెండవ యిబ్బంది. ఇక మూడవది దైవికంగా వచ్చిన యిబ్బంది. ఈ సంవత్సరం ప్రమాదకరమైనటువంటిది, కని విని ఎఱుగనటువంటి యిబ్బందిని ఎదుర్కోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి అతివృష్టివల్ల సెంట్రల్ డెల్టాలో పంటలన్నీ సగానికన్నా తక్కువగా పడిపోయినాయని చెప్పినా ఆశ్చర్యపడలేదని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. చిన్న చిన్న పనుల మీద కొద్ది లక్షలు ఖర్చు పెట్టడం జరిగితే ఈ నాడు దేశరక్షణకు కావలసిన అధికాహారోత్పత్తి సాధనకు మా central delta మాపింగా ఉంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మురుగు కాలవలు వేనాడోత్రవ్వడం మూలంగా పూడిపోయి మెరకలు పడిపోయి అతివృష్టిమూలంగా ఏర్పడిననీరు పోక, చేలు మునిగిపోయినట్టు వచ్చింది. P.W.D. మంత్రి గారికికూడ తెలుసు. Chief Engineer గారి బల్లపైన ఉన్నదని నేను భావిస్తున్నాను—ఇందుపల్లి పంట కాలవ స్కీము దాదాపు 2,3 లక్షల రూపాయలతో పూర్తిచేసి ఆ కాలువపూర్తి అయితే కొన్నివేల ఎకరాలు సాగులోనికి రావడానికి అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను. నిమ్మకాయల కొత్తపల్లి పంటకాలవ స్కీము కొరకు మొన్ననే 20 వ తేదీన tender పిలవడం జరిగింది. మొట్టమొదటగా మాకు చేసిన మహోపకారానికి P. W. D. మంత్రిగారిని తమ ద్వారా అభినందిస్తున్నాను. ఇందుపల్లి పంట కాలువ కూడ పూర్తి చేసినట్లయితే Central Delta లో చాలవరకు భూమి సాగులోకి తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. గోపారలంక ఏటిలాకు, ఇందుపల్లిలాకు, ఈ రెండు లాకులు కొన్ని లక్షల రూపాయలతో అయ్యేటటువంటి పనులు. కోట్లు అవసరం లేనటువంటిపనులు. గోదావరి బ్యారేజికోట్లమీదఉన్నవిషయం. Central Government తో సంబంధం కుదుర్చుకోవలసిన సమస్య. కొన్ని లక్షల రూపాయలతో ఈ నీటి వనరులు ఏర్పాటుచేస్తే రైతులకు చాల సదుపాయంగా ఉంటుందని నేను తమ ద్వారా ప్రభుత్వానికి ఆర్థికశాఖ మంత్రి గారికి సూచిస్తున్నాను Budget

లో మత్స్య పారిశ్రామికుల కొరకు ఆర్థిక మంత్రి గారు 52 లక్షల రూపాయల చిల్లర కేటాయించారు, వారికి మర పడవలు యిచ్చారు. నైలాన్ నూలు supply చేశారు. సకాలంలో చేపలు తీసుకుపోయి అమ్ముకోవడంకోసం వాన్‌లు కూడ యిచ్చారు. మా Central Delta లోనే మత్స్య పారిశ్రామికులు ఎక్కువగా ఉన్నారు. బంగాళాఖాతం మా area కు చుట్టూ ఉండడం మూలంగా సముద్రపు ఒడ్డునే వారు ఎక్కువగా కాపురం ఉండడం జరుగుతూ ఉన్నది. వారికి వాన్‌లు supply చేశారు గాని మార్గాలు supply కాలేదని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. 4,5 బ్రిడ్జిలు పూర్తి అవడం జరిగితే మత్స్య పారిశ్రామికుల కోసం కేటాయించిన డబ్బు వారికోసం ఖర్చు చేసినప్పుడే అనుకొన్న సదుపాయాలు చక్కగా ఫలిస్తాయని తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను

(*Mr. Deputy Speaker in the Chair*)

అధ్యక్షా, సహకార విషయము గూర్చి కొద్దిగా మనవి చేస్తాను. మా సెంట్రల్ డెల్టాలో ఒక సెంట్రల్ బ్యాంకువుంది. దానికి మా సెంట్రల్ డెల్టా లోని మూడు తాలూకాలలో దాదాపు 200 అపెక్సు సొసైటీలు, ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలు పనిచేస్తున్నవి. ఈ కో-ఆపరేటివ్ సొసైటీలు చాలా బీదస్థితిలో వున్నాయి. కొంతమంది ధనవంతులు లోగడ "ఆల్ కాస్టు కో-ఆపరేటివ్ సొసైటీస్" అనే వాటిని స్థాపించి వీటిని దెబ్బతీస్తున్నారు. కనుక అపెక్సు సొసైటీలను పోత్సహించే నిమిత్తం వీరికి లంకభూములు, దేవస్థానం భూములు కేటాయించడంలో వీరికి ఎక్కువ ప్రాధాన్యం యివ్వవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సెంట్రల్ బ్యాంకునుండి వీటికి ఆర్థిక సహాయం సరిగా అందడంలేదు. ఈవిషయాన్నిగూర్చికూడా జాగ్రత్తగా ఆలోచించి వీరికి తగు ఆర్థిక సహాయం సత్వరమే అందే విధంగా చర్యలు తీసికొన వలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. వి. కృష్ణారెడ్డి (నాందికొట్కూరు) :— అధ్యక్ష మహాశయా, ఆర్థికమంత్రిగారు యి అత్యవసర పరిస్థితిలో ప్రవేశపెట్టిన యీ బడ్జెటును నేను అభినందించలేకపోతున్నాను రైతులు తదితర ప్రజలకు ఇది ఆశాభంగముగా నున్నదని చెప్పుటకు వంతిస్తున్నాను. వ్యవసాయం, పశుపోషణ పద్ధతులను సంబంధించి గత సంవత్సరంకంటే కూడా యీ సంవత్సరం యింకా

మొత్తంలో తగ్గించడం జరిగింది. రానున్న పన్నుల స్వరూపం యింకా తేల్చి చెప్పలేదు. నీరా అంగళ్ళను వేలంవేసే మంచి పద్ధతిని ప్రవేశపెట్టి తద్వారా ప్రొహిబిషను తీసివేసే ప్రయత్నమును చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇంకా ముందు ముందు ఏమీ జరుగుతుందో చూద్దాం. నా నియోజక వర్గంలోని శ్రీశైలం ప్రాజెక్టుకు కొంత మొత్తం కేటాయించారు. కాని పని మాత్రం చురుగ్గా సాగడంలేదు. ఈ ప్రాజెక్టు క్రింద హరిజనులకు భూములిచ్చే కార్యక్రమం, యింకా తదితర కార్యక్రమాలకు చాలా ఆటంకాలు వస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నదనే వుద్దేశంతో వీటిని ఆపుజేస్తున్నారు. బంజరు భూములను సాగుకుయిచ్చే కార్యక్రమములు కూడా యిదే వుద్దేశంతో నిలుపుదల చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల నా నియోజక వర్గములోని గ్రామాలు మునిగిపోయే ప్రమాదం వున్నది. వీటికి తగు సదుపాయం చేయడానికి ప్రయత్నించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు విషయమై ఖచ్చితమైన వైఖరిని అవలంబించవలసిందిగా చెబుతున్నాను. ఈ ప్రాజెక్టు నిర్మాణం పదిసంవత్సరాలు పట్టవచ్చును. దీని క్రింద భూములపై వేసిన బెటర్‌మెంట్‌లేవీ చాలా ఘోరంగా తయారయింది. రైతులకు అప్పుడే వేల మొత్తాలు కట్టవలసిందిగా నోటీసులు వచ్చాయి. కె. సి. కెనాల్ భూముల విధానం యిక్కడ వర్తింప చేయడం న్యాయంకాదు. ఆకాల్వ 90 ఏళ్లుగా వున్నది, దీనిని రిపేర్‌చేసి బెటర్‌మెంట్ లేవీ చెల్లించమని రైతులను కోరడం తగనిపని. ఈ విషయమై నేను, ఇంకాకొంత మంది శాసన సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. ఇంతవరకు దానిపై ఒక నిర్ణయం తీసుకున్నట్లులేదు. కనీసం పాత ఆయకట్టు భూములపైన అయినా యీ బెటర్‌మెంట్ లెవీ వర్తింపజేయకుండా చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగాకుండామూర్ఖంగా వారి నుండి వసూలుచేయడానికి ప్రయత్నిస్తే రైతులలో ఒక ఉద్యమం బయలుదేరుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

నాతాలూకాలో, 2 రూపాయలు, 1 రూపాయి ప్రకారం రహణనిధికి వసూలు చేస్తున్నారు. ఇది చాలా అక్రమం. నిర్బంధ వసూలు విధానం ఆపుజేయవలసిందిగా అధికార్లకు వుత్తర్వులు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్ నగర్) :— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలను నేను బలపరస్తున్నాను. దేశంలో ప్రస్తుతమున్న అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, దేశనాయకుల పిలుపు అందుకుని, ఆంధ్రదేశంలోని రైతాంగంకు ఉత్సాహకరంగా దీనిని తయారు చేసినందుకు వారిని అభినందించక తప్పదు.

దేశరక్షణనిధి వసూళ్ల విషయంలో చాలా విమర్శలు యీసభలో వచ్చాయి. నల్గొండ జిల్లా కమ్యూనిస్టులకు చాలా పలుకుబడివున్న జిల్లా అనే విషయం సభ్యులందరికీ తెలుసు. ఎంతోఉత్సాహంతో రైతులు తమంతటతాము ముందుకు వచ్చి వసూళ్ళు చేసిన పరిస్థితులున్నాయి. కావాలని యీవిషయంలో విమర్శలు చేసినట్లుగా కనిపిస్తున్నది. ఇది సరియైన విధానం కాదు పార్టీవిచక్షణ లేకుండా మా జిల్లాలో వసూళ్లు జరుగుతున్నాయి. జబర్దస్తీగా, జులుంగా వసూలు చేయడం జరిగితే తప్పకుండా ఓచారించవలసిందే నని మేముకూడ ప్రభుత్వాన్ని కోరుతాము. ఏ వ్యక్తుల పొరపాటువల్లనైనా పెరిగితే అది ప్రభుత్వ కార్యక్రమంగానే జరుగుతోందనే ధోరణులకు ప్రచారం చేయడం సరైనదికాదని మనవి చేస్తున్నాను. బావులకు సబ్సిడీ యిచ్చేవిధానంలో మార్పుచేస్తూ యీ బడ్జెటులో తెచ్చారు. 750 రూపాయలకు బదులు 2 వేల వరకు యిచ్చి అవి అప్పుగాచేసి చివర కొంత సబ్సిడీగా యివ్వాలనే నిర్ణయం చాల మంచిది. ఇందుకు ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందించక తప్పదు. పల్లెటూరి రైతుపైననే పన్నులభారం ఎక్కువగా పడుతోందనే ఉద్దేశం యీ సభలో అనేక పర్యాయాలు విన్నాం. ఇప్పుడు బస్తీలలో వ్యవసాయేతర భూముల మీద ప్రత్యేకంగా పన్నువేసి కొంత ఆదాయం పెంచుకోడానికి ప్రభుత్వంచేసిన నిర్ణయం సమంజసమైనది, Prohibition అమలులో పెట్టినప్పటినుంచీ యీ నాటి వరకు గీత పారిశ్రామికులకు సరైనవృత్తి కల్పించబడలేదు. అక్కడక్కడ నీరా పాపులు పెట్టినా ఏ కొద్దిమంది స్వార్థపరులకో ఉపయోగింపబడి అప్రతిష్టకు గురైనాయి తప్ప గీత పారిశ్రామికులకు ప్రయోజనం కలుగలేదన్నే విషయం అందరూ ఎరిగినదే. అందువల్ల యిప్పుడు ఎక్కడ కోరితే అక్కడ నీరాపాపులు యేర్పాటుచేసి గీత పారిశ్రామికులకు పని కల్పించడానికి తీసుకున్న నిర్ణయం మాడ చాల సముచితమైనదని నా అభిప్రాయం. ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు.

Old age persion scheme వుంది. శాసన సభలో యీ విషయం యిదివరకు కూడ వచ్చింది. ముఖ్యమంత్రి గారు తుదినిర్ణయం చేసే అధికారం కలెక్టరులకు యివ్వబడిందని చెప్పారు. దానినింకా కొంచెం సవరణచేస్తే తేలిక అవుతుంది. ప్రతి బ్లాకు స్థాయిలోను final గా నిర్ణయంచేసే అధికారం బ్లాకులకే యివ్వాలి. లేకపోతే కనీసం తహశీల్దారులకైనా యిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలను పోల్చిచూచినప్పుడు తెలంగాణ రాయలసీమ రీజియన్స్ వెనుక బడ్డవని అందరూ ఒప్పుకొన్న విషయమే. ప్రాథమిక విద్యకు సంబంధించి బడ్జెటులో కోత కనుపిస్తోంది. Regional imbalance పోవాలన్నా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, schools ను upgrade చేసే పద్ధతి ఒక్కసారే ఆపుచేయడం సరైనదికాదు అని నేను భావిస్తున్నాను. ఇది వరకు 50 % upgrade చేస్తే యీ సంవత్సరం నుంచి కనీసం 10 % అయినా upgade చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. పరిశ్రమల విషయంలో చాల మంది సభ్యులు తమ అభిప్రాయాలు తెలిపారు. ఇదివరకున్న అనుభవాన్ని బట్టి ప్రభుత్వం తీసుకొన్న చర్యను పూర్తిగా సమర్థిస్తున్నాను. నల్లగొండ జిల్లాలో వాడపల్లి మిరియాలగూడెం ప్రాంతాలలో సిమెంటు రాయి గుట్టలకొద్ది వున్నది. హుజూర్‌నగర్ తాలూకాలో పింగాణికోసం పరిశోధన జరిపారు. ఇవన్నీ ఏర్పాటు చేస్తే అత్యవసరపరిస్థితిలో సిమెంటు కొరత తగ్గించిన వారవుతారని మనవి చేస్తున్నాను.

Primary Health Centres వున్నాయి, హుజూర్‌నగర్ బ్లాకులో ఒక చోట ప్రైమరీ హెల్తు సెంటర్ ఏర్పాటు చేయడానికి తీర్మానం అయింది. రెండు సంవత్సరాలయింది. డబ్బు కట్టడం కూడ జరిగింది. పంచాయితో సమితులకాలం expire కాకపోతే వారి పదవీకాలం కూడ అయిపోయేది. డబ్బు, భూమి యిచ్చారు. కాని ప్రభుత్వం నుంచి మంజూరు రాకపోవడంవల్ల పని మొదలు పెట్టడం లేదంటున్నారు. ఇటువంటి విషయాలలో తప్పకుండా చురుకుగా వ్యవహారాలు జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి గారు రక్షణనిధి వసూళ్ళ కార్యక్రమంలో మా నియోజక వర్గం కూడ వచ్చారు. నడిగూడెం వచ్చారు. అక్కడ జమీందారు గారు వారి తల్లి స్మారక చిహ్నంగా లక్ష రూపాయలు పెట్టి హాస్పిటలు పెట్టారు. ప్రభుత్వం

plan approve చేసింది. అంతేగాక హాస్పిటలు కట్టిన తరువాత ప్రభుత్వం అదనంగా ఒక ఆపరేషను థింగ్ ఏర్పాటు చేయడానికి 27 వేల రూపాయల మంజూరు యిచ్చింది. బిల్డింగు పూర్తి అయినదనే teenical report కూడ ప్రభుత్వం ముందు వుంది, ఈ సంవత్సర మొదటి నుంచైనా అది fullfledged hospital గా వుండేటట్లు ప్రభుత్వం సత్వరంగా గట్టి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

తెలంగాణాలో రాజకీయ బాధితులు దరఖాస్తులు పెట్టుకొన్నారు. కాని భూమి లేదని అప్లికేషనులు తిరగగొట్టారు. చాల మందికి భూములు దొరకలేదు, ఇంతకుముందు అసెంబ్లీలో ఆలోచిస్తామని మంత్రి గారు కూడ హామీ ఇచ్చారు. ఈ నాడు సైనికులకు భూముల నివ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది దేశభక్తి పూరితమైన యోధులకు సహాయం చేయడం చాల న్యాయమైనది. అట్లాగే స్వాతంత్రోద్యమంలో పోరాడి ఈనాడు నానాఅవస్థలు పడుతున్న రాజకీయ బాధితులకు భూములివ్వడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయం అమలులోకి రావడానికి సత్వరచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

